ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

# OFFICIAL REPORT

శనివారం, మార్చి 29, 2008

నాలుగవ సమావేశము, సంపుటము 4 నంబరు 6

సర్వజిత్ నామ సంవత్సర పాల్గుణ బ. 7.

**SATURDAY, THE 29th MARCH, 2008**

**FOURTH SESSION, VOLUME 4 , NO.6**

**9 CHAITRA, 1930 SE**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ మహ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీ వాసిరెడ్డి. వరద రామారావు |
| | | శ్రీ బి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| **కార్యదర్శి** | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| **ప్రత్యేక కార్యదర్శి** | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| **అదనపు కార్యదర్శి** | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| **సంయుక్త కార్యదర్శులు** | : | శ్రీ ఎన్ అంజయ్య |
| | | శ్రీ డి. శివరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ. నరసింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ కె. జగన్నాథరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి. సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీ జి.ఎల్. నరసింహరావు |
| | | శ్రీమతి వి. ప్రభ |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| **మార్షల్** | : | శ్రీ కె . సత్యనారాయణ రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | ఎన్ . స్వతంత్ర కుమార్ |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక
## శని వారం, మార్చి 29, 2008

### విషయ సూచిక

1. సందేశము :
విషయం: 28.3.2008 ఆంధ్రప్రదేశ్ శాసనసభచే ఆమోదించబడిన ప్రభుత్వ బిల్లుల గురించి.

2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు :

3. ప్రకటన :
విషయం: కార్యక్రమ పట్టికలో చేర్చబడని నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు మొదలగు వాటి గురించి .

4. ప్రభుత్వ బిల్లులు :
విషయం: 2008, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లు (ఎల్.ఎ.బిల్లు నెం. 21).
(ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఆమోదించిన విధంగా)
2008, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లు( నెం. 2) (ఎల్.ఎ.బిల్లు నెం. 22).
(ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఆమోదించిన విధంగా)
(ఆమోదించబడినవి)

5. సభా సమక్షంలో ఉంచిన పత్రములు :

6. 4 వ సమావేశపు గణాంకవివరముల పట్టిక:
(12.2.2008 నుండి 29.3.2008 వరకు)

* * * * *

ఆంధ్ర ప్రదేశ్ శాసన పరిషత్

**శనివారం, తేది 29 మార్చి, 2008**

**నాలుగవ సమావేశపు 24 వ రోజు**

.......

**(సభ ఉదయం 10.00 గంటలకు సమావేశమైనది. మిస్టర్ ఛైర్మన్ గారు అధ్యక్ష స్థానములో ఉన్నారు).**

* * * * *

సందేశము

**28.3.2008 న ఆంధ్రప్రదేశ్ శాసన సభచే ఆమోదించబడిన ప్రభుత్వ బిల్లుల గురించి**

MR. CHAIRMAN: I am to announce the House that I have received the following message from the Speaker of the Hon'ble Legislative Assembly.

This is in accordance with the rule 123 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I transmit a copy in each of the following bills as passed by the Legislative Assembly on 28.3.2008 and signed by me.

1. The Andhra Pradesh Appropriation Bill 2008 (L.A.Bill No. 21 of 2008.)

2. The Andhra Pradesh Appropriation Bill No. 2 of 2008 (L.A.Bill No. 22 of 2008).

నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు

గ్రంధాలయాలలో ఇంటర్నెట్ సౌకర్యం

ప్రశ్న నెం .211 (685)

శ్రీ గిడుగు రుద్ర రాజు:

గౌరవనీయులైన సర్వ శిక్షా అభియాన్, పౌర గ్రంధాలయాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

(అ ) రాష్ట్రంలో ఇంటర్‌నెట్, డిజిటల్ లైబ్రరీ సౌకర్యాలు కలిగిన గ్రంధాలయాల సంఖ్య ఎంత ;

(ఆ ) అన్ని గ్రంధాలయాలకు ఈ సౌకర్యాలను కల్పించేందుకు ప్రతిపాదన ఏదైనా ఉన్నదా ;

గౌరవనీయులైన సర్వశిక్షా అభియాన్ శాఖ మంత్రి(శ్రీ యం . హనుమంతరావు)

అ) హైదరాబాదులోని రాష్ట్ర కేంద్ర గ్రంధాలయం, 10 జిల్లా కేంద్ర గ్రంధాలయాలలో ఇంటర్‌నెట్ సౌకర్యాలను కల్పించడమయింది.

ఆ) 2008-09 సంవత్సర కాలానికి మిగిలిన 13 జిల్లా కేంద్ర గ్రంధాలయాలకు ఇంటర్‌నెట్ సౌకర్యాలను కల్పించేందుకు ప్రతిపాదించడమయింది. దశల వారిగా మిగిలిన గ్రంధాలయాలకు ఇంటర్‌నెట్ సౌకర్యాన్ని వర్తింపచేయడమవుతున్నది.

శ్రీ గిడుగు రుద్రరాజు: అధ్యక్షా, మారుతున్నటువంటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఈ ఎలక్ట్రానిక్ యుగంలో జిల్లా గ్రంథాలయాలను గాని, శాఖా గ్రంథాలయాలను గాని డిజిటలైజేషన్ చేయాల్సినటువంటి ఆవశ్యకత ఉంది. నేను మంత్రి గారిని డిజిటలైజేషన్ కోసం అడగడం జరిగింది. అంటే ఇంటర్నేట్ గురించి కూడా అడిగాను. But digitalization of Libraries గురించి వారేమి సమాధానం చెప్పలేదు. మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడిగేదేమిటంటే ఈ ఇంజనీరింగ్ కాలేజీలు గాని, మెడికల్ కాలేజీలు గాని ప్రతి జిల్లాలోనూ వస్తున్నటువంటి సందర్భంలో పిల్లలకు పుస్తకాలు కొనుక్కోవాలంటే అవి చాలా ఖరీదు, అనేక వ్యయప్రయాసలకు సంబంధించినటువంటి విషయం . ఈ ప్రభుత్వం గనుక గ్రంథాలయాలను డిజిటలైజేషన్ చేస్తే ఇంటర్నేట్ యాక్సెస్ ద్వారా విలువైనటువంటి పుస్తకాలను గాని, విలువైనటువంటి మరి వాళ్ల గ్రంథాలను గాని చూడవల్సినటువంటి అవసరం వుంటుంది. కాబట్టి గౌరవ మంత్రి గారు ఈ డిజిటలైజేషన్ కోసం ఏమైన చర్యలు తీసుకుంటున్నారా. తీసుకుంటే ఎప్పటిలోగా తీసుకుంటారని నేను అడుగుతున్నాను. అదే విధంగా ఈ బ్రిటీష్ సెంట్రల్ లైబ్రరికి గాని, ఇటువంటి అనేకమైనటువంటి లైబ్రరీస్ ఉన్నాయి. వాళ్లను రోల్ మాడల్ క్రింద తీసుకుని మనం ఈ లైబ్రరీస్‌ను మరి డిజిటలైజ్ చేస్తే బాగుంటుందనేది నా యొక్క అభిప్రాయం. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా అసలు గ్రంథాలయాల సెస్ ఎంత వసూలు అవుతుంది. ఏ,ఏ మేరకు స్థానిక సంస్థల నుండి మనకు డబ్బులు వస్తున్నాయి. వచ్చినటువంటి డబ్బులను మరి ఆ యా గ్రంథాలయాలకు మనం కేటాయిస్తున్నామా అనేటటువంటి విషయాన్ని తెలుపవల్సిందిగా మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ యం. హనుమంత రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు డిజిటలైజేషన్ గురించి అడిగారు. మనం యూనివర్శల్ డిజిటల్ లైబ్రరీ ప్రాజెక్టు, అమెరికాలోని కార్నేగే మిలన్ విశ్వ విద్యాలయం ఆచార్యులు శ్రీ రాజారెడ్డి గారి సహకారంతో పౌర గ్రంథాలయ శాఖ యూనివర్శల్ డిజిటల్ లైబ్రరీ ప్రాజెక్టుతో కలిసి పనిచేస్తుంది. హైదరాబాదులోనే రాష్ట్ర, కేంద్ర గ్రంథాలయం మరియు నగర కేంద్ర గ్రంథాలయంలో రెండు స్కానింగ్ కేంద్రాలను పౌర గ్రంథాలయ శాఖ నిర్వహిస్తుంది పన్నెండు స్కానర్స్‌తో. అలానే ఈ ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశం అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే 1,44,000 సాధారణ పుస్తకాలను డిజిటలైజ్ చేయడం జరిగింది. అలానే ప్రభుత్వ మరియు ప్రైవేటు గ్రంథాలయాలలో copy right చట్టం పరిధిలోని ఇలాంటి పాత పుస్తకాలను గుర్తించడం జరిగింది. 1923 కు ముందు ప్రచురించబడినటువంటి పుస్తకాలను కూడా స్కానింగ్ చేయడం జరిగింది. ఇప్పటి వరకు 51,792 పుస్తకాలను స్కానింగ్ చేయడం, అందు నుండి 37,200 పుస్తకాలను వెబ్‌సైట్‌లో పెట్టడం జరిగింది. అయితే శాఖా గ్రంథాలయాలను కూడా కంప్యూటరీకరణ చేయాలనే ఆలోచన ప్రభుత్వం దగ్గర వుంది. మీరు చెప్పిన ప్రకారం రోల్ మాడల్‌గా మరి సిటి గ్రంథాలయ సంస్థను డిజిటలైజ్ చేసి వాటిని ఆధునీకరించాలనే ఆలోచన ముఖ్యమంత్రి గారి దృష్టిలో వుంది. తప్పని సరిగా ఈ ఆలోచన దశల వారిగా చేయాలనే ఆలోచన ప్రభుత్వం దగ్గర వుందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను.

డా.కె. నాగేశ్వర్ : అధ్యక్షా, ముందుగా మీ అనుమతితో ఇవాళ చారిత్రాత్మక దినం . మన శాసన మండలి ఏర్పాటు అయి సరిగ్గా one year అయింది.

(చప్పట్లు )

ఇవాళ మీరు ఏదో ఒక సమయంలో ఒక అర్ధ గంట కేటాయించి ఈ ఏడాదికి, ఈ కాలంలో మనం చేసింది ఏమిటి, ఇంకా మెరుగుపర్చడానికి ఒక సంక్షిప్తంగానైనా తీసుకోవాల్సిన చర్యలను ఈరోజు సమీక్షిస్తే పెద్దల సభ గౌరవం పెరుగుతుందని నా విజ్ఞప్తి. మీ అనుమతితో అడుగుతున్నాను. అలాగే ఈరోజు సప్లిమెంటరి అయితే, విశ్వ విద్యాలయాలన్ని అను సంధానం చేస్తూ ఇన్ఫ్లిబ్‌నెట్ Information Library Network అనే ప్రాజెక్టు అమలు లో వుంది. అందుకొరకు రాష్ట్రంలో వున్నటువంటి అన్ని కళాశాలలను, అన్ని డిగ్రి కళాశాలల స్థాయి కన్నా ఒక ప్రాజెక్టు పెట్టుకుని, లైబ్రరీస్‌ను డిజిటలైజ్ చేయడంతోపాటు net connectivity ద్వారా అనుసంధానం చేస్తే ఒక valuable knowledge resources spread అవడానికి అవకాశం ఉంటుంది. దానితోపాటు దేశంలో వున్న, ప్రపంచంలో వున్న లైబ్రరీస్‌తో లింక్ చేయాలి. అది రేపు ప్రొద్దున వరకు కాకపోతే, దాన్ని ఒక ముందు చూపుతో ఒక కార్యచరణ ప్రణాళికను కనుక రూపొందించుకుంటే బాగుంటుంది. టెలికనెక్టివిటి పెరుగుతున్న రోజులు ఇవి. పదకొండవ పంచవర్ష ప్రణాళికలో 2009 నాటికి Broadband connectivity ప్రతి గ్రామానికి రాబోతుంది. Conversion of Technology జరుగుతుంది. అందువలన ప్రభుత్వం తక్షణం ఒక యాక్షన్ ప్లాన్‌ను రూపొందించుకుని రాష్ట్రంలో వున్నటువంటి అన్ని పౌర గ్రంథాలయాలు, కళాశాలల గ్రంథాలయాలను information resources ను డిజిటలైజ్ చేస్తూ, నెట్ కనెక్టివిటి ద్వారా వీటిని అనుసంథానం చేస్తూ, ఒక విశాలమైన information library net work ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటారా అని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ యం .హనుమంతరావు : నేను ముందుగానే తెలియజేశాను. ఎందుకంటే కమ్యూనికేషన్ అండ్ ఎలక్ట్రానిక్ రంగంలో ప్రపంచంలో చాలా మార్పులు వచ్చినాయనే ఆలోచన ప్రభుత్వం చేస్తుంది కాబట్టి తప్పనిసరిగా అన్ని కళాశాలల్లోని లైబ్రరీస్‌ను గూడా ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ రంగంలో ముందుకు తీసుకువెళ్లాల్సినటువంటి బాధ్యత వున్నది కాబట్టి తప్పనిసరిగా ఒక ఆలోచనా విధానం ప్రకారం ప్రభుత్వం ఈ నిర్ణయాలనన్నింటిని తీసుకుంటుందనేది పెద్దలకు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో మరి తప్పనిసరిగా ఇంటర్నెట్ సౌకర్యం అనేది కల్పించబడుతోంది . Broadband లైనులు అనేవి ఈరోజు అన్ని ప్రాంతాలలో కనెక్షన్స్ లేవు. కొన్ని ప్రాంతాలలోనే వున్నాయి. ఈ లైబ్రరీస్ అన్నింటిని కూడా అనుసంధానం చేయాలి అని అనుకున్నప్పుడు తప్పనిసరిగా boardband connections కూడా అన్ని ప్రాంతాలకు విస్తరింపజేయాల్సినటువంటి అవసరం ఉంది అని కూడా మీ దృష్టికి తీసుకుని వస్తూ భవిష్యత్తులో మరి ఇంకా మార్పులు తీసుకురావడానికి ఈ ప్రాజెక్టు అంతా కూడా అభివృద్ధి చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

**పింఛనుదారులకు మెడికల్ రీయింబర్స్‌మెంటు**

ప్రశ్న నెంబరు .212 (988)

సర్వశ్రీ బాలసుబ్రమణ్యం విటపు,

దాచూరి రామిరెడ్డి, చుక్కా రామయ్య, డా. కె.నాగేశ్వర్, ఎం .వి.ఎస్. శర్మ, కె.ఎస్.లక్ష్మ ణ రావు, కచ్చా జార్జ్ విక్టర్:

గౌరవనీయులైన వైద్య, విద్యా, ఆరోగ్య, భీమా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

(అ) ఇతర రాష్ట్రాలలో చికిత్స పొందిన వారికి మెడికల్ రీయింబర్స్‌మెంటు సౌకర్యాన్ని వర్తింపజేయడానికి 9.4.2007 తేదీగల జి.ఓ. 2/05 ను విస్తరింపజేయడానికి ప్రభుత్వానికి ఏవైనా విజ్ఞాపనలు అందాయా;

(ఆ ) అయితే ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి ;

(ఇ ) పనిచేస్తున్న ఉద్యోగులతోపాటు పింఛనుదారులకు మెడికల్ రీయింబర్స్‌మెంటు మొత్తాన్ని 1 లక్ష నుండి 2 లక్షల మొత్తానికి పెంచాలనే ప్రతిపాదన ఏదైనా వుందా ?

గౌరవనీయులైన గౌరవ వైద్య, ఆరోగ్యభీమా శాఖ మంత్రి (శ్రీమతి గల్లా అరుణ కుమారి)

అ) 9.4.2007 తేదీగల ఆరోగ్య వైద్య, కుటుంబ సంక్షేమ (కె 1) శాఖ జి.ఓ.ఎం ఎస్ నెం . 105 లో జారీ చేసిన ఉత్తరువులు 15.3.2005 తేదీ నుండి వర్తింపజేయవలసిందిగా కోరుతూ ఒక విజ్ఞాపన అందింది.

ఆ) రాబోవు తేదీతో ఉత్తరువులు జారీ చేసినందున, విన్నపాన్ని పరిశీలనలోకి తీసుకోలేదు. అయితే, సంబంధిత పరిపాలన శాఖల ద్వారా అర్హమైన కేసులలో నియమాలను సడలించి వ్యక్తుల విన్నపాలను పరిశీలించడమవుతున్నది.

ఇ) ప్రభుత్వ పరిశీలనలో వుంది.

ఉ. 10.10

శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం : అధ్యక్షా, ఈ రోజు ఈ ప్రశ్న రాష్ట్ర వ్యాప్తంగా పెన్షనర్సు ధర్నా చేస్తున్న సందర్భంగా కాకతాళీయంగా వచ్చింది. రాష్ట్రంలో పెన్షనర్ల సంఖ్య బాగా పెరుగుతూ కుటుంబ సంబంధాలలో వచ్చిన మార్పు దృష్ట్యా మరింత ఎక్కువగా అందరి కష్టాలూ పెరుగుతున్న సందర్భంలో దయ వుంచి కాల వ్యవధిని పెంచి పెన్షనర్ల సమస్యలను గురించి మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. మేమందరమూ మా ఉద్యోగాలకు రాజీనామాలు ఇవ్వడం ద్వారా, ఇలా కౌన్సిల్‌కు వచ్చి పెన్షనర్లుగా మారేము.

అధ్యక్షా, ఒకటి, ఈ మధ్య కాలంలో అనగా 2005-07 మధ్య కాలంలో ఈ రెండేళ్లకు మాత్రమే మెడికల్ బిల్సుకు అవకాశం లేకుండా చేసినందుకు, వందలాది మంది ఆ రోజులలో బయటి రాష్ట్రాలలో వైద్యం చేసుకున్నవాళ్లు ఆ బిల్లులు పెట్టుకుని, వ్యక్తిగతంగా మాకు ఇవ్వండి అంటూ అడుగుతూ తిరుగుతున్నారు. మా విద్యాశాఖలో అయితే నిర్ద్వంద్వంగా మేము ఇవ్వము అని తిరస్కరించారు. ఏదో వ్యక్తిగత పరిశీలన అంటున్నారు గాని, అది అమలు కావడం లేదు, చాలా బాధగా ఉంది. అలాగే ఉద్యోగులందరికీ రూ.2 లక్షల వరకూ మెడికల్ రీయింబర్సుమెంటుకి అవకాశం ఉంది. ఉద్యోగులు వయసులో ఉన్నవాళ్లు. పెన్షనర్లు రిటైర యిన ముసలివాళ్లు. జబ్బులెక్కువ వచ్చే అవకాశం వారికుంది. వారికి మాత్రం ఒక లక్ష రూపాయల వరకూ మాత్రమే ఉంది. ఇది న్యాయమా? దయచేసి, వారికి కూడా రూ.2 లక్షలు చేయాలని చెప్పడం తో బాటు ఆరోగ్యశ్రీ పథకాన్ని పెన్షనర్లుకు అమలు చేయాలని మనవి. ఎందుకంటే ఈ బిల్లుల చెల్లింపు కోసం వారు ఈ

ముసలి వయసులో తిరిగి తిరిగి ఇబ్బందులు పడుతున్నారు. 9 నెలలు, 10 నెలలు కూడా పడుతోంది. రోశయ్య గారు ఇక్కడున్నారు కాబట్టి, రెండు విషయాలు వారి దృష్టికి తెస్తున్నాను.

పెన్షనర్లు బ్యాంకు అకౌంటు ఓపెన్ చేసేటప్పుడు, భార్యాభర్తలిద్దరూ కలిసి జాయింటు ఎకౌంటు ఓపెన్ చేయడానికి వారు అంగీకరించడం లేదు. కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లకు ఆ ప్రొవిజన్ ఉంది. ఆ ఇద్దరిలో ఒకరు ముసలి వాళ్లు అయితే ఒకరు వెళ్లి బ్యాంకులో డబ్బు డ్రా చేసుకోడానికి, ఆంధ్రప్రదేశ్‌లో బ్యాంకుల వారు అంగీకరించడం లేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పెన్షనర్లకు మాత్రం ఆ అవకాశం లేదు. కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లుకు ఉంది. దయచేసి ఈ సదుపాయం చేయాలని కోరుతున్నాను. దీనికి ఒక రూపాయి కూడా ఖర్చు కాదు.

శ్రీ కె. రోశయ్య : నేషనలైజ్డ్ బ్యాంకు్సకు దేశం మొత్తం మీద ఒకే పాలసీ ఉంటుంది. ఆ పాలసీ ప్రాక్టికంగా కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లకే వర్తింపజేసి, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లను మినహాయించడంలో అర్థం కనపడటం లేదు. దయచేసి ఒక నోట్ లాగా ఇవ్వండి. స్టేట్ లెవెల్ బ్యాంకర్సుతో మాట్లాడినపుడు, ముఖ్యమంత్రి గారు కూడా ఉంటారు, we will raise, we will discuss and we will try to pursuade.

శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం : మనకిది చిన్న విషయం అయినప్పటికీ వారికి పెద్ద విషయం. మంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అట్లాగే, 70 ఏళ్లు దాటితే 5%, 80 ఏళ్లు దాటితే 10% పెన్షను పెంచడం కూడా కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లకు ఉంది. దానిని కూడా పరిశీలించాలని మనవి చేస్తున్నాను. ఫ్యామిలీ పెన్షన్సు ఇచ్చేటప్పుడు వితంతువులైన కూతుళ్లు 25 సం.ల లోపు ఉంటేనే వారికి పెన్షను ఇచ్చే సదుపాయం రాష్ట్రంలో ఉంది. కాని కేంద్ర ప్రభుత్వంలో 25 ఏళ్లు దాటినా వారికి కూడా వితంతు పెన్షను ఇచ్చే అవకాశం ఉంది. దీనిని కూడా రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వంలో వారితో సమానంగా వర్తింపజేయాలి. అలాగే పెన్షనర్లు మరణించినపుడు రూ.5 వేలు ఇస్తున్నారు. అది ఎయిడెడ్, మునిసిపల్, మునిసిపల్ కార్పొరేషను, లోకల్‌బాడీస్ వారికి లేదు. దయచేసి ఇది గమనించండి. అలాగే జడ్‌పి ఉద్యోగులకు, రిటైర్ అయిన జడ్‌పి టీచర్లకు లేదు. వారు మండలాల్లో ఉన్నారు కాబట్టి. వారికి కూడా ఈ విధంగా రూ.5 వేలు ఇవ్వడం అనేది పెద్ద అంశం కాదని మీ దృష్టికి తెస్తున్నాను.

మిగతా సభ్యులు కూడా చెబుతారు. దయచేసి, జిల్లా హెడ్‌క్వార్టర్సులో పెన్షనర్సుకి ఒక భవనం అంటూ లేదు. అది ఏర్పాటు చేస్తే, పాపం ముసలి వయసులో వారు కలుసుకోవాలనుకున్నా, ఒక చోట కూర్చుని మాట్లాడుకోవాలన్నా అవకాశం ఉంటుంది. కాబట్టి దయచేసి, పెన్షనర్ల సమస్యలని ఒక సామాజిక సమస్యగా, ఇష్యూగా చూడాలని కోరుతున్నాను.

శ్రీ డి. రామిరెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు ఈ 74 జీవో, 105 జీవో మధ్య కాలంలో ఎక్స్‌టెండ్ చేసే అవకాశం లేదని చెప్పారు. ముఖ్యంగా చిత్తూరు జిల్లాలో, అనంతపూరు జిల్లాలో, నెల్లూరు జిల్లాలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్సు దగ్గరలో లేనందు వల్ల బోర్డర్సులో ఉన్నందు వల్ల మద్రాసుకు గాని, బెంగళూరుకు గాని వెడుతున్నారు. అది గతంలో ఉన్న సౌకర్యం కాబట్టి, ఉంటుందనే ఉద్దేశ్యంతో వారు అక్కడ చేయించుకున్నారు. అకస్మాత్తుగా ఈ జీవోని మార్చి ఆ సౌకర్యం తొలగించి, మరల ఒక ఏడాది తర్వాత పునరుద్ధరించారు. ఈ కొద్ది పీరియడ్‌లో సరిహద్దు జిల్లాలలో ఉన్న వారి పెద్ద వయసును దృష్టిలో ఉంచుకుని ఈ చిన్న సౌకర్యాన్ని ఎక్స్‌టెండ్ చేస్తే బాగుంటుంది. కొత్తగా మళ్లీ బిల్లులు రావు. అంతకు ముందు చేయించుకున్న వారు, మహా

అయితే, ఓ వెయ్యో, ఐదు వందల మందికో ఉంటుంది. ఈ సౌకర్యం విషయం మంత్రి గారు పరిశీలించాలని కోరుతున్నాను.

రోశయ్య గారు బడ్జెటులో పెన్షనర్ల భారం పెరుగుతోందని చెప్పారు. పెరిగితే పేదవాడికి పెరుగుతుంది, రాష్ట్రానికి పెరుగుతుంది, మనకీ పెరుగుతుంది. ఆ కోణంతో కాకుండా మానవతా దృక్పథంతో చూడాలని, పరిశీలిస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : గతంలో మీ ద్వారా మంత్రి గారికి క్వశ్చన్ వేశాను. నేను ముఖ్యమంత్రి గారి కిచ్చిన లెటర్ పరిశీలనలో ఉందని జవాబు వచ్చింది. చాలా బాధాకరం. 74 జీవో, 105 జీవో మధ్య కాలంలో అవుటాఫ్ స్టేట్‌లో వైద్యం చేయించుకున్న వారికి ఆ సౌకర్యం కల్పించాలని ప్రాతినిధ్యం చేశాము. మంత్రి గారు పరిశీలన చేస్తామని గత సమావేశాలలో చెప్పారు. మొన్న 3-4 రోజుల ముందు కూడా చర్చ వచ్చింది. ఇప్పుడు కూడా పరిశీలనలో ఉందని అధికారులు రాసిస్తే, దానినే చదివి వినిపించడం చాలా బాధాకరం. పరిశీలన కాదు ఇంప్లిమెంటేషనుకు మీ ద్వారా నేను కోరుతున్నాను. ఇమీడియెట్‌గా స్పందించి ఇంప్లిమెంటేషను ఆర్డర్సు ఇవ్వాలని కోరుతున్నాను. అలాగే, రిటైర్ అయిన వారికి రూ.1 లక్ష మెడికల్ రీయింబర్సుమెంటు అంటారు. రెగ్యులర్‌గా ఉన్న వారికి కొత్త పిఆర్‌సి ద్వారా రూ.2 లక్షలు ఇస్తున్నారు. రిటైర్ అయిన వాళ్లకు కూడా వారితో సమానంగా రూ. 2 లక్షలు ఇవ్వాలని, ఆర్థిక మంత్రి గారు చెప్పారు పెన్షనర్సు విషయంలో బ్యాంకులతో మాట్లాడతామని. ఇవి దృష్టిలో ఉంచుకుని చెయ్యాల్సిన అవసరం ఉందని భావిస్తున్నాను.

శ్రీ పి. సుబ్బారెడ్డి : గతంలోనే దీనికి సంబంధించి వచ్చినప్పటికీ సరైన సమాధానం రాకపోవడం వల్ల తిరిగి తిరిగి అదే సమస్యను ప్రస్తావించవలసి వస్తోంది. ఒకటే అడుగుతున్నాను. జీవో 74 జీవో 105 మధ్య కాలంలో డెంటల్ సర్జరీ చేసుకున్నవారికి గతంలో ఎంత మొత్తం ఖర్చు అయినప్పటికీ అంత మొత్తం రీయింబర్సుమెంటు ఇచ్చే అవకాశం ఉండేది. 105 జీవో రావడం వల్ల దానిని రూ. 10 వేలకే కుదించడం జరిగింది. 105 జీవో కన్నా ముందు ఎవరైతే చికిత్స చేసుకున్నారో వారందరికీ రీయింబర్సుమెంటు చేయాల్సిన అవసరం ఉంది. డెంటల్ కళాశాల ప్రిన్సిపల్ గారు దానిని స్క్రుటినైజు చేసి, ఇంత మొత్తం ఖర్చు అవుతుందని నిర్ధారణ చేశాక అంత మొత్తం ఎందుకు చెల్లించడం లేదు? దానికి నిర్దిష్టమైన సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను.

రెండవ అంశం, పింఛనుదారులకు రూ. 2 లక్షల నుంచి రూ. 1 లక్షకు తగ్గించడం జరిగింది. నిజానికి పింఛనుదారులకే వైద్య సదుపాయం ఎక్కువగా చేయాల్సిన అవసరం ఉంటుంది. వారికే ఖర్చు ఎక్కువ ఉంటుంది. కాని రూ. 1 లక్షకు కుదించడం వల్ల నానా అవస్థలూ పడుతున్నారు. కాబట్టి రూ. 2 లక్షలకు పెంచే ప్రతిపాదన ప్రభుత్వం పరిశీలించాలి. ఎందుకంటే ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం. పింఛను దార్లకు సంబంధించిన ప్రభుత్వం కాబట్టి, రూ. 2 లక్షలకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయాల్సిందిగా కోరుతున్నాను.

ఉ. 10.20

శ్రీ బి. మోహన్‌రెడ్డి : అధ్యక్షా, మెడికల్ రీ ఇంబర్స్‌మెంట్ అనేది ప్రభుత్వం ఒకసారి హెచ్చిస్తోంది, ఒకసారి తగ్గిస్తోంది గతంలో దంతవైద్య రీ ఇంబర్స్‌మెంట్ నిమిత్తం దాదాపు రూ. 60 వేల వరకు ఇచ్చేవారు.

ఇప్పుడు సర్వే చేయించి పది వేలు చేశారు. ధరలు పెరుగుతున్నాయా? లేక తగ్గుతున్నాయా? 50 సంవత్స రాలు దాటితే పళ్లు ఊడిపోతున్నాయి. పదివేల రూపాయలుఇస్తే పళ్లు కట్టించుకోవచ్చా. ఒక తెల్ల పన్ను కట్టించుకోవాలంటే రూ. 12 వేల నుండి 15 వేల వరకు ఖర్చు అవుతుంది. మీరు టొటల్ బిల్‌ని పదివేలకు కుదించారు. ఇది సబబు కాదు. గతంలో ఇచ్చిన జి.ఓ.లను ఇప్పుడు ఉపసంహరిస్తున్నారు. ఈ చర్యలు ప్రభు త్వానికి చెడ్డపేరు తెచ్చే విధంగా ఉన్నాయి. రిటైర్ అయిన వారికి ఒక విధంగా, సర్వీస్‌లో ఉన్న వారికి ఒక విధంగా ఉండడం సరిగాలేదు. ఆపరేషన్స్ చేయించుకొంటే మూడు, నాలుగు లక్షలు ఖర్చు అవుతాయి. రిటైర్డ్ పర్సన్స్‌కి, రెగ్యులర్ ఉద్యోగులకు సమానంగా ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, దంత వైద్యం గురించి, జి.ఒ. నెం. 74 గురించి చెపుతు న్నారు. దానికి ఉన్న రీ ఇంబర్స్‌మెంట్ ఇతర చిక్కిత్సల మాదిరిగానే పొందుతున్నారు. దీన్ని పునః పరిశీలన తరువాత, దంత వైద్యానికి ఎత్తుపళ్లు ఉన్న వారు ప్లాస్టిక్ సర్జరీలు చేయించుకొని, ఎక్కువ మోతాదుల్లో బిల్స్ వచ్చిన తరువాత, పరిశీలన చేసి, దీనికి పది వేల వరకే లిమిట్ పెట్టి, అది కూడా రెండు మూడు పర్యాయాల వరకే దంత వైద్యానికి పది వేల రూపాయలతో మెయింటెనెన్స్ ఇవ్వాల్సిందిగా జి.ఓ. పాస్ చేయడం జరిగింది. అదే విధంగా రిటైర్ అయిన వారికి, సర్వీస్‌లో ఉన్న ఉద్యోగస్థులకు రెండు లక్షల రూపాయల వరకు ఇస్తూ ఉండేవారు. రిటైర్ అయిన వారికి జి.ఓ. 105 సవరణ ప్రకారం ఒక లక్ష రూపాయలు, సర్వీస్‌లో ఉన్న వారికి రెండు లక్షలు చేయడం జరిగింది. 2005 సంవత్సరంలో ఇచ్చిన ప్రకారం అంతకు ముందు బిల్స్ పెట్టుకొన్నట్లుగా ఇవ్వాలని చెప్పారు. దీని వల్ల ఫైనాన్స్‌లో చాలా ఇబ్బందులు వస్తాయి. అందువల్ల దాన్ని అనుమతించలేదు. ఇండివిడ్యువల్‌గా, మరీ పేదవారై డబ్బుకట్టలేని వారైతే, వారు వచ్చి అప్లై చేసుకొంటే, వారికి కొంచెం రిలాక్సేషన్ చేసి, ఆ ఇండివిడ్యువల్ స్థితిగతులు పరిశీలించిన తరువాత ఇవ్వడం జరుగుతోంది. పెన్షనర్స్‌కి రెండు లక్షలు ఇవ్వాలన్నది ఫైనాన్స్ వారు చేయాల్సి ఉంది. అది వారు చేయాల్సిన పని. అది పరిశీలిస్తాను.

శ్రీ పి. సుధాకర్‌రెడ్డి : దంతవైద్యం గురించి అడిగాము. దాని గురించి చెప్పలేదు.

శ్రీమతి గల్లా అరుణకుమారి : అధ్యక్షా, మీరు క్వశ్చన్ అడిగారు. నేను సమాధానం చెపుతున్నాను. మధ్యలో డిస్ట్రబ్ చేస్తే ఎట్లా. బయట రాష్ట్రాల్లో చికిత్స చేయించుకొని వస్తే, గతంలో మాదిరిగా డబ్బు ఇవ్వడం లేదని అన్నారు. డ్యూటీలో ఉండి, బయట రాష్ట్రాలకు వెళ్లినప్పుడు ఏదైనా జరిగితే ఎమర్జెన్సీగా డబ్బు పే చేస్తున్నాము. ఎమర్జన్సీ లేకుండా అక్కడ వైద్యం చేసుకోవాలంటే, రెఫరల్ ఆసుపత్రుల్లో ఎమర్జన్సీ వచ్చినప్పుడు అందులో చేయించుకొంటేనే ఎమర్జెన్సీకి పే చేయడం జరుగుతోంది. బయట రాష్ట్రాల్లోనే కాకుండా ఇక్కడ సర్వీస్‌లో ఉన్న వారికి, రిటైర్ అయిన వారికి, మెడికల్ రీ ఇంబర్స్‌మెంట్‌లో ఉన్న వ్యత్యాసాన్ని పే రివిజన్ కమీషన్ వారి రికమండేషన్స్ ప్రకారం చేయడం జరిగింది.

శ్రీ డి. రామిరెడ్డి : జి.ఓ.లో ఉన్న దాన్ని మీరు తెలుగులో చెప్పారే కానీ, మేము అడిగిన దానికి సరైన స్పందన రాలేదు. ఒక ఇండివిడ్యువల్‌కి ఇస్తామంటే, రేపు ఒక పేపర్ ప్రకటన చేయండి అందరూ వస్తారు. మీరు అలా చేస్తారా. ఎందుకంటే, వారు ఒక లక్ష రూపాయలు ఖర్చు చేసుకొన్నప్పుడు ఒక వంద రూపాయలు ఖర్చు చేసి మీ దగ్గరకు వారు రాలేరా? అది మంచి పద్ధతి కాదు. అందరూ మీ దగ్గరకు వచ్చి

క్యూలో నిలబడాలంటే కష్టం. వారి సంఖ్య పెరగదు. ఎందుకంటే ఆల్‌రెడి డేట్ అయిపోయింది, కాబట్టి దయచేసి పాలసీగా నిర్ణయించండి.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : పాలసీ నిర్ణయించాము. పరిశీలనలో పెట్టాము. నేను చెప్పిందేమంటే, మరీ అప్పులపాలై, బ్రతుకలేని పరిస్థితిలో ఉండి, పేదవాడుగా ఉండి, బిల్స్ కట్టుకోలేని పరిస్థితుల్లో ఉంటే కర్టెసీతో ఏదైనా ఒకటి, అర చెల్లిస్తారు కానీ... పాలసీ మాత్రం డిసైడ్ అయింది.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : క్లాస్ వన్ ఆఫీసర్స్‌కి సీలింగ్ రెండు లక్షల వరకు మెడికల్ రీ ఇంబర్స్‌మెంట్ ఇస్తున్నారు. సిబ్బందితో సమానంగా లెజిస్లేటర్స్‌కి ఇస్తామని గతంలో అన్నారు. అన్‌ఫార్చునేట్‌లీ అడుక్కోవాల్సిన పరిస్థితి వస్తున్నది. Everybody knows ఏ ఆపరేషన్ వచ్చినా కూడా లక్ష రూపాయలతో చేసే పరిస్థితి లేదు. Therefore I request the Government to kindly extend the financial benefit towards medical reimbursement to the Hon'ble Members of both the Houses on par with the Class I officers. As the Hon'ble Minister for Finance is very much present in the House, I request him to kindly react over the issue.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : ఆరోగ్య శ్రీలో పెన్షనర్స్‌కి బెనిఫిట్ ఏమైనా ఉంటుందా అని అడిగారు. పెన్షనర్స్ పది, పదిహేను వేలు ఆల్‌రెడి డ్రా చేస్తున్నారు. బిలో పావర్టీలైన్ వారి కోసం ఆరోగ్యశ్రీ పెట్టారు. ఇది వారికి వర్తించదు.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: డిగ్రీ కాలేజీలో 30 సంవత్సరాలు పనిచేసినా కూడా పదిహేను వేల రూపాయల పెన్షన్ రాదు.

శ్రీ పి. సుధాకరరెడ్డి : ఒక ప్రశ్న అడిగినా దానికి సరైన సమాధానం రాదు.

(అంతరాయం)

MR. CHAIRMAN: Matter will be looked into seriously. Next question.

## సాగునీటి ప్రాజెక్టుల వద్ద సందర్శకులకు సౌకర్యాలు

ప్రశ్న నెం. 213 (1115)
శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి:

గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) సాగునీటి ప్రాజెక్టుల వద్ద సందర్శకులకు సౌకర్యాలు, సదుపాయాలు లేని విషయం వాస్తవమేనా ;
ఆ) అయితే, ఈ విషయంలో తీసుకోవాలని ప్రతిపాదించిన చర్యలు ఏమిటి ?

<u>భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య )</u>

అ) లేదండి.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

***

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, మీ ద్వారా మీకు, మిగిలిన సభ్యులకు అప్పీల్ చేసేదేమంటే, ఈ రోజు సమావేశాల చివరి రోజు కాబట్టి క్వశ్చన్ అవర్‌ని ఉ.11.30 ని. ల లోపు కంప్లీట్ చేసుకొంటే, ఒంటి గంటకు అప్రాప్రియేషన్ బిల్ తీసుకోవచ్చు.

MR. CHAIRMAN: Already the Finance Minister discussed with me.

ఉ.10.30

శ్రీ గండ్ర వెంకటరమణారెడ్డిః అధ్యక్షా, గౌ. భారీ సేద్యపు నీటి శాఖామాత్యులు ఈ ప్రశ్న లేదండీ, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదండీ అన్నందుకు కొద్దిగా బాధ కలుగుతున్నది. ఎందుకంటే, ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న జలయజ్ఞ కార్యక్రమంలో ఎన్నో ప్రాజెక్టులు కడుతూ, ఈ రాష్ట్రాన్ని హరితాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దే ప్రయత్నంలో మరి చాలా మంది ఈ ప్రాజెక్టులను చూడాలని , అక్కడ జరుగుతున్నటువంటి అభివృద్ధిని చూడాలని సంకల్పం ఉన్న వాళ్లు ఆ ప్రాంతాలకు వెళ్లినప్పుడు కనీసం నిల బడటానికి కూడా అవకాశం లేనటువంటి పరిస్థితులు యిప్పుడు వున్నాయి. ఉదాహరణకు మొన్ననే దాదాపుగా ప్రారంభోత్సవానికి దాపున్న దశలో దేవాదుల ఎత్తిపోతల పథకాన్ని సందర్శన చేశారు. అది చాలా థిక్ ఫారెస్టులో ఉంది. భారత దేశంలోనే అత్యధిక లిఫ్ట్ ఇరిగేషన్ తీసుకు వెళ్లేటువంటి ప్రాజెక్టు అది. ప్రపంచంలో, ఆసియాలో ఇది రెండవదిగా చెప్పుకునేటువంటి ప్రాజెక్టు. ఇటువంటి ప్రాజెక్టులను, విద్యార్థులు గాని, ఎక్స్‌పర్ట్స్ గాని , యాత్రికులు గాని పోయి, ఈ రాష్ట్రం చేస్తున్న అభివృద్ధి చూడాలన్న ఆశతో వెడుతూ వుంటారు. అప్పుడు అక్కడ వారికి ఉండేందుకు ఎటువంటి సౌకర్యాలూ లేక నిరాశ ఎదురవుతున్నది కాబట్టి, అక్కడ సందర్శనార్థం వచ్చే వారికి ఉండేందుకు వసతులు కల్పించాలని కోరుతున్నాను. ఈ రాష్ట్రంలో 72 ప్రాజెక్టులు కడుతున్నారు. వాటిని చూడాలన్న కుతూహలంతో చాలామంది ఉన్నారు. ఉదాహరణకు మైసూరులో ఉన్నటువంటి కృష్ణరాయ సాగర్ ప్రాజెక్టు వద్దకు హైదరాబాదు నుంచే కాదు, దేశం నుంచి చాలా మంది చూసేందుకు పోతారు. ఈ ప్రాజెక్టులు కూడా పవిత్ర దేవాలయాలుగా, రాష్ట్ర అభివృద్ధిని నిర్దేశించేవిగా ఉంటాయి. కాబట్టి అక్కడకు పోయి చూసే వారికి ఉండేందుకు వసతులు కల్పించాలని, దీనికి పెద్ద ఎక్కువ ఖర్చు కూడ కాదు అధ్యక్షా. జలయజ్ఞంలో పెట్టే ఖర్చు అతి తక్కువ అవుతుంది కాబట్టి, గౌరవ మంత్రి గారు సానుకూలంగా స్పందించి అక్కడకు చూసేందుకు పోయే వారి కోసం వసతి గృహాలు, ఉండటానకి , చూసేందుకు అనువైన విధంగా చేయాలని బడ్జెటులో గాని, వారి ప్రతిపాదనలో వుండాలని చెప్పి మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను అధ్యక్షా.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, వారు బహుశా కంప్లీట్‌గా ఎక్స్‌ప్రెస్ చేయలేక పోయారు. చూసేవి, ఇప్పుడు కడుతున్నవి, పగిలిపోయిన వాటిని కాదు. మీరు కడుతున్న ప్రాజెక్టులు చిరస్మరణీయంగా పది కాలాల పాటు వుండే వాటిని చూసి వస్తారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, నేను సమాధానం చెప్పడానికి లేవగానే చాలా మందికి ఉత్సాహం కలుగుతున్నది మాట్లాడటానికి ఏది ఏమైనా ఈ ప్రశ్న సౌకర్యాలు వున్నాయా లేదా, అవసరమైన రీతిలో లేని మాట వాస్తవమేనా అని అడిగారు. అవసరమైన రీతిలో లేని మాట వాస్తవమేనా అంటే నేను లేదు అన్నాను. ఎందుకంటే ఇప్పటి వరకూ రాష్ట్రంలో వున్న నీటిపారుదల ప్రాజెక్టుల వద్ద సుమారుగా 84 గెస్టు హౌస్‌లు ఉన్నాయి. ఏదీ ఇప్పటివరకూ కట్టబడిన ప్రాజెక్టుల వద్ద. ఈ 84 ప్రాజెక్టులలో నాగార్జున సాగర్ వద్ద 20, శ్రీశై లంలో 5, ఎఎమ్ఆర్‌పి లో 1, వంశధారలో 4, ఏలూరు రిజర్వాయరు సిస్టంలో 2, ఆర్థర్ కాటన్ బ్యారేజ్ ధవళేశ్వరంలో 1, ప్రకాశం బ్యారేజ్ వద్ద 3, సోమశిల ప్రాజెక్టు వద్ద 2, తెలుగుగంగలో 5, సుంకేసుల, కెసి కెనాల్ ప్రాంతంలో 3, తుంగభద్ర హెచ్ఎల్‌సి సిస్టంలో 6, జూరాల ప్రాజెక్టులో 3, నిజాంసాగర్‌లో 2, శ్రీరాంసాగర్‌లో 5, ఇవి కాకుండా మధ్యతరహా ప్రాజెక్టులు 22 ప్రాజెక్టుల వద్ద 22 గెస్టు హౌసులు ఉన్నాయి. మొత్తం 84 గెస్టు హౌసులున్నాయి. ఈ 84 లో కూడా అవసరమైన మేరకు తగిన సౌకర్యాలు కల్పించే దిశలో ఈ శాఖ పని చేస్తున్నది.

అదే విధంగా ఇప్పుడు జల యజ్ఞంలో చేపట్టిన 72 ప్రాజెక్టుల గురించి కూడా గౌరవ సభ్యులు ఆందో ళన వెలిబుచ్చారు. ఇంకా ట్రయల్ బేసిస్‌లోనే కొన్ని ప్రాజెక్టులున్న మాట వాస్తవం . ఫారెస్టు ఏరియాలో ఉన్నాయి. అవి కాకుండా దూరప్రాంతాలలో వున్న ప్రాజెక్టులున్నాయి. వీటన్నింటినీ కూడా భద్రతా కారణా లను సమీక్షించి ఆయా ప్రాంతాలలో అవసరమైన మేరకు ఈ వసతులు కల్పించే దిశలో ఇప్పటికే ప్రభుత్వం చర్యలు చేపడుతున్నది. ప్రాజెక్టులు పూర్తయ్యేలోగా గెస్టుహౌస్‌లు, సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తాను. ఇవి కాకుండా గౌరవ ముఖ్యమంత్రి గారు ఇప్పటికే ప్రకటన చేశారు. ఈ ప్రాజెక్టు, రిజర్వాయరులన్నీ కూడా టూరిస్టు సెంటర్సుగా మార్చడానికి, టూరిస్టు డిపార్టుమెంటుతో కలిసి పని చేయాల్సిందిగా ఆదేశాలిచ్చారు. త్వరలోనే ఈ రెండు శాఖల మంత్రులు, కార్యదర్శుల స్థాయిలో సమావేశం ఏర్పాటు చేసి, పర్యాటక శాఖ, ఇరి గేషన్ శాఖ తరపున రెండూ కలసి సందర్శకులకు సౌకర్యాలు అందించే దిశలో జలయజ్ఞానికి పబ్లిసిటీ ఇచ్చే దిశలో కూడా ఉపయోగపడుతుందన్నారు. దానిని కూడా దృష్టిలో వుంచుకుంటాం . ఏదేమైనా భద్రత మొదటి కారణంగా, సౌకర్యాలను కల్పించాలన్నదానిని జోడించి తగు విధంగా సౌకర్యాలు కల్పించడం జరుగు తుందని తెలియజేస్తున్నాను. మెయిన్టెనెన్సులో కొంత ఇబ్బందికరంగానే వుంది. ఎందుకంటే, ఆయా ప్రాజెక్టు లలో ఎలకేట్ చేసిన నిధులతోనే ఈ కార్యక్రమం జరుగుతుంది. ఏదేమైనా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి తప్ప నిసరిగా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

**సినిమా నిర్మాతల నుండి వ్యాట్ వసూలు**

ప్రశ్న నెంబర్. 215(740)

శ్రీ బి. కమలాకర రావు :

గౌరవనీయులైన వాణిజ్య పన్నుల శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజే స్తారా?

అ) రాష్ట్రంలోని ఫిలిమ్ ప్రొడ్యూసర్సు వారి ఫిల్ములను థియేటర్లలో స్క్రీనింగు కోసం, టెలికాస్టింగ్ కోసం కౌలుకిచ్చినపుడు, వాక్కులను విక్రయించినపుడు వారు వ్యాట్ చెల్లించాల్సి వుంటుందన్న విషయం వాస్త వమేనా?

ఆ) అయితే, ఆంధ్రప్రదేశ్ వ్యాట్ చట్టం అమలులోకి వచ్చినప్పటి నుండి వ్యాట్ కింద ఎంత మొత్తం వసూలు అయింది?

ఇ) వ్యాట్ పన్నును పెద్ద ఎత్తున ఎగవేసిన విషయం కూడా వాస్తవమేనా?

ఈ) అయితే, ప్రభుత్వం ఆ వివరాలను సభా సమక్షంలో సమర్పిస్తుందా?

ఉ) ఈ విషయంలో తీసుకుంటున్న చర్య లేమిటి?

గౌ. వాణిజ్య పన్నుల శాఖ మంత్రి(శ్రీ కె. రామకృష్ణ )

అ) అవునండీ.

ఆ) రూ. 41.84 లక్షల మొత్తాన్ని విధించగా రూ. 20.21 లక్షల మొత్తం ఇదివరకే వసూలు చేయడం జరిగింది. మిగిలిన మొత్తంలో రూ. 3.40 లక్షల మొత్తానికి గౌరవ హైకోర్టు స్టే మంజూరు చేసింది. మిగిలిన రూ. 18.43 లక్షల మొత్తం విషయంలో వసూలు ప్రక్రియ జరుగుతున్నది. అంతేగాక, రూ. 11.27 కోట్ల మొత్తాలు షోకాజ్ నోటీసు జారీ చేసే దశలో వున్నాయి. వాటిని ఖరారు చేయడమవుతున్నది.

ఇ) లేదండీ.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

SRI B. KAMALAKER RAO: Mr. Chairman, Sir, thank you for giving me this opportunity. I would like to know through you from the Government as to whether it is true that the Additional Director of this Department had informed through Press Conference held on 21st December, 2007 and the same had appeared in daily English news paper by name Times of India that the State Government has revealed that the Film Producers are not paying VAT tax to the Department. I have the list of the defaulters. Further, I would like to add that the other day, on 26th December, 2007, a big story appeared in "Vaartha" Telugu news paper with regard to this subject. According to the information available with me, a sum of Rs. 14.00 crores was evaded by the various Film Producers. But the Department has stated that there is some evasion. I feel that the Hon'ble Minister was misguided totally in this regard. Therefore, I request that the Minister being a very able and efficient man, should not be misguided by his staff. As these things have become quite common in our present day society, I request the Government to initiate necessary action into the matter immediately.

శ్రీ కె. రామకృష్ణ: అధ్యక్షా, వారు ఎక్కడో ప్రెస్ నోట్ అవీ చూశామని చెప్పారు. డైరెక్టర్ ఎవరో చెబితే. నా ప్రశ్నలోనే సమాధానం వారు చూసి వుంటే రూ. 11కోట్ల 27 లక్షలు షోకాజ్ నోటీసు దశలోనే ఉన్నాయి. వివిధ దశలలో అవి వసూలు చేసే కార్యక్రమాలు జరుగుతున్నాయి.

ఉ. 10.40

వారు చెప్పిందేమిటంటే, రూ.13 కోట్ల ఎవేజన్ ఉందని చెప్పారు. ఇప్పటికే రూ.11.50 కోట్లకు సంబంధించిన షోకాజ్ నోటీసులు ఉన్నాయి. అవి వసూలు చేసే కార్యక్రమం జరుగుతుంది. వాస్తవానికి, ఈ ట్యాక్స్ విషయంలో గతములో ఎ.పి.జి.యస్.టిలో ఎగ్జంప్షన్ ఉంది. ఇప్పుడు వ్యాట్ సిస్టం వచ్చిన తరువాత 12.5 శాతం అయ్యింది. దీనికి సంబంధించిన ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్, ఫిల్మ్ ఛాంబర్‌వారు, వాళ్లిదరు కూడా ఈ ప్రభుత్వానికి రిప్రజెంటేషన్ చేసి, ప్రక్క రాష్ట్రాలలో దీనికి సబంధించిన వ్యాట్ ట్యాక్స్ తక్కువగా వుంది, ఈ రాష్ట్రంలో కూడా తక్కువ చేయాల్సిందిగా కోరారు. ఎక్సిబిటర్స్ మళ్లీ ఎక్కడ ఎంటర్‌టైన్‌మెంట్ టాక్స్ వుంది, ఇక్కడ ఈ ట్యాక్స్ వుంది, ఇది డబల్ ట్యాక్సేషన్ అవుతుందని అంటే, ఇది డబల్ ట్యాక్సేషన్ కాదు. ఇది వ్యాట్ సపరేట్ చట్టం క్రింద, ఎంటర్‌టైన్‌మెంట్ వేరే చట్టం క్రింద, ట్యాక్స్‌లు వసూలు చేయడం జరుగుతుంది. ఇది పరిశీలించే క్రమంలో, వారిమీద ఎటువంటి కొహెర్సివ్ మెజెర్స్ తీసుకోవద్దని ప్రభుత్వమే డిపార్ట్‌మెంట్‌కు ఆదేశాలు ఇచ్చింది.

అంతేగాని, డిపార్ట్‌మెంట్ మిస్‌లీడ్ చేసి, వారేదో చెప్పినవి చదవడానికైతే మేము ఇక్కడ లేము. వాస్తవం ఏమిటంటే, ఏవైతే వారు ఎగ్జంప్షన్ కోరారో, వాటి మీద ఇప్పుడు స్టడీ చేస్తున్నాం. ప్రక్క రాష్ట్రాలలో ట్యాక్స్ ఎట్లా వుంది. ప్రక్కరాష్ట్రాలకి మనకి కాంపిటేషన్ ఏవిధంగా వుందనిచూశాము. కర్నాటక 12.5 శాతం వుంది. తమిళనాడులో మినహాయించారు. కేరాళాలో 4 శాతం, మహారాష్ట్ర 4 శాతం, డిల్లీలో మినహాయించారు. మన రాష్ట్రంలో 12.5 శాతం వుంది. వీటి మీద ప్రభుత్వం కూడా ఒక నిర్ణయం తీసుకుంటుందని, డిపార్ట్‌మెంట్‌ని ఎటువంటి కొహెర్సివ్ మెజెర్స్ తీసుకోవద్దని మేమే ఆదేశాలు ఇచ్చాం. దీని మీద త్వరలోనే ఒక నిర్ణయం తీసుకొని, ఈ ట్యాక్స్ కూడా ఏదైతే ఎబేయన్స్‌లో పెట్టామో, దాని మీద 12.5 శాతమా, 4 శాతమా అన్నది నిర్ణయం తీసుకొని. దీని మీద ట్యాక్స్‌లు వసూలు చేసే కార్యక్రమం జరుగుతుంది. ఈ ప్రక్రియలో భాగంగా ఏవైతే షోకాజ్ నోటీసులిచ్చారో, అవన్నీ కూడా ఎగవేశారని ఇప్పట్లో చెప్పలేము. అవి కూడా వసూలు చేసే ప్రక్రియలో ఉన్నది కాబట్టి, ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నాక, అది వసూలు చేసే కార్యక్రమం ముమ్మరం చేయడం జరుగుతుంది. ఇందులో ఎటువంటి వివేచన లేదు. అధికారులు తప్పుడు సమాచారం ఇవ్వడం కాదు. అదే అధికారి సమాచారం ఇచ్చారని చెపుతున్నారు. మీ సమాధానానికి వాటికి సరిపోతుంది, కోరిలేట్ అవుతుంది. అయన రూ.14 కోట్లన్నారు, పదకొండున్నర కోట్లకు ఇప్పటికే ఇచ్చి ఉన్నాము. కొంతమంది కోర్టులకు కూడా వెళ్లి ఉన్నారు. తగుచర్యలు తప్పని సరిగా తీసుకోవడం జరుగుతుంది.

Q.No.214 (871)

MR.CHAIRMAN: Question No. 214 is withdrawn by the Members.

**PRIMARY HEALTH CENTRE IN IN CHELLURE VILLAGE, EAST GODAVARI DISTRICT**

Q.No. 216(733)

Sri Nallamilli Sesha Reddy,

Will the Minister for Health and Family Welfare be pleased to state:-

a) Whether there is any proposal to sanction a Primary Health Centre in Chelluru Village, Rayavaram Mandal, East Godavari District;
b) If so, the time by which the Primary Health Centre will start functioning?

Minister for Health and Family Welfare(Sri Sambani Chandrasekhar).

a) No Sir
b) Does not arise.

**వేములవాడను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయుట**

ప్రశ్న నెం.217(721)

శ్రీ కె.ఆర్.ఆమోస్:

గౌరవనీయులైన సమాచార, పౌర సంబంధాలు, పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ, పురావస్తు, మ్యూజియంలు, అభిలేఖనాలయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) వేముల వాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచాలని ప్రతిపాధించిన విషయం వాస్తవమేనా?
ఆ) ఈ ప్రతిపాదన 2001 నుండి పెండింగులో ఉన్న విషయం కూడా వాస్తవమేనా?
ఇ) అయితే, జాప్యానికి గల కారణాలేమిటి? ప్రస్తుతం ఈ ప్రతిపాదన ఏ దశలో ఉంది?

సమాచార, పౌర సంబంధాలు, పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ, పురావస్తు, మ్యూజియంలు, అభిలేఖనాలయ శాఖ మంత్రి (శ్రీ ఆనం రాము నారాయణ రెడ్డి)ః

అ) అవునండీ.
ఆ) లేదండీ. ఈ శాఖకు ఒక ప్రతిపాదన 23.10.2006 తేదీన అందింది.
ఇ) కరీంనగర్ జిల్లాలో కాళేశ్వరం, మంథని, వేములవాడ, ధూలికట్టలకు వర్తించేవిధంగా పర్యాటక మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో కేంద్ర ప్రభుత్వానికి పంపి, కేంద్ర ఆర్థిక సహాయం పొందడం కోసం సవివరమైన ప్రాజెక్టు నివేదికను రూపొందించడానికి కన్సల్టేంట్లను నియమించడమయింది. సవివరమైన ప్రాజెక్టు నివేదిక అందవలసి ఉంది.

శ్రీ కె.ఆర్.ఆమోస్ః అధ్యక్షా, శాతవాహన పీరియడ్ లో అక్కడ కోటిలింగాల టెంపుల్ దగ్గర నాణెములు కూడా తీసుకోబడినవి. మంత్రిగారు ఇచ్చిన సమాధానం చాలా బాగున్నది. 80 కిలోమీటర్ల

పరిధిలో ఈ టూరిస్ట్‌ని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. కాని దగ్గరలో ఉన్న మిడ్‌మానేరు ఏరియా, వేములవాడకు 25 కిలోమీటర్లు ఉంటుంది. అందువల్ల ఈ కోటిలింగాలు, ఈ మిడ్‌మానేరు ఏరియా మాత్రమే కాకుండా, వేములవాడకు దగ్గరలో ఫేమస్ టెంపుల్స్ కూడా ఉన్నాయి. ఇది చాలా ఇంపార్టెంట్ టెంపుల్. దేశంలో ఎక్కడాలేనటువంటి సదుపాయాలు వేముల వాడలో భక్తులకు కలుగజేస్తున్నారు. వాళ్లు కూడా అక్కడ శాక్రిఫైజ్ చేస్తారు కాబట్టి, దీని పరిధిని సరైన పద్ధతిలో వర్క్ అవుచ్ చేసి, ఇంకా అభివృద్ధి చేయాలి. ఎంత త్వరగా చేస్తే అంత బాగుంటుంది. డిపార్ట్‌మెంట్ తరపు నుంచి అన్ని స్థలాలకు ప్యాకేజ్ టూర్స్ పెడుతున్నారు. ఈ వేముల వాడ ప్రాంతానికి కూడా ప్యాకేజ్ టూర్ పెడితే, తెలంగాణా ప్రాంతంలో సరైన పద్ధతిలో ప్యాకేజ్ టూర్స్ నిర్వహించడం జరుగుతుంది.

శ్రీ బి.కమలాకర్ రావు: అధ్యక్షా, ఈ కోటిలింగాలు అనే ప్రాంతం శాతవాహన కాలంలో రాజధానిగా ఉండేది. ఓరుగల్లు కంటే ముందు కాలంలో, చాలా ప్రాచీనమైన చరిత్రగల కోటి లింగాలు ఈమధ్యనే పురావస్తు శాఖ వారి త్రవ్వకాలలో, బహుశా 15 వందల సంవత్సరంనాటి కట్టడాలు బయటపడ్డాయి. మిడ్‌మానేర్‌లో మునిగిపోతుందన్న దశలో మేమందరం కేంద్ర ప్రభుత్వాన్ని ప్రార్థించి, ఒక ఉద్యమాన్ని తీసుకువచ్చి, ఆ మిడ్‌మానేరులో వాటిని రక్షించాలని ప్రభుత్వాన్ని ఒప్పించాము. అదిచాలా పురాతన స్థలం, పర్యాటక స్థలంగా, ఎడ్యుకేషన్ పరంగా అభివృద్ధి చెందడానికి చాలా అనువైన స్థలం. ఇది వేముల వాడకు చాలా దగ్గరలో ఉంటుంది.

రెండవది, మా కరీంనగర్ జిల్లాలో ధర్మపురి దగ్గర పులాస మరియు కోరుట్లలో 12 వందల సంవత్సరాల క్రిందటి తాళపత్ర గ్రంథాలు దొరికాయి. మన తెలుగుభాష ప్రాచీన భాష అని నిరూపించుకోవడానికి అవి ఉపయోగపడతాయి. మా సత్యనారాయణరావుగారు ఉన్నప్పుడు వాటిని మేము ప్రభుత్వానికి అందజేశాము. తమిళం, కన్నడ భాషల కంటే తెలుగు భాష పురాతనమైనదని నిరూపించడానికి ఇవి ఉపయోగపడతాయి.

వీటినన్నింటినీ దృష్టిలో ఉంచుకొని, మంత్రిగారు కొద్దిగా శ్రద్ధ తీసుకొని, ఒక ప్యాకేజ్ టూర్‌ను ఏర్పాటు చేసి, విజ్ఞాన పరంగా పురావస్తుపరంగా, ఈ ప్రాంతాలన్నింటిని ఒక పద్ధతిలో ఏర్పాటుచేస్తే బాగుంటుందని, ఈ విషయంలో నా సహాయసహకారాలు అవసరమైతే మంత్రిగారికి తప్పకుండా అందిస్తానని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

**కరీంనగర్ జిల్లాలో రేషన్ కార్డుల జారీ**

ప్రశ్న నెం.218(1063)
శ్రీ చిన్నాడి సుధాకర్ రావు,

గౌరవనీయులైన ఆహార, పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజి, వినియోగదారు వ్యవహారాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:-

అ) కరీంనగర్ జిల్లాలో రేషన్ కార్డులు జారీ విషయంలో అవకతవకలు జరిగిన విషయం వాస్తవమేనా:
ఆ) అర్హత కలిగిన వ్యక్తులకు రేషన్ కార్డులను ఇవ్వకుండా అర్హత లేని వ్యక్తులకు ఇస్తున్న విషయం వాస్తవమేనా:

ఇ) ఇటీవల ఎంతమంది వ్యక్తులకు రేషన్ కార్డులు జారీ చేశారుః

ఆహార, పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజి, వినియోగదారు వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ కాసు వెంకట క్రిష్ణా రెడ్డి)

అ) లేదండి.
ఆ) లేదండి.
ఇ) అర్హత ప్రకారం 17,464 తెల్లకార్డులు, 364 ఎఎవై కార్డులు, 132 అన్నపూర్ణ కార్డులు, 3,543 గులాబి కార్డులను ఇటీవల జారీ చేయడమయింది.

శ్రీ చిన్నాడి సుధాకర్‌రావుః అధ్యక్షా, రాష్ట్రంలో సర్వే చేసి కోటి 35 లక్షల కుటుంబాలకు 45 లక్షల కార్డులు అన్నారు. కాని ఈనాడు రాష్ట్రంలో కోటి 86 లక్షల కార్డ్స్ ఇస్తున్నారు, మళ్లీ ఇప్పుడు 25 లక్షల కార్డులు ఇస్తామని చెబుతున్నారు. అంటే మన సర్వే ప్రకారం చేస్తే 645 లక్షలే, కాని, ఏ ప్రభుత్వమైనా, గత ప్రభుత్వంగాని, ఈ ప్రభుత్వం గాని, ప్రభుత్వానికి, రూ.15 వందల కోట్లు అదనముగా చార్జ్ అవుతుంది. దీని మీద ఎంక్వైరీ వేసి అర్హులకు కార్డులిచ్చి, అనర్హుల వద్ద నుంచి కార్డులు వాపసు తీసుకునే ఉద్దేశం ప్రభుత్వానికి ఉందా? లేదా? అని అడుగుతున్నాను.

శ్రీ కాసు వెంకట కృష్ణా రెడ్డిః అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం గత పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, ఒక తెల్ల కార్డు కోసం ఆఫీసుల చుట్టు తిరిగి ప్రజలు ఇబ్బందులు పడిన పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, ముఖ్యంగా యస్.సి, యస్.టి, బి.సి, మైనారిటీ, పేద వర్గాల వారి హృదయ స్పందనను దృష్టిలో పెట్టుకొని, రూ.140 కోట్లతో భారత దేశంలో ప్రప్రథమంగా ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా, డి.పి.ఎల్ కేంద్రాలు పెట్టి, అర్హులైన ప్రతి పేద వర్గాల వారికి తెల్ల కార్డు ఇవ్వాలనే సదుద్దేశంతో, కోటి ఎనభైఏడు లక్షల కార్డులు ప్రప్రథమంగా భారత దేశంలో ఈ ప్రభుత్వం ఇచ్చిందని గౌరవ సభ్యులకు తమరి ద్వారా తెలియజేస్తున్నాను. తప్పకుండా ఎక్కడైనా అనర్హులకు కార్డు ఇచ్చిన విషయాన్ని గౌరవ సభ్యులు మా దృష్టికి తీసుకువస్తే, ఎంక్వైరీ చేసి వాటిని తీసివేసి అర్హులకు ఇప్పించే ప్రక్రియకు శ్రీకారంచుడతాము.

శ్రీ చిన్నాడి సుధాకర్‌రావుః అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలో కమాన్‌పూర్ మండలములో రెండు గ్రామాల గురించి చెబుతాను. ఆ రెండు గ్రామాలలో ఐ.సి.ఆర్ నెం.1523025, బూస సునీత అనే మహిళ సింగరేణిలో జాబ్ చేస్తుంది. ఆమెకు 10 ఎకరాల పొలం ఉంది కాని తెల్ల కార్డు ఇచ్చారు. జూపల్లి రాజయ్య ఐ.సి.ఆర్ నెం. 1384771 ఇతనికి పౌల్ట్రీ ఫామ్ ఉంది, అతనికి కూడా తెల్ల కార్డు ఇచ్చారు. ఈవిధంగా ప్రతి గ్రామంలో ఒక వంద భోగస్ కార్డులు ఉన్నాయి. వాళ్ల మీద ఏమైనా చర్య తీసుకుంటారా? దీనివల్ల డీలర్లకు, అక్కడ ఉన్న రెవెన్యూ ఉద్యోగులకు లబ్ది కలుగుతుందేగాని, నిజంగా అర్హులైన వారికి లబ్ది చేకూరడం లేదు. దీనివల్ల మన రాష్ట్ర ఖజానాకు కూడా చాలా నష్టం వాటిల్లుతుంది. దీనిమీద ఏమైనా చర్యలు తీసుకుంటారా? తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

ఉ.10.50

శ్రీ ఆర్. వెంకట రామారెడ్డి:- అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారిని అడిగేదేమిటంటే ఐరిష్ ఫోటో కార్డులు దిగినప్పుడు కొందరి కార్డ్సు పోయాయి . మళ్లీ తీయమని అంటే కంప్యూటర్లు పని చేయడం లేదు అంటున్నారు . కాబట్టి వాళ్లకు దొరకడం లేదు . వాళ్లకు అన్యాయం జరుగుతుంది కాబట్టి తొందరగా ఆ యొక్క ఏర్పాటు చేయమని మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ కాసు వెంకట కృష్ణారెడ్డి:- అధ్యక్షా, ఈ మధ్యనే రెండు రోజుల క్రితం న్యూ సాఫ్ట్‌వేర్ రావటం జరిగింది . ఖచ్చితంగా ఎంక్వైరీ జరిపించి కరీంనగర్ వరకు గౌరవ సభ్యులు అడిగినటువంటి DPL కేంద్రాలు మొదటి దఫాలో పట్టణ ప్రాంతాలలో 23, గ్రామీణ ప్రాంతాలలో 83 ఏర్పాటు చేసి అన్ని గ్రామాలకు వెళ్లి పేద వర్గాల వారికి తెల్ల కార్డులు ఇవ్వడం జరిగింది అధ్యక్షా . రెండవ దఫాలో మళ్లీ ఇప్పుడిప్పుడే వర్షాలు పడుతున్నాయి రైతు రైతు కూలీ వారి గ్రామాలకు వెల్తున్నారు కాబట్టి గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక సమావేశంలో ఈ రాష్ట్రంలో ప్రతి పేదవాడి గూటికి ఆహారం కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది . తెల్ల కార్డు మనం ఇచ్చి తీరాలన్న తర్వాత మళ్లా పది కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ప్రతి హెడ్‌క్వార్టర్‌లో కూడా DPL కేంద్రాలు ఏర్పాటు చేసి ఐరిష్ విధానం ద్వారా ఇంకా కొన్ని టెంపరరీగా 138 కేంద్రాలు ఏర్పాటు చేశాము అధ్యక్షా . అందులోనూ భాగంగా 11 కేంద్రాలు కరీంనగర్‌లో ఏర్పాటు చేయడం జరిగింది . గౌవవ సభ్యులు అడిగిన ప్రశ్నకు ఐరిష్ కానివి వివరాలు కూడా తెలియపరుస్తాను . మొదటిసారి 7 లక్షల 27 వేల 268, రెండో దఫా 17 వేల 463 కార్డులు ఇవ్వడం జరిగింది అధ్యక్షా . White cards మొదటి దఫా 68,473, రెండో దఫా 364 కార్డులు ఇవ్వడం జరిగింది . అన్నపూర్ణ 2 వేల 624, రెండో దఫా 132 కార్డులు ఇవ్వడం జరిగింది . గులాబీ కార్డులు 2 లక్షల 38 వేల 651, రెడో దఫా 3 వేల 256 వెరసి ఇవ్వాళ 10 లక్షల 35 వేల 16 తెల్ల కార్డులు కరీంనగర్‌లో , 21 వేల 214 పింకు కార్డులు ఇవ్వడం జరిగింది . ఖచ్చితంగా ఐరిష్ విధానంలో కొత్త ప్రక్రియ వచ్చింది కాబట్టి మరి వెంటనే ఇటువంటి చిన్న చిన్న పొరపాట్లు కొన్ని గ్రామాలలో జరిగి ఉంటే ఆ యొక్క కార్డులు తీసి వేసి అక్కడ ఉండే పేద వర్గాల వారికి ఇంకా ఎవరికైనా తెల్ల కార్డులు ఇవ్వని పరిస్థితి ఉంటే వారికి కూడా తెల్ల కార్డు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్త శుద్ధితో ప్రయత్నం చేస్తుంది .

MR.CHAIRMAN:- The question is concerned with regard to ration cards in Karim Nagar District. Do'nt expand your jurisdiction.

శ్రీ గిడుగు రుద్రరాజు:- అధ్యక్షా, మంత్రిగారు అప్రూవల్ కార్డ్సుకు సంబంధించి గ్రామాలలో తీసుకోలేదు అని చెప్పారు అయితే పట్టణాలలో ఈ ప్రాబ్లమ్ ఉంది, మునిసిపాలిటీల్లో కానీ ఇతర ిడిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్‌లో ఉన్నటువంటి ప్రాంతంలో కానీ కొన్ని చోట్ల ఇంకా సాఫ్ట్‌వేర్ రాలేదని చెబుతున్నారు . ఇమ్మీడియట్‌గా వాళ్లకు డైరెక్షన్స్ ఇప్పించి అక్కడ కూడా కొంత మంది కార్డ్సు లే ని వారు ఉన్నారు. ముఖ్యంగా అధ్యక్షా వాళ్లకు కార్డ్సు లేకపోతే ఆరోగ్యశ్రీ పథకానికి కూడా కొన్ని చోట్ల ప్రాబ్లమ్ వచ్చే విధంగా ఉంది . అంటే ముఖ్యమంత్రిగారు already instructions ఇచ్చారు . ఎలిజిబిలిటీ ఉండి, అర్హత ఉండి కార్డ్సు లేకపోతే వాళ్లందరికి కూడా ఆరోగ్యశ్రీ కార్డ్సు ఇవ్వమని చెప్పి చెప్పడం జరిగింది . అయినప్పటికీ కొన్ని సందర్భాలలో local authorities వాళ్లు రేషన్ కార్డ్సు ఉంటేనే ఆరోగ్యశ్రీ ఇస్తామంటున్నారు కాబట్టి necessary instructions ఇప్పించవలసిందిగా కోరుతున్నాను .

శ్రీ బి. కమలాకర్ రావు:- అధ్యక్షా, surprise checkings చేస్తున్నారు కదా పొరపాట్లు ఏమైనా ఉంటే తొందరగా రెక్టిఫై చేసి కరీంనగర్‌ను మిగతా జిల్లాలకు example గా చేస్తే కరీంనగర్ జిల్లా అంతా సంతోషిస్తారు.

శ్రీ కాసు వెంకట కృష్ణారెడ్డి:- Sir, I am very thankful to the member అధ్యక్షా . నేను మంత్రిగా ఈ శాఖ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ప్రతి జిల్లాలో కూడా sudden surprise చేశాను . As a minister I am going door to door and checking the things. నేను కష్టపడుతున్నాను, పని చేస్తున్నాను తిరుగుతున్నాను, జిల్లాల్లో కలెక్టర్లను, జాయింట్ కలెక్టర్లను స్పందింపచేస్తున్నాను . ఏది ఏమైనా సరే గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను అన్నింటినీ నోట్ చేసుకొని ఖచ్చితంగా దాన్ని పరిశీలిస్తాము .

## బోగస్ విద్యా సంస్థలు

ప్రశ్న నెం .219( 709)

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్:

గౌరవనీయులైన ఉన్నత విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో ఒకే సిట్టింగ్ ద్వారా ఇంటర్మీడియట్ పరీక్ష పాస్ అయ్యే పథకంతో ఎన్నో బోగస్ విద్యా సంస్థలు వచ్చాయన్న విషయం వాస్తవమేనా?

ఆ) ఈ బోస్ విద్యా సంస్థలు ఎందరో అమాయకపు విద్యార్థులను మోసం చేస్తూ కోట్లాది రూపాయలను ఆర్జిస్తున్నాయన్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

ఉన్నత విద్యా శాఖ మంత్రి తరపున ఆహార పౌరసరఫరాల మంత్రి(శ్రీ కాసు వెంకట కృష్ణారెడ్డి)

అ) లేదండీ

ఆ) లేదండీ

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు .

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్:- అధ్యక్షా, ఒక్క సిట్టింగులో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత అనే సంస్థలు చాలా ఎక్కువగా ఈ రాష్ట్రంలో ఏర్పడి ఉన్నాయి అనే మాట మనం నిత్యం పత్రికలలో చూస్తూనే ఉన్నాం. ప్రకటనల ద్వారా వారు విద్యార్థులను ఆకర్షించడానికి ముఖ్యంగా పదవ తరగతి పరీక్షలు అయిన వెంటనే ఆ ఉత్తీర్ణతా ఫలితాలు తెలిసిన వెంటనే ఈ రకమైన ప్రకటనలు మనం చూస్తూనే ఉన్నాము . వాటి ద్వారా చాలా మంది అమాయకులైనటువంటి విద్యార్థులను ఎవరైతే పదవ తరగతిలో fail అయ్యారో వారు ఏదో ఒక రకంగా ఇంటర్మీడియట్‌లో జాయిన్ అయ్యే విధంగా ఆలోచన చేస్తారు కనుక వారిని అట్రాక్ట్ చేయడానికి ఇటువంటి

ప్రకటనలు నిత్యం పత్రికలలో ఇస్తున్నారు. ఆ రకంగా కొంత మంది విద్యార్థులు మోసగించబడుతున్నారు . ఇది మనకు చాలా సందర్భాలలో మనకు ప్రత్యక్షంగాను పరోక్షంగానూ తెలుస్తున్న విషయం . మరి మంత్రి గారు ఇది లేదు అనడానికి ఎంతవరకు నిజం అనేటటువంటిది తమరి ద్వారా అడుగుతూ ఒక్కసారి దాన్ని పరిశీలన చేసి అమాయకులైన విద్యార్థులు దీనికి బలి కాకుండా చూసే విధంగా తగు చర్యలు తీసుకోవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను .

శ్రీ కాసు వెంకట కృష్ణారెడ్డి:- అధ్యక్షా, బోర్డుకు గానీ ప్రభుత్వానికి గానీ బోగస్ సంస్థల గురించి ఇప్పటి వరకు ఎటువంటి ఫిర్యాదులు రాలేదు . ఏమైనా వచ్చినప్పుడు అవి విచారించి తగు చర్యలు తీసుకోబడుతుంది . ముఖ్యంగా SSC పాస్ చేసిన వాళ్లకు ప్రైవేట్‌గా appear అయ్యే వాళ్లకు రూ.500/- కట్టినట్లయితే బోర్డు exemption ఇస్తుంది . వారికి మినిమమ్ అటెండెన్సు ఇచ్చి వారికి ఎగ్జామ్ వ్రాసే అవకాశం స్తారు కానీ అది one sitting కాదు. రెండు సంవత్సరాలు బ్రేక్ ఉన్నప్పుడు simultaneous గా SSc పాస్ అయిన వాళ్లు ఆ రెండు సంవత్సరాలు అయిన తర్వాత వాళ్లకు ఎగ్జామినేషన్ ఒకేసారి పెట్టడం జరుగుతుంది తప్ప ఒక సంవత్సరంలోనే ఇంటర్మీడియట్ పాస్ అయ్యే పరిస్థితి రాదు . అటువంటిది ఏమైనా వస్తే ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకుంటుంది .

శ్రీ దాచూరి రామిరెడ్డి:-Single sitting మన రాష్ట్రంలోనే కాదు అధ్యక్షా, ఇతర రాష్ట్రాలలో North India లో చాలా బోగస్ యూనివర్సిటీలు పెట్టి వాటిని అడ్వర్టైజ్‌మెంటు చేసుకుంటూ ప్రతి టౌన్‌లో ఇటువంటి కోచింగు సెంటర్లు పెట్టారు . అందువల్ల మీరు CID ల ద్వారా సర్వే చేయించి వాటన్నింటి మీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను అధ్యక్షా .

శ్రీ కాసు వెంకట కృష్ణారెడ్డి: ఇంటర్మీడియట్‌కు సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు ప్రభుత్వానికి అందలేదు అధ్యక్షా.అని ఏదైనా ఉంటే తప్పకుండా విచారించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది అధ్యక్షా.

ఉ. 11.00

**ఉపాధ్యాయుల సేవల వినియోగం**

ప్రశ్న నెంబరు:220 (1345)

సర్వశ్రీ దాడి వీరభద్రారావు, చిగురుపాటి వరప్రసాద్, ఎలమంచిలి వెంకటబాబు రాజేంద్రప్రసాద్,

గౌరవనీయులైన పాఠశాల విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) జనాభా లెక్కలు, రేషన్ కార్డు దరఖాస్తుల పరిశీలన, వివిధ ఎన్నికల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణతో పాటు ఉపాధ్యాయుల సేవలను ఉపయోగించుకున్నట్టి కార్యక్రమాల వివరాలు ఏమిటి;

(ఆ) ఉపాధ్యాయులకు అదనపు విధులను అప్పగించిన కారణంగా బోధనా సమయం తగ్గిపోయి, విద్యార్థులు విలువైన సమయాన్ని నష్టపోతున్నారన్న విషయం వాస్తవమేనా;

(ఇ) అయితే, సదరు సమస్యను పరిష్కరించేందుకు చేస్తున్న ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏమిటి?

పాఠశాల విద్యా శాఖ మంత్రి(శ్రీ దామోదర రాజనరసింహ)

అ) పల్స్ పోలియో కార్యక్రమం .
ఆ) లేదండి.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

మిష్టర్ ఛైర్మన్: రాజేంద్రప్రసాద్, సింగల్ సప్లిమెంటరి .

శ్రీ ఎలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్: అధ్యక్షా, ఇది చాలా సిరియస్ ఇష్యూ. భవిష్యత్తరాలను తీర్చిదిద్దేటటువంటి ఉపాధ్యాయులను తీసుకుని వెళ్లి జనాభా లెక్కలకు, రేషన్ కార్డులకు, ఎన్నికల నిర్వహణకు, అలాగే మధ్యాహ్న భోజన పథకానికి, అలాగే ఇప్పుడు మంత్రి గారు పల్ పోలియో కార్యక్రమానికి కూడా ఉపయోగించినామని అంటున్నారు. ఈ విషయాన్ని సిరియస్‌గా ప్రభుత్వం పరిశీలించి ఇటువంటి పనులనన్నింటిని కూడా రెవిన్యూ శాఖా వారి ద్వారా కాని, లేకపోతే పంచాయితీ రాజ్ ఉద్యోగుల ద్వారా కాని లేకపోతే ఇతర యన్.జి.ఓ. ద్వారా కాని నిర్విహించితే బాగుంటుందని సూచిస్తున్నాం. లేకపోతే ఈ పనులన్నింటికి కలిపి ప్రభుత్వమే వేరే ఒక ప్రత్యేకమైన శాఖను పెడితే, నిరుద్యోగులకు కూడా ఒక అవకాశం ఇచ్చినట్లవుతుంది. ఎలాగు రాష్ట్ర ప్రభుత్వం సుమారు ఒక కోటి మందికి అనుకుంటా ఉద్యోగాలిస్తామని మ్యానిఫెస్టోలో పెట్టినట్టువున్నారు అది ఇంతవరకు ఒక్కరికి కూడా ఇచ్చినట్లుగా లేదు. కనుక అలా క్రొత్తగా ఉద్యోగాలు ఇచ్చినట్టుగా కూడా వుంటుంది. అంతేకాకుండా విద్యార్థులు దీని వలన చాలా నష్టపోతున్నారు. ఉపాధ్యాయులు వాళ్ల యొక్క మైన్ లక్ష్యాన్ని వదలివేసి మిగితా వాటికి వెళ్లడం వలన విద్యార్థులకు తీవ్రంగా నష్టం వస్తుంది కాబట్టి విషయాన్ని సిరియస్‌గా పరిశీలించవలసిందిగా మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ సి. దామోదర రాజనర్సింహ: అధ్యక్షా, ఈ మధ్య కాలంలోనే గౌరవ సుప్రీమ్ కోర్టు ఈ అంశం మీద ఒక తీర్పు ఇచ్చింది. సాధ్యమైనంత వరకు తక్కువగా ఉపయోగించుకోవాలి టీచర్ల సర్వీసులను అని చెప్పి సుప్రీమ్ కోర్టు డైరెక్షన్ ఇచ్చింది. దానికనుగుణంగా బీహర్, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలలో టీచర్ల సర్వీసులను ఎలెక్షన్స్‌కు గాని, పల్స్ పోలియోకుగాని ఇతర కేంద్రం చేపట్టే కార్యక్రమాలకు వాళ్లు వాడుకుంటు లేరు కనుక ఒకసారి ఆయా రాష్ట్రాల నుండి నివేదికలు వచ్చిన తరువాత దానిని పరిశీలన చేసిన తరువాత ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుంది.

**ప్రకటన**

**(విషయం : కార్యక్రమ పట్టికలో చేర్చబడని నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు మొదలగు వాటి గురించి)**

MR. CHAIRMAN: Now, I am to announce to the House that as per the practice in vogue, answers to 158 Starred questions, 2 Un-starred questions and 85 Short Notice Questions which were not included in the lists till 29-3-08 are placed on the Table of the House. They shall form part of the proceedings of the House.

I am to announce to the House that in respect of the starred, un-starred and short notice questions and notices under rule 170 and 311 admitted and communicated to the Departments for which answers have not been received, the Ministers concerned are directed to furnish replies directly to the Members.

There is a book release programme after the tea-break.

Now, tea-break for 10 minutes.

( The House adjourned at 11-02 A.M for 10 minutes for tea break).

ఉ.11.00
( తేనీటి విరామం తర్వాత సభ తిరిగి ఉ. 11.30 గం.లకు ప్రారంభమైనది. గౌ.ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు.)

MR.CHAIRMAN: Issues raised under Rule 311 and Rule 70 (Calling Attention), the answers are deemed to have been given.

శ్రీ దాడి వీరభద్రరావు : అప్రాప్రియేషనులో మెన్షన్ చేస్తాము. మినిస్టరు గారు రిప్లయి చెబితే బాగుంటుంది.

**ప్రభుత్వ బిల్లులు**

**I.2008, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లు (ఎల్.ఎ.బిల్లు నెం . 21 )**
**( ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఆమోదించిన విధంగా)**
**II. 2008, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగ బిల్లు (ఎల్.ఎ.బిల్లు నెం . 22)**
**( ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఆమోదించిన విధంగా)**

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, రెండు అప్రాప్రియేషను బిల్సు ఉన్నాయి. i.e. the Andhra Pradesh Appropriation Bill, 2008 (L.A. Bill No.21 of 2008) (As passed by the A.P. Legislative Assembly) and the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2008 (L.A. Bill No.22 of 2008 ) (As passed by A.P. Legislative Assembly) రెండూ కలిపి తీసుకుందాము.

అధ్యక్షా, ఎప్రాప్రియేషను అంటే శాసన సభలో ప్రత్యేకంగా బడ్జెటు డిమాండ్సువైజ్ డిస్కషను అక్కడ ఉంటుంది. అప్పర్ హౌస్ కనుక ఇక్కడ ఉండదు. కాని అక్కడ బడ్జెటు ప్రవేశ పెట్టినపుడు ఇక్కడ కూడా ఏక కాలంలో ప్రవేశపెట్టడం జరుగుతుంది. ఈ సభను గౌరవించి సభలో ఉన్నవారి అభిప్రాయాలను సాధ్యమై నంత వరకూ మేజర్ ఇష్యూస్ మీద ఏదో ఒక రకమైన చర్చ పెట్టి, వారి సలహాలు స్వీకరించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. వాటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని, 2008-09 వ సంవత్సరానికి రూ. 1 లక్షా 436 కోట్లు డబ్బుతో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరాన్ని నడపాలని అనుకుంటున్నాము. దానిలో రూ.48 వేల కోట్లు, అనగా సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్సులో రూ.5 వేల కోట్లు, మన స్టేట్ రిసోర్సెస్ నుంచి రూ.43 వేల కోట్లు, మొత్తం రూ.48 వేల కోట్లు రాష్ట్ర ప్రణాళిక కింద ఖర్చు చేయాలని అనుకుంటున్నాము. భారతదేశంలో మన కంటె పెద్ద రాష్ట్రాలు చాలా ఉన్నప్పటికీ ఆమోదించిన ప్రణాళికలో చూస్తే గత 4 సంవత్సరాలుగా భారతదేశంలో

అక్షర క్రమంలోనే కాకుండా బడ్జెటులో ప్రణాళిక మీద ఖర్చు పెట్టడంలో మనం ముందున్నామని సంతోష పూర్వకంగా మనవి చేస్తున్నాను. అలాగే లక్ష కోట్ల రూపాయలు దాటిన బడ్జెటును ప్రవేశ పెట్టే అవకాశం నాకు వచ్చినందుకు గొప్ప అదృష్టం గానూ, వరం గానూ భావిస్తున్నాను.

చాలా కాలంగా చూస్తున్నాము. కొద్ది మొత్తాలతో రాష్ట్రం ప్రారంభమైంది. ఎప్పుడో కాదు అధ్యక్షా. 2004-05 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం మొత్తం అన్ని వనరులు కలిపి, రూ.48 వేల కోట్లుగా ఉండేది. ఈ 4 సంవత్సరాల కాలంలో, నిజానికి 4 ఏళ్లు పూర్తి కాలేదు. మే 14 వ తేదీకి గాని 4 ఏళ్లు పూర్తి కాదు. అందుకే సుమారు 4 ఏళ్లు అంటున్నాను. ఈ 4 ఏళ్లలో రూ.48 వేల కోట్ల నుంచి రూ.1 లక్షా 436 కోట్లకు పెరిగింది. అధ్యక్షా, దీనిలో ప్రధానమైన అంశం, ఒక్క రూపాయి కూడా పన్నులు పెంచకుండా ఉన్న ఎగ్జిస్టింగ్ టాక్సెస్ స్ట్రక్చర్‌ను ఎక్కడా మార్చలేదు. కొత్త పన్నులు వేయకుండా ఈ రకమైన ఆదాయం రాబడ తామని అంటే చాలా మంది విడ్డూరంగా భావించారు. కొందరు అల్లావుద్దీన్ అద్భుత దీపం ఉందా అని ఏవేవో మాట్లాడుతున్నారు. ప్రభుత్వం ఏమి చేసినప్పటికీ పారదర్శకంగా చేయడమే కాకుండా, నాకు ఏదో మంత్రాలు తెలిసినప్పటికీ శాసన సభ ముందు, శాసన మండలి ముందు ఉన్నతమైన సభలలో ఎలాంటి పొరబాటు అంకె లను పెట్టలేను. ఇవన్నీ ఎలా వచ్చాయని అడగవచ్చు.

రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక రంగంలో తీసుకువచ్చిన విప్లవాత్మకమైన డిసిప్లిన్. చాలా కాలంగా డిసిప్లిన్ కరువైపోయింది. తరచు రిజర్వు బ్యాంకు వద్దకు వెళ్లడం పొరబాటు అయిపోయింది. గతంలో 50 రోజులు, 70 రోజులు, 170 రోజులు, 220 రోజులు. ఒక సంవత్సరంలో 365 రోజులు ఉంటే, అందులో 336 రోజులు రిజర్వు బ్యాంకు దయతో బ్రతకవలసి వచ్చింది. జీతాలు ఇవ్వడానికి, రూపాయి ఖర్చు చేయడానికి . అటు వంటి పరిస్థితి రాకూడదని కోరుకుంటున్నాము.

2005 FRBM, Fiscal Responsibility Budget Management చట్టం పాస్ చేసుకున్నాం. మనం కొన్ని నిబంధనలు పెట్టుకున్నాం. ఆ నిబంధనలు, ప్రణాళికా సంఘం అన్నీ దృష్టిలో పెట్టుకున్నాము. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో ఫైనాన్సు మినిస్టరు సలహాలను కూడా కలిపి, ఆర్థిక వ్యవహారాలు రాష్ట్రంలో ఎలా ఉండాలి అనేది చట్టం తెచ్చుకున్నాం. ఆ చట్టం ప్రకారం తు.చ. తప్పకుండా నడుస్తున్నాం కాబట్టే ఈ 5 ఏళ్లలో 2009 మార్చి 31 నాటికి రెవిన్యూ లోటు లేకుండా చేస్తూ, క్రమక్రమంగా తగ్గించుకున్నాం. అలాగే ద్రవ్యలోటు మన గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్షన్ మీద 3 శాతానికి లోబడి, దానిని దాటకుండా ఉండాలి. అటువంటి నిబంధనలకు లోబడి ఉండాలి.

గతంలో అప్పు తెచ్చుకోడానికి ఫ్రీడం ఉండేది. ఓపికున్నంత వరకూ తెచ్చేవారు. ఇపుడు అట్లా కాదు. ఏ సంవత్సరం ఎంత అప్పు తీసుకోవాలనుకున్నా పేరామీటర్సును కాలిక్యులేట్ చేసి, ఒక ఫిగరుకు రావాలి. అంతకు మించి తేవడానికి వీల్లేదు. ఇవన్నీ సక్రమంగా అనుసరిస్తున్నాము కాబట్టే గత 4 సంవత్స రాలూ కరెక్టు అంకె చెప్పలేను గాని, 5 ఏళ్ల మొత్తానికి కలిపి రూ.6,830 కోట్లు కేంద్ర ప్రభుత్వం ఈ ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తున్న రాష్ట్రాలకు, మనమే కాదు ఎవరు పాటిస్తే వారికి, సహాయం చేస్తుంది. మన రాష్ట్రానికి లెక్కవేసింది, రూ.6,830 కోట్లు ఈ రాష్ట్రంలో డిసిప్లిన్ మెయింటైన్ చేస్తే, ఇస్తామన్నారు. సభకు సంతోష పూర్వకంగా చెప్పేది, ఈ 4 ఏళ్లూ కూడా We have done successfully. కేంద్రం నుంచి ఒక సంవ త్సరం రూ.1325 కోట్లు, ఇంకో సంవత్సరం రూ.1400 కోట్లు ఇలా వచ్చింది. దీనిలో ఒక ప్రమాదం కూడా

ఉంది. సహాయం ఇస్తారు గాని, ఎప్పుడైనా గైడ్‌లైను దాటితే, మనం పెట్టుకున్న పేరామీటర్సు దాటితే, రెవిన్యూ డెఫిసిట్‌కు వెడితే కొత్తగా వచ్చేది రాకపోగా, మనకు ఇచ్చిన మొత్తం డబ్బుని మరల వాపసు కట్ట మంటారు. చెవి పిండి వసూలు చేస్తారు. కాబట్టి అతి జాగ్రత్తగా సరిహద్దు దాటకుండా, మనం పెట్టుకున్న క్రమశిక్షణను పాటిస్తూ వ్యవహారాన్ని నడుపుకుంటున్నాం. ఈ రోజు ఇంత మొత్తాన్ని పెట్టగలిగాం. బడ్జెటు కాపీలన్నీ గౌరవ సభ్యులకు అందించడం జరిగింది. నేను ఎక్కువ సమయం తీసుకోకుండా గౌరవ సభ్యులను కోరేది, మీరు 'స్ట్రెయిట్ ఎవే' సూచనలు చేస్తే, దానికి చెప్పగలిగిన వాటికి నేను సమాధానం చెబుతాను. ఏదైనా ఇంకా లోతుగా పరిశీలన చేసి చెప్పాల్సి వస్తే, అధికారులతో ఇన్ఫర్మేషను తెప్పించి వివరాలు తర్వాత పంపిస్తానని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈ ఎప్రాప్రియేషను బిల్లు పాసైతే తప్ప ఏప్రిల్ 1 నుంచి ఒక్కరూపాయి కూడా డ్రా చేసే వీలుండదు. రాజ్యాంగపరంగా స్తంభన ఏర్పడుతుంది. అందువల్ల దీనికున్న ఈ ప్రాధాన్యతను గౌరవ సభ్యులు గమనించి, ఏకగ్రీవంగా దీనిని ఆమోదించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను. మీరు మాట్లా డేక ఆఖరున మీ డిస్కషనుకు రిప్లయి చెబుతాను.

ఉ. 11.40

శ్రీ సింగం బసవపున్నయ్య : ఈ బడ్జెట్‌లో వేల కోట్లాది రూపాయల గురించి చెప్పారు. ఆ కోట్లాది రూపాయలు ఎంత ఉంటాయో తెలియడం లేదు. ఆర్థిక శాఖ మంత్రి గారు ఒక రోజున, ఒక కోటి రూపా యలు ఇక్కడకు తీసుకువచ్చి మీ ముందు టేబుల్‌పై పెడితే, మేము కళ్లారా చూసే విధంగా చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. కోటి రూపాయలను టేబుల్‌పై పెట్టించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : ప్రదర్శన కోసమైతే కోటి కాదు, ఐదు కోట్ల రూపాయలు పెట్టిస్తాను. అక్కడ పెట్టారు కాబట్టి ఇది కౌన్సిల్ అని మేము తీసుకువెళతామంటే కాదు.

(సభలో నవ్వులు )

MR. CHAIRMAN : It will become the property of the House. Nobody can touch it.

(సభలో నవ్వులు )

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఆర్థిక మంత్రి గారు దీని ప్రాధాన్యత గురించి చెప్పారు. మార్చి 31 వరకు ఆర్థిక మంత్రి అమావస్య చంద్రుడే. అమావస్య చంద్రుడు. ఈ రోజు శాసనసభలో ఈ బిల్ పెడితే అది అప్రూవ్ అయిన తరువాత, మనం అప్రూవ్ చేస్తే ఏప్రియల్ ఒకటి నుండి పున్నమి చంద్రుడి వలే వెలుగుతారు వారు. మనకు కావాల్సిన నిధులు, జీతాలు, రాయితీలు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. ప్రజలకు ఓటు హక్కు అనేది ఎటువంటి ఆయుధమో, ఎమ్.ఎల్.ఏ., ఎం.ఎల్.సి.లకు పార్లమెంట్ సభ్యులకు, ఫైనాన్స్ బిల్ అప్రూవ్ చేయడం అన్నది ఒక ఆయుధం. పొరపాటున, రోశయ్య గార్ని ఏదైనా ఇబ్బంది పెట్టాలని అందరు సభ్యులు అనుకొని తీర్మానించుకొని వచ్చి, ఒకటవ తారీకు వరకు అప్రూవ్ చేయవద్దని అనుకొంటే వారు చాలా చిక్కుల్లో పడిపోతారు. కాబట్టి ఈ బిల్ యొక్క ప్రాధాన్యత అంతగా ఉంటుంది.

తరువాత ఎన్ని రకాలైన వరాలు ఇవ్వాలన్నా, అన్ని రకాలుగా ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. ఏప్రియల్ ఒకటి అన్నారు, తరువాత రెండు అన్నారు. కిలో బియ్యం రెండు రూపాయలకు, బి.సి.ఎస్.సి. లకు రుణాల మాఫీ అన్నారు. రకరకాలైన రుణాల మాఫీలు, పండగే, పండగా. ఎన్నికల సంవత్సరము, ఎన్నికల వరాలు ఎన్ని ఇవ్వాలో అన్ని ఇవ్వడానికి ఈ రోజు మనం ఆర్థిక శాఖ మంత్రి గార్కి అనుమతి ఇస్తున్నాము. తరువాత వారు అడుగుతారు, వరదలు కావాలా, వర్షాలు కావాలా, ఉప్పెనలు కావాలా, మీకేది కావాలంటే అది ఇస్తాము. బడ్జెట్ అప్రూవ్ అయిపోయింది కాబట్టి అంటారు. రాజశేఖరరెడ్డి గారు దేవుడి దయ అంటారు. ఎవరు ఏమి చేసినా, దేవుడి దయవల్లే నా ప్రభుత్వం నడుస్తోంది, ఇది దేవుడి ప్రభుత్వం అని అంటున్నారు. మన ఎమ్.ఎల్.సి. లు అనడం లేదు కానీ ఎమ్ఎల్ఏ లు చాలా మంది వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు దేవుడని అంటున్నారు.

శ్రీమతి పుల్ల పద్మావతి : మేమూ అంటున్నాము.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : మీరు కూడా అంటున్నారా? వెరీ గుడ్. గంగా భవానీ గారు గతంలో కూడా ఎన్.టి. రామారావు గార్ని అలాగే అన్నారు.

శ్రీమతి సిహెచ్. గంగాభవాని: మీరు మీ నాయకుణ్ణి చెప్పులతో కొట్టారు.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : వారెంత మంది మాట్లాడితే, అంత టైమ్ నాకు యాడ్ అవుతూ ఉంటుంది. లేకపోతే నా టైమ్ అయిపోయిందంటారు. ఆయన దయ వల్ల బాగుపడ్డాము. నాలుగు తరాలుగా ఆస్థులు సంపాదించుకొన్నామన్ని అంటున్నారు. ఈ రోజు వి. హనుమంతరావు గారు, పార్లమెంట్ సభ్యులు, గాంధీ భవన్‌లో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి గారు అందర్ని బాగుచేశారు. మూడు సంవత్సరాల్లో పెద్ద వారు బాగుపడ్డారు. చిన్న చిన్న వారు ఉండిపోయారు, వారిని కూడా కాస్త చూస్తూ ఉండండని చెప్పారు. ఈ విధంగా ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోంది. ఎంత ప్రజాస్వామ్యం ఉంది. ఎంత సోషలిజం, ఎంత క్యాపిటలిజం ఎంత ఫ్యూడలిజం. ఇది ఏ ఇజమో, ఏ స్వామ్యమో చెప్పడానికి వీల్లేనంత పరిస్థితులు ఈనాడు ఉన్నాయి. ప్రజాస్వామ్యానికి నిర్వచనం చెప్పినటువంటి అబ్రహం లింకన్ బ్రతికి ఉంటే ఇది ఏ స్వామ్యమో, ఏ ఇజమో చెప్పేవారు. మహాత్మాగాంధీ బ్రతికి వచ్చి ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది ఎవరి కోసం అని అడిగితే, కాంగ్రెస్ వారు చొప్పున లేచి మా కోసం అంటారు. ప్రజల కోసం కాదు, మా కోసం అంటారు. అంబేద్కర్ బ్రతికి వచ్చి ఈ రాజ్యాంగాన్ని రచించింది ఎవరి కోసం అంటే ఈ రాష్ట్రాన్ని అమ్ముకోవడానికి అని ఈ క్యాబినెట్ సమాధానం చెపుతుంది. గ్రామీణ అవసరాల కోసం కొంచమైనా భూమి మిగల్చండని దఫ దఫాలుగా చెపుతున్నాము. మా మంత్రి గారు రాత్రి కూడా చెప్పారు. ఒక్క సెంటు భూమి మిగల్చం. ప్రజా ప్రయోజనాలకు కావాల్సి వస్తే కావాలంటే కొని ఇస్తామని చెప్పడం జరిగింది. నా బాధ ఏమిటంటే, ధర్మాన ప్రసాదరావుగారు అజాత శత్రువులాంటి వారు. ఆయన ఫర్వాలేదు కొంచెం ఉంచుకొంటే, ఉంచుకోండి అంటారేమో, ప్రజా ప్రయోజనాల కోసం అంటారు అనుకొన్నాము. కానీ, ఆయన కూడా అమ్మేస్తామన్నారు. గతంలో భూములు అమ్మవచ్చు అంటే అమ్మక తప్పదని అన్నారు. ఎందుకంటే కరుకుదనం వస్తుంది.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : నిన్న జరిగిన డిస్కషన్ ఏమంటే, పేదలకు పంపిణీ చేసిన భూమి, అర్హులైన పేద వారు ఉంటే, అది ప్రజా ప్రయోజనాల కోసం అడ్డుపెట్టే కార్యక్రమం ప్రభుత్వం చేయదన్నాము. టి.డి.పి. తరఫున ప్రతిపక్షనాయకులు ఏమి చెప్పారంటే, మన పేదలకు ఇవ్వకుండా ప్రజా ప్రయోజనాల కోసం ఇవ్వండి అన్నారు. ఇటు పేదల ప్రయోజనాలు ప్రభుత్వానికి ముఖ్యం అని చెప్పాము. పేదల ప్రయోజనం కాంగ్రెస్‌కి ముఖ్యం. పేదల ప్రయోజనాల కొరకు చివరి ఎకరం వరకు పంపిణీ చేసేస్తాము. ఎప్పుడైనా ఆ భూములు అవసరం పడితే వారికి ఎక్స్‌గ్రేషియా ఇచ్చి తీసుకొంటామని అన్నాను. ఈ స్టాండ్ కాంగ్రెస్ పార్టీకి ఎప్పటి నుండో ఉంది. మేము కూడా ఇదే ఐడియాలజీలో ఉన్నాము.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, వారు చెప్పింది కరెక్టే. కనీస భవిష్యత్తులో ఫ్యూచర్ జనరేషన్‌కి, భవిష్యత్తులో ఈ రాష్ట్రానికి, ఫ్యూచర్ జనరేషన్‌కి, ప్రజలకు ఉపయోగపడే ఈ భూమిని మిగిల్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అది ఎవరికి ఇవ్వవలసిన అవసరం లేదు. అటువంటి నిర్ణయం తీసుకోకుండా, మొత్తం అంతటిని కూడా గవర్నమెంట్ అంటున్నారు., మిగిలిన చోట్ల పూర్తిగా ఇచ్చే పరిస్థితి ఉంది. అది ముఖ్యమైన ఫ్యూచర్ జనరేషన్‌కి కొంత మనం రిజర్వు చేయాల్సిన అవసరం ఉంది. అలా లేకుండా చేస్తామనే విధానం సరైంది కాదన్నది మా అభిప్రాయం. ఆర్థిక మంత్రి గార్ని అడిగినప్పుడు, ఈ భూములను రక్షించలేకపోతున్నాము, రక్షించడం కష్టమౌతోంది, అందుచేత అమ్మాల్సి వస్తున్నదని అన్నారు. కేవలం బడ్జెట్ సపోర్టు కోసం కాదు, ప్రొటక్షన్ కూడా కష్టమౌతోందనే అభిప్రాయం చెప్పారు. ప్రభుత్వం తలచుకొంటే ప్రొటక్షన్ అన్నది అంత కష్టమైన పని కాదు. మీరు తలచుకొంటే దాన్ని ప్రొటెక్ట్ చేయగలరు. స్ట్రింజన్ట్ యాక్షన్ తీసుకోగలరు. కేవలం బడ్జెట్ సపోర్టు కోసం అమ్ముతామంటే మేమేమి చేయలేము. కాబట్టి అది కూడా మరోసారి పునరాలోచించాలి. ఏదేమైనా భూములు రక్షించి ఫ్యూచర్ జనరేషన్ కోసం కొంతైనా మిగల్చండి. కొంత మంది కోటీశ్వరుల చేతుల్లోకి ఈ ప్రభుత్వ ఆస్థులను అప్పజెప్పవద్దని చెపుతున్నాను.

ఉ.11.50

సుప్రీం కోర్టు న్యాయ మూర్తి , జస్టిస్ సుదర్శన రెడ్డి గారు కూడా ఈ భూములకు ప్రభుత్వం ట్రస్టీలు, అటువంటి భూములను అమ్మకూడదని చాలా స్పష్టంగా చెప్పారు. హైకోర్టు న్యాయ మూర్తి ఒక కేసు విషయంలో మాట్లాడుతూ , డబ్బు కోసం మీరు సెక్రటేరియట్‌ను కూడా అమ్మేస్తారా అని అడిగినటువంటి విషయాన్ని మరోసారి మీకు జ్ఞాపకం చేస్తున్నాను. అదే విధంగా ఇటీవల ఒక హైకోర్టు న్యాయమూర్తి గారు ఒక కేసు విషయం డీల్ చేస్తూ ఈ ప్రభుత్వం ఒక పెద్ద భూ కబ్జాదారు అని చెప్పడం జరిగింది. ఇవన్నీ కాడా ఏదో తెలుగుదేశం వారు అంటున్నారనో, కమ్యూనిస్టులు అంటున్నారనో, ఇంకోరంటున్నారనో, మరోరంటున్నారనో కాదు. ప్రజలేమనుకుంటున్నారు అన్నది చూడాలి. ప్రజలలో భాగమే న్యాయమూర్తులు కూడా. వారి తాలూకు అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. మొండికెత్తి, ఎవరు ఏమన్నా మేం అనుకున్నదే సాధిస్తాం, ఎవరేమనుకున్నా మాకు సంబంధం లేదు అనే పద్ధతుల్లో కాకుండా ఆలోచన చేయాలి. ప్రజల తాలూకు అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటేనే మీ ప్రభుత్వం మరి కొంత కాలం మనుగడలో వుంటుంది. లేదు అంటే, అది కూడా మీ ఇష్టం . మీరు ఎన్నాళ్లు వుండాలో ఆ తేదీని ప్రజలే నిర్ణయిస్తారు. తర్వాత, మునిసిపల్‌లో వున్న రిజర్వు సైట్స్ , అలాగే పురపాలక సంఘాలలో వున్న ఖాళీ సైట్లు ఏవైతే వున్నాయో, వాటిని రక్షించండి, కబ్జాలకు గురి అవుతున్నాయని , ఫెన్సింగ్ వేయండని మూడు పర్యాయాలు హైకోర్టు వారు డైరెక్షన్లు ఇచ్చారు. వాటిని మీరెంతవరకూ అమలు పరిచారు? ఏవైనా అమలు పరిచారా? 6

నెలలో అమలు పరుస్తామని, ఆనాడు హైకోర్టుకు హామీ ఇచ్చారు. 6 నెలలూ అయిపోయింది. గతంలో ఇక్కడ చర్చించడం, మంత్రిగారికి చెప్పడం కూడా జరిగింది. ఇది హైకోర్టు ధిక్కరణ కిందకు రాదా? అయినా మీకు లెక్క లేదు. హైకోర్టు ఎన్ని ఉత్తర్వులు ఇచ్చినా మాకు అనవసరం, మేం చేయదలచుకుంది చేసు కుంటూ పోతాం అనే విధంగా మీరున్నారు.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, హైకోర్టు వారు ఇచ్చిన డైరెక్షన్ ప్రకారం మేం పొలాలన్నీ రక్షించడా నికి చర్యలు తీసుకుంటున్నాం . ఫెన్సింగు వేస్తున్నాం . ఇంకా వేయాల్సినవి వున్నాయి. వాటికి కావలసిన ఆర్థిక వనరులను సమకూర్చుకుని తప్పకుండా వాటిని ప్రొటెక్టు చేయడానికి , ప్రభుత్వం, డిపార్టుమెంటు సిద్ధంగా వుందని చెప్పి తమకు తెలియజేస్తున్నాను. మేం కోర్టు ఉత్తర్వులను ఆనర్ చేశాము. చేస్తున్నామని , వాటిని ఎవరూ కూడా కబ్జా చేయకుండా చూస్తాం, చేసినా కూడా వాటిని ఖాళీ చేయించడం జరుగుతుంది. అవి మునిసిపాలిటీకి చెందిన ఆస్తులని తెలియజేస్తున్నాను. వాటిని తప్పకుండా ప్రొటెక్టు చేస్తున్నాము.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, స్పష్టమైన హామీ ఇచ్చారు. సంతోషం . ఆ హామీని వారు నిలబెట్ట కుంటే మునిసిపాలిటీలో వున్న స్థలాలన్నీ పరిరక్షించబడతాయి. అధ్యక్షా, మంత్రులు మధ్యలో రియాక్టు అవడంలో తప్పులేదు. ఎందుచేతనంతే వారు చేసిన దానికి. అవును మంచిదే.

విశాఖ పట్నం మునిసిపల్ కార్పొరేషన్‌లో ఒక సైటు వుంటే, దానిని మీరు ఎగ్జామిన్ చేయండి. మునిసిపల్ కార్పొరేషన్ తాలూకు అనుమతి కూడా లేకుండా ప్రభుత్వం నేరుగా లీజు మంజూరు చేయడం జరిగింది. ఏ విధమైనటువంటివీ లేకుండా స్థానిక సంస్థల గౌరవాన్ని కాపాడ వలసిన అవసరం ఉందని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

గౌ. రాజశేఖర రెడ్డి గారి అదృష్టం వర్షాలు వస్తున్నాయి, వరదలు వస్తున్నాయి. తుఫానులు వస్తు న్నాయి. అన్నీ వస్తున్నాయి. ఈ మధ్యనే 23 వ తేదీన వచ్చిన తుఫానులో మనుషులు ప్రాణాలు కోల్పో యారు. కుటుంబాలు కకావికలైపోయాయి. ఇళ్లు కూలిపోయి ఎనమండుగురు చనిపోయారు. కొంత మంది గల్లంతయ్యారు. రైతులు గగ్గోలు పెడుతూంటే, పేపర్లలో ప్రకటనలు వచ్చాయి. " వరుణ దేవునికి వందనాలు. కరెంటు కష్ట కాలంలో సమృద్ధిగా వానలు. పులకరిస్తున్న పంట చేలు".

ఆ కిందనే వేలాది ఎకరాలలో, మిర్చి , ప్రత్తి పంటలు , వేరుశెనగ , జొన్న పంటలకు తీవ్ర నష్టం . వర్షా లకు ఇళ్లు కూలి ఇద్దరి దుర్మరణం , అనే వార్తలు. మరో పేపర్లో మళ్లీ వందనాలూ, అదే పేపర్లో అడ్వర్టైజ్ మెంట్సు. ఫుల్ టైం , అంటే నిజానికి, టైంలీ యాడ్సు కూడా వుండాలి. ఈ అడ్వర్టైజ్‌మెంట్స్ అన్నవి హైలీ, హెవీ ఎక్స్‌పెండిచర్ . సకాలంలో సరైనటువంటి అడ్వర్టైజ్‌మెంటు ఇవ్వడం తప్పులేదు గాని, అలా ఇవ్వ కుండా ఈ విధంగా ఎడ్వర్స్ యాడ్స్ ఇచ్చి నిధుల దుర్వినియోగం చేస్తున్నటువంటి మాట మంత్రి గారి దృ ష్టికి తెస్తున్నాను. గతంలో కూడా ఆర్థిక శాఖా మంత్రి గారికి ఈ విషయం చెప్పడం జరిగింది. గతంలో మేం ఆనాడు రూ. 100 కోట్లు ప్రచారానికి ఖర్చు పెడితే, ఆ ప్రచారానికి ఖర్చు పెట్టిన డబ్బుతో ఉచిత కరెంటు ఇవ్వ వచ్చని రాజశేఖర రెడ్డి గారు అన్నారు. ఇవ్వాళ సుమారు రూ. 500 కోట్ల నుంచి వేయి కోట్ల దాకా ఖర్చు అవుతున్నట్లుగా స్పష్టంగా తెలుస్తున్నది. నియోజక వర్గానికి ఒక ప్రచార వాహనం, ఇండోర్‌కో షూటింగ్ స్టూడియో, టీవీలలో సినిమాలు, పేపర్లలో దేవుడికి వందనాలు, ఇవన్నీ చూస్తే ఓవర్ పబ్లిసిటీ. మీరు ఒకసారి

చరిత్ర తిరగేసి చూడండి, ఓవర్ పబ్లిసిటీ వున్నటువంటి నాయకులు ఎవరూ కూడా ఎన్నికల్లో సక్సెస్ అవలేదు. రాజీవ్ గాంధీ గారు గానీ, మరోరు గానీ, మాట్లాడితే తెరమీద కనిపించే వారు ఎన్నికల్లో సక్సెస్ కావడం లేదు. అదే పరిస్థితి మీ ప్రభుత్వానికి కూడా రాకతప్పదు. తెల్లారితే చాలు, టీవీలలో, పేపర్లలో మనమే కనప డాలనుకుంటే, ఓవర్ పబ్లిసిటీ అన్నది సరైంది కాదు.

ఈ రోజు పేపర్లలో మనం చూస్తున్న పబ్లిసిటీని చూసి ప్రజలు ఓటు వేయరు. మనం ఏం చేస్తున్నాం ? ప్రజలకు ఏమిస్తున్నాం? ప్రజలకు ఎటువంటి పరిపాలన అందిస్తున్నాం అన్నదానిని ప్రజలు మనని చూస్తూనే వున్నారు. ఈ రోజు ఎన్ని ఖనిజాలను ఈ ప్రభుత్వంలో ఉన్నటువంటి పెద్దలు స్వాధీనం చేసుకుంటున్నారు. ఎన్ని కొండలను పెద్దలు స్వాధీనం చేసుకుంటున్నారు? ఎన్ని భూములను అమ్మిపారేస్తు న్నారు? ఎంత ఇసుకను స్వాధీనం చేసుకుంటున్నారు? ప్రజలు లెక్క వేసుకుంటున్నారు. ఎవరూ కూడా లెక్క వేయకుండా వదలరు. శిశుపాలుని తప్పులను కృష్ణుడు లెక్కించినట్లు మీ తాలూకు తప్పులన్నింటినీ కూడా ప్రజలు కౌంట్ చేస్తున్నారు. కౌంట్ చేసి సకాలంలో సరైన చర్య తీసుకోవడానికి సిద్ధంగానే వుంటారు.

అధ్యక్షా, ఈ రోజు ఆర్థిక శాఖా మంత్రి గారికి రూ. లక్ష కోట్ల చెక్కును 296 మంది ఎమ్మెల్యేలు, 90 మంది ఎమ్మెల్సీలూ సంతకం చేసి ఇస్తున్నారు. రాష్ట్ర కోశాధికారి మీరు. ఈ డబ్బు చూసి మీ చుట్టూ తేనెటీగెలు ముసురుతాయి. " ధన మూలం ఇదం జగత్, " ఈ మొత్తం సంపదను అంతా లాక్కోవలనే ప్రయత్నం చేసేటువంటి ఉంటాయి. రాజకీయ నాయకులు, అధికారులు అందరూ కూడా ప్రభుత్వానికి ట్రస్టీలుగా వుండి కాపాడవలసిన బాధ్యత మీ మీద వుంది. చరిత్రలో మరచిపోలేనటువంటి ద్రోహాన్ని ఈ రాష్ట్రంలో ఈ ప్రభుత్వం చేస్తున్నది అనడంలో ఏ మాత్రం సందేహం లేదు. కేవలం మీరు, 70 నుంచి 100 మంది కోటీశ్వరులను మీరు రాష్ట్రంలో ఎన్నుకుని , వారిని సెలక్టు చేసి మీరు ఈ భూములను కొండలను వారికి ధారాదత్తం చేయడం ద్వారా వారు ఈ దేశంలో ఫస్ట్ టెన్ రిచెస్ట్ పర్సన్స్‌గా తయారయ్యేలా చేసే ప్రయత్నం మీరు చేశారని తెలియజేస్తున్నాను. ఈ సంపదను అంతటినీ కామన్ మాన్‌కు చెందేలా చేయాలని ముఖ్యమంత్రి గారు, మీరు , ఇంకా అందరూ అన్ని పార్టీల వారూ చెబుతున్నారు. కాని ఈ సంపద ఎవరి చేతుల్లోకి పోతున్నదీ ఈ రోజు. ఎవరో కొంత మంది చేతుల్లోకి పోతున్నది. రూ. లక్షల కోట్ల విలువైనటువంటి లక్షల ఎకరాల ప్రభుత్వ, ప్రైవేటు భూమిని ఈ 100 మంది కోటీశ్వరులకు ధారాదత్తం చేయడం గురించి మరొక సారి మీరు ఆలోచించుకోవాలని నేను తెలియజేస్తున్నాను. ఇంత చెప్పినా మీరు మీ ధోరణి మార్చుకోకుండా, మొండిగా చేస్తామని అంటే, ఇందులో మీకూ, మీ పెద్దలకూ కూడా వాటా వుందనే నానుడి నిజమని నమ్మాల్సిన పరిస్థితి వస్తుంది. కాబట్టి అలా జరుగకుండా దీని పై వెంటనే తగు విధంగా చర్యలు తీసుకోవాలి. అలాకాకుండా మీరు భూమిని కాపాడకపోతే మాత్రం , ఇందాక నేను అన్నటువంటి ఆ అపప్రథ మీకు శాశ్వతంగా మిగిలి పోయే పరిస్థితి వస్తుందని కూడా తెలియజేస్తున్నాను.

ప్రభుత్వ భూమి, ప్రైవేటు భూమి అని లేకుండా సుమారు 70 సెజ్‌లను ఇవ్వడం జరిగింది. ఇంకా సెజ్‌లు కావాలనే పరిస్థితి వస్తుంది. మరో సూచన కోస్టల్ కారిడార్ పేరుతో మొత్తం నెల్లూరు నుంచి *చివరి శ్రీకాకుళం వరకూ కూడా కోస్టల్ కారిడార్ పెట్టడానికి తలబెట్టడం జరిగింది. దానికి జీవో కూడా ఇష్యూ చేశారు. ముఖ్యంగా కాకినాడ నుం విశాఖ పట్నం వరకూ ఫస్ట్ ఫేజ్‌లో టేకప్ చేస్తున్న సెజ్‌లు లక్షా 30 వేల ఎకరాల పంట భూములను సేకరించబోతున్నారు. ఇది ఎంత దారుణమై న విషయమో ఒకసారి* తమరు ఆలోచన చేయండి. అసలు అక్కడున్నటువంటి ప్రొక్యూర్‌మెంట్ ఫుడ్ స్కేర్‌సిటీ చాలా ఎక్కువ

అయ్యే పరిస్థితి రావడం జరుగుతుంది. ఎట్టి పరిస్థితులలో కూడా దీనిని ఎక్వైర్ చేస్తే ప్రజలు భరించేటు వంటి పరిస్థితిలో లేరు.

మ. 12.00

టోటల్‌గా ఇప్పటికే మీరు సెజ్‌లో 17,800 ఎకరాలను ఎక్వైర్ చేస్తే, 9 వేల ఎకరాలను మీరు అమ్మివేయడం జరిగింది. అందులో ఈరోజుకీ కూడా 8,800 ఎకరాలు ఇవ్వడానికి అనుకూలంగా, ఇంకా ఖాళీగా ఉంది. అదిగాక పెట్రోకెమికల్స్‌కి ఇయర్ మార్క్ చేసిన 7500 ఎకరాలు కూడా ఉంది. ఇంత భూమి ఇంకా అలాట్‌మెంట్‌కి ఉంటుండగా, ఈ సెజ్‌ల పేరుతో మళ్లీ, ఈ కోస్టల్ కారిడార్ పేరుతో దీనిని తీసుకోవడం అనేది చాలా అన్యాయం.

అంతేకాదు, దీనివల్ల ఫుడ్ సెక్యూరిటీ పోయే పరిస్థితి ఏర్పడుతుంది. ఈ రాష్ట్రంలో పండించే వరి పంటలో 70 శాతం వరి ఈ తొమ్మిది జిల్లాలలో పండుతుంది. ఆ మొత్తం భూమి అంతటిని కైంకర్యం చేసి, ఎవరికో దారదత్తం చేసి, రైతులను వీధిన పడేస్తే, ఫుడ్ స్కేర్‌సిటీ వచ్చే పరిస్థితులు రావడం జరుగుతుంది.

ఇప్పటికే, ఈ ప్రపంచంలో 36 దేశాలు ఫుడ్ స్కేర్‌సిటీతో బాధపడుతున్నాయని, ప్రపంచ యు.ఎన్.ఓ చెప్పడం జరిగింది. అందులో ఆంధ్ర ప్రదేశ్ కూడా మరొకటిగా జాయిన్ అయ్యే పరిస్థితి రావడం అనేది జరుగుతుంది. అంతేకాదు, రేపు ఈ కోస్టల్ కారిడార్‌కి రాబోయే పరిశ్రమలు ఏవైతే ఉన్నాయే, ఆ పరిశ్రమలకి గోదావరి జలాలు, మీరు జలయజ్ఞంలో మేము రైతులను బాగు చేస్తాం, రైతులకు నీరిస్తాం అని అంటున్నారు. కాని ఈ రైతుల తాలుకు భూములన్నీ మీరు పరిశ్రమలకు కేటాయించేస్తున్నారు. ఇక రైతు భూమిని పండించుకోవడానికి వీలులేని పరిస్థితి తీసుకువస్తున్నారు.

అటువంటి పరిస్థితిలో ఇవ్వాళ్ల గోదావరి నుంచి ఈ పరిశ్రమలకి 1848 ఎం.ఎల్.డి వాటర్‌ని మీరు ఇవ్వడానికి నిర్ణయం తీసుకున్నారు. Pipe line for Godavari Riverకి 385 ఎం.ఎల్.డి వాటర్‌ని ఇవ్వడానికి నిర్ణయం చేసుకున్నారు. ఏదైనా లైఫ్ట్ మెయిన్ కెనాల్‌కి ఏలేరు రిజర్వాయర్ నుంచి 385 ఎం.ఎల్.డి వాటర్‌ని ఇవ్వడానికి నిర్ణయం చేశారు. సామర్లకోట కెనాల్ నుంచి 220 ఎం.ఎల్.డిని వాటర్‌ని ఇవ్వడానికి నిర్ణయం చేసుకోవడం జరిగింది. విశాఖపట్నంలో ఉన్న మన్సిపల్ కార్పోరేషన్‌కి వచ్చే వాటర్‌లో కూడా కొంత వాటర్ దీనికి కేటాయించడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇవన్నీ కూడా మీరు అల్‌రెడీ జి.వో ఇస్యూ చేశారు.

ఇటువంటి పరిస్థితులలో మీరు చూసినట్లయితే ఎక్కడికి పోతున్నాము మనం. ఈ వాటరంతా ఎక్కడికి పోతుందని మిమ్ములను అడుగుతున్నాను. ఈ భూములన్నింటిని కూడా తీసుకునే పరిస్థితి వస్తే, సాగునీటికోసమే కాదు, త్రాగునీటికి కూడా ఇబ్బందిపడే పరిస్థితి రావడం అనేది జరుగుతుంది. కాబట్టి, ఈ భారీ ప్రాతిపధిక పై చేసే కోస్టల్ కారిడార్ ప్రతిపాదనను, దయచేసి విరమించుకోవలసినదిగా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దీనివల్ల ఎంత నష్టం వస్తుందన్నది దయచేసి మరోసారి పునరాలోచన చేయండి. రైతుల సంక్షేమం కోసం మీరు ఆలోచన చేయండని మీ అందరికీ నేను తెలియపరుస్తున్నాను.

అదే విధంగా, ప్రభుత్వంలో భాగస్వాములు ఐ.ఏ.యస్, ఐ.పి.యస్, ఐ.యఫ్.యస్ అధికారులు. వీరిలో కూడా కొంతమంది అవినీతికి పాల్పడినటువంటి విషయాన్ని మీ దృష్టికి తీసుకురావడం జరుగుతున్నది. గతములో కొంతమంది ఐ.ఏ.యస్ అధికారులు అవినీతికి పాల్పడ్డారు, ఏ.సి.బీకి తాలూకు రిపోర్ట్స్ అన్నీ కూడా మీ ప్రభుత్వం దగ్గర ఉన్నాయి. వాళ్ల మీద ప్రాసిక్యూషన్ ఎందుకు చార్జ్ చేయడం లేదు, ఎందుకు యాక్సెప్ట్ చేయడం లేదని, రాజశేఖర్ రెడ్డిగారు ప్రతిపక్ష నాయకులుగా ఆనాడు చంద్రబాబు నాయుడు గారిని, శాసనసభలో అనేక సార్లు నిలబెట్టిన సన్నివేశాలను మీ అందరికీ మరోసారి జ్ఞాపకం చేస్తున్నాను. ఇప్పుడు ఏమైనవండీ ఆ మాటలన్నీ.

హైకోర్టు వారు ఎవరిమీద అవినీతి ఆరోపణలున్నాయే లిస్ట్ ఇవ్వండని చెపితే, ఆ లిస్ట్‌ని మీరు ఇవ్వలేని పరిస్థితిలో మీరు ఎందుకున్నారు? ఎందుకు వాళ్లను షీల్డ్‌చేసే పరిస్థితిలో మీరున్నారో అర్థంకావడంలేదు. ఆ ఇచ్చిన పేర్లలో ఉన్న కొంతమంది అధికారులు, అయ్యే మా మీద చార్జ్‌లే లేవు, కంప్లెయింట్స్‌లేవు, అటువంటి పరిస్థితులలో మా పేర్లు ఏరకంగా ఇచ్చారని, ఛీఫ్ సెక్రటరీని అడిగే పరిస్థితిలో కొంతమంది ఐ.ఏ.యస్ ఆఫీసర్స్ ఉన్నారు. ఇవన్నీ కూడా మీరు రెవ్యూ చేయాల్సిన అవసరం వుంది. నిజమైన అవినీతిపరులు ప్రక్కకుతప్పుకొని, అవినీతికి పాల్పడని అధికార్లను లిస్ట్‌లో చేర్పించి, హైకోర్టుకిచ్చే పరిస్థితులు ఇవ్వాళ్ల రావడం అనేది జరుగుతుంది.

అంతేకాదు, ఇటీవలే అనేక మంది ఐ.ఏ.యస్, ఐ.ఎఫ్.యస్ అధికారులు కూడా విదేశీ యాత్రలకు వెళ్లుతున్నారు. ఈ విదేశీ యాత్రలకు కోసం వాళ్లు పెట్టే ఖర్చంతా ఎవరు భరిస్తున్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం భరించడం లేదు. ఈ రాష్ట్ర ప్రభుత్వం భరించేది కొంతమందికే. మీ దగ్గర లెక్కలుంటే దయచేసి మాకు చెప్పండి. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎంతమంది ఐ.ఏ.యస్ అధికారులను విదేశాలకు పంపించారు, వారు విదేశాలకు వెళ్లి వాళ్లు సాధించింది ఏమిటి? వాళ్లు స్టడీ చేసి, సమర్పించిన రిపోర్ట్స్ ఏమిటి? మీరు ఆ రిపోర్ట్స్ అన్నీ సభముందు పెడతారా? మిగిలిన వారు ఎవరి ఖర్చుతో విదేశాలకు వెళ్లారు? జలయజ్ఞం అవనీయండి, ఈ భూముల కేటాయింపులు అవనీవ్వండి, ఖనిజాల కేటాయింపులు అవనీవ్వండి. ఎవరైతే కాంట్రక్టర్స్ ఉన్నారో, ఆ కాంట్రక్టర్స్ డబ్బు భరించి, ఈ ఐ.ఏ.యస్ అధికారులను విదేశాలకు పంపించారనేది చాలా స్పష్టంగా తెలుస్తుంది. దానిని మీరు ఎప్పుడైనా పరిశీలన చేశారా? కాంట్రాక్టర్ దయాదాక్షిణ్యాలతోనో ఐ.ఏ.యస్ అధికారలు విదేశాలకు వెళ్లినట్లయితే, వాళ్లు తిరిగి వచ్చిన తరువాత, ఈ కాంట్రక్టర్ల ఫైల్స్‌ని వారి ముందు పెట్టి, వారు చూడక్కరలేకుండా సంతకాలు పెట్టించే విధానానికి, ఫోర్స్‌బుల్‌గా వారిని డ్రైవ్ చేస్తున్నారని మీకందరికీ తెలియపరుస్తున్నాను.

మీకు ఇంట్రస్ట్ ఉంటే, విదేశాలలో స్టడీచేయాలనుకుంటే, ప్రభుత్వమే దయచేసి వాళ్లందరినీ పంపించండి. అంతేగాని, కాంట్రాక్టర్ దయాదాక్షిణ్యాల మీద ఐ.ఏ.యస్, ఐ.పి.యస్, ఐ.యఫ్.యస్ అధికారులు ఆధారపడి విదేశీ యాత్రలు చేసే విధానాన్ని అరికట్టవలసినదిగా ఈ ప్రభుత్వాన్ని తమద్వారా విజ్ఞప్తిచేస్తున్నాము. ఒక ఉద్యోగస్తునికి ఒక్క ఇంక్రిమెంట్ ఇవ్వాలంటే 35 క్వరీలు వేసే అధికారులు, ఇవాళ్ల ఈ కాంట్రక్టర్స్‌కి తొత్తుగా మారిపోయే విధానాన్ని అరికట్టాల్సిందిగా మరొకసారి మీకు తెలియపరుస్తున్నాను.

ఇవాళ్ల మీకు 30 మంది ఎం.పిలున్నారు, మరియు రాజ్యసభా సభ్యులున్నారు. అందులో ఎనమండుగురు కేంద్రమంత్రులున్నారు, మరి వీరందరూ కేంద్రంలో ఏమి సాధిస్తున్నారు. ఈ రాష్ట్రానికి రైల్వే

డిపార్ట్‌మెంట్‌లో నాలుగు సంవత్సరాల నుంచి అన్యాయం జరుగుతుందని కేంద్రమంత్రులే అంటూవుంటే, ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి. అందుచేత, దీనిని గురించి మీరు ఆలోచన చేయాల్సిన అవసరం వుంది.

తెలుగుని ప్రాచీన భాషగా డిక్లర్ చేసే అవకాశం ఈనాటికి కూడా మనకి రాలేదు. తెలుంగా నీకు ధీర్ఘాయిరస్తు, తెలుంగా నీకు బ్రంహ్మాయి రస్తు, అలౌకికాకార ఆంధ్ర సాహితీ దేవతా నీకు నమస్కారమమ్మా అన్నాడు మహాకవి శ్రీనాధుడు. తంజావూరు నాయికరాజులు రంగనాధ రాయిలు, తెలుగును రాజ భాషగా ఏనాడో నిర్నయించడం జరిగింది.

కర్నాటకలో కర్నాటక భాషని ప్రాచీన భాషగా నిర్నయిండానికి వాళ్లు పావులుకదుపుతున్నారు. తమిళనాడులో వాళ్లు ఇప్పటికే తమిళ భాషను ప్రాచీన భాషగా గుర్తింపు తెచ్చుకోవడం జరిగింది. రాజకీయ వత్తిడులవల్లే వాళ్లు చేసుకోవడం జరిగింది. రేపు రాబోయే ఎలక్షన్స్‌ని దృష్టిలో పెట్టుకొని, కర్మాటక వారు కూడా కర్నాటక భాషని ప్రాచీన భాషగా డిక్లర్‌చేయడానికి పావులు కదుపుతున్నారు. మీరు దీని మీద దృష్టి పెట్టి, ఈ ప్రభుత్వం, రాజశేఖర్ రెడ్డిగారు కాస్త దృష్టి పెట్టినట్లయితే, తప్పకుండా సాధించగలరు. కాబట్టి, ఇది తెలుగువారందరికీ కూడా గర్వకారణమైన విషయం, దీనిని సాధించాల్సిన అవసరం వుంది. దేశభాషలందు తెలుగు లెస్స అని కన్నడ రాజ్యాధినేత శ్రీకృష్ణదేవరాయలే అన్నారు. అటువంటి తెలుగుని, ప్రాచీన భాషగా నిర్నయం చేయడానికి తగిన చర్యలు తీసుకోవలసినదిగా మిమ్ములను కోరుతున్నాము.

ఇంతమంది పెద్ద అధికారులున్నారు, చిన్న అధికారుల గురించి కూడా మీరు చర్యలు తీసుకున్నారు, మీరు జి.వో ఇచ్చారు. ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఇళ్ల పట్టాలిస్తామని మీరు చెప్పడం జరిగింది. కాని ఇంతవరకు ఎంతమందికి ఇచ్చారు. మాకు తెలిసిన సమాచారం ప్రకారంగా, శ్రీకాకుళం, నెల్లూరు, కడప, చిత్తూరు నాలుగు జిల్లాలలో మాత్రమే, ఈ హౌస్ సైట్స్ ఇవ్వడం జరిగిందని మాకు తెలిసింది. 164 ఎకరాలు మాత్రమే మీరు ఇచ్చినట్లుగా మాకువచ్చిన ఇన్ఫర్‌మేషన్ ప్రకారంగా వుంది.

ముఖ్యంగా విశాఖపట్నంలో చూసినట్లయితే వాళ్లు, ఒక ధరఖాస్తు చేయడం అనేది జరిగింది. అక్కడున్న వాళ్లు, సుమారు రెండు సార్లు ధరఖాస్తు చేసుకున్నారు. అక్కడ 50 ఎకరాల కొండపోరంబోకు స్థలాన్ని, గిడిజాల అనే విలేజ్‌లో, ఆనంద పురం మండలంలో, వారు ఐడెంటిఫై చేసుకున్నారు. దానిని ఇప్పటికికూడా పెండిగ్‌లో పెట్టిన పరిస్థితిలో ఉంది. సుమారుగా 500 నుండి 600 మందికి పనికివచ్చే సైట్‌ని గుర్తించడం జరిగింది. మీరు ఇచ్చిన జి.వోని మీరు గౌరవించి, వాళ్లకి క్లియర్ చేసినట్లయితే, వాళ్లు కూడా ఇళ్లు, పట్టాలు పొందే అవకాశం వుంది. ఇవ్వాళ పరిస్థితులు ఏరకంగా ఉన్నాయంటే, మొత్తం భూములన్నీ అమ్మేసే పరిస్థితులు రావడం వల్ల, సాధారణ ప్రజలు ఇళ్ల స్థలాలు కొనుక్కోవడం చాలా కష్టమైపోయే పరిస్థితి వుంది.

మ.12.10

గతంలో అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు ఉండేవి. అవి మొత్తం ప్రజలకు ఒక లే అవుట్ చేసి అపార్ట్‌మెంట్స్ నిర్మించి, లాటరీ వేసి అప్లికేషన్స్ కాల్‌ఫర్ చేసి వారికి కాస్ట్ ప్రైస్‌కి ఇచ్చేవారు. ఈ రోజు అర్బన్ డెవలప్‌మెంట్ వారి తాలుకు అసలు స్వరూపాన్ని పూర్తిగా వదిలేసి ప్రభుత్వ భూములను వేలం వేసే

కార్యక్రమంలో నిమజ్ఞమైపోయారే తప్ప ప్రజలకు సేవ చేసే విధానం పూర్తిగా మరచిపోవడం జరిగింది. కాబట్టి అర్బన్ డెవలప్‌మెంట్ అథరిటీస్ అన్నింటిని కూడా తమ ధర్మాన్ని నిర్వర్తించేలా చర్యలు తీసుకోండి. సామాన్య మధ్య తరగతి వారికి కూడా ఇళ్ల స్థలాలు, అపార్ట్‌మెంట్స్ వారు కొనుగోలుచేసే విధంగా కాస్ట్‌ప్రైస్‌కి అందించేట్లు మళ్లీ పాత ప్రొవిజన్స్ మధ్యలో వదిలేశారో ఆ ప్రొవిజన్స్ అన్నీ కూడా మళ్లీ కొనసాగించాలని మంత్రి గార్ని కోరుతున్నాను.

అంతేకాకుండా, నిత్యవసరవస్థువుల ధరలు కంట్రోల్ తప్పిపోయాయి. నిన్ననే గిరిజనులు శాసన మండలి సభ్యుల దగ్గర చెప్పడం జరిగింది. గిరిజనుల నుండి కొనుగోలు చేసిన చింతపండు లాంటి వస్తువులు కూడా ప్రభుత్వ రం గ సంస్థనే వ్యాపారం చేసి, డబుల్ ది రేట్‌కి ప్రజలకు అమ్మే పరిస్థితి వస్తే మరి ప్రజలేమైపోవాలి? కనీసం గిరిజనులకైనా లాభం ఉండాలి. లేదంటే కొనుగోలుదారుడికైనా లాభం ఉండాలి. ఇద్దరికి లాభం లేకుండా ప్రభుత్వం వ్యాపారం చేసే పరిస్థితి రావడం జరుగుతోందంటే, దాన్ని కూడా మీరు కంట్రోల్ చేయాల్సిన పరిస్థితి ఎంతైనా ఉందని నేను కోరుతున్నాను.

అంతేకాకుండా, ఉపాధి హామీ పథకం కానీయండీ, ఇందిరమ్మ పథకం కానీయండి అర్హులైన వారందరికి అందే పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదు. వీటన్నిటిని కూడా ఏ.టి.ఎమ్. కార్డుల్లా కాంగ్రెస్ వారు ఉపయోగించుకొంటున్నారు తప్ప పేద ప్రజలకు అందించే పరిస్థితి ఎక్కడా కనిపించడంలేదు. రాజశేఖరరెడ్డి గారు అనాడు పాదయాత్ర చేసేప్పుడు ఏ ఏ పిటీషనర్స్ అయితే సహాయం కోరారో ఆ పేపర్ కటింగ్స్ అన్నింటిని నేడు పత్రికల్లో చూపిస్తున్నారు. వారందరికి నేటికి కూడా సహాయం అందని పరిస్థితి ఉంటే, మీ యంత్రాంగం ఏ రకంగా పనిచేస్తోందని నేను ప్రశ్నిస్తున్నాను. మేము ఇంత డబ్బు ఖర్చు చేస్తున్నామని మీరంటున్నారే తప్ప ఆ నిధులన్ని దుర్వినియోగమౌతున్నట్లు మీరు గమనిస్తున్నారా అని అడుగుతున్నాను. ముఖ్యమంత్రి గారు ఎక్కడైనా అవినీతి అక్రమాలు జరిగితే పట్టుకొంటామని చెపుతున్నా, కానీ పట్టుకొన్న దాఖలాలు లేవు. పిటీషన్స్‌పై యాక్షన్స్ తీసుకొన్న పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదు. కాబట్టి, వీటన్నిటిని మీరు తప్పకుండా టేకప్ చేయాలి. నిన్న 'కాగ్' రిపోర్టు ఇవ్వడం జరిగింది. మరి కాగ్ గతంలో తీసుకొన్న అంశాలను నేను మెన్షన్ చేయడం లేదు. నేడు కూడా సమారుగా ఏ.పి.ఐ.ఐ.సి వారు రూ. 308 కోట్లు ఈ రాష్ట్రానికి నష్టం వచ్చేలా ప్రవర్తించారు. భూముల అమ్మకాల్లో ఈ రాష్ట్రానికి నష్టం వచ్చిందని చాలా స్పష్టంగా చెప్పింది. విశాఖపట్టణం భూముల అమ్మకాల్లో కూడా అనేక రకాల అక్రమాలు జరిగినట్లు వారు చెప్పడం జరిగింది. హైదరాబాద్‌లో ఉండే భూముల్లో 250 ఎకరాల్లో అక్రమాలు జరిగినట్లు చెప్పడం జరిగింది. అలాగే గనుల్లో అనేక రకాలైన అక్రమాలు జరిగాయి. రూ.124కోట్లు ఒక దాంట్లో నష్టం వచ్చింది. రూ.52 కోట్లు మరో దాంట్లో నష్టం వచ్చినట్లు చెప్పడం జరిగింది. అంతే కాకుండా ప్రకాశం జిల్లాలో ప్రభుత్వ పశు సంరక్షణకి సంబంధించిన 266 ఎకరాల్లో రూ.124 కోట్లు నష్టం వచ్చినట్లు చెప్పడం జరిగింది. గాలి జనార్ధనరెడ్డి ఐదు కోట్ల రూపాయలు రోజుకు సంపాదిస్తున్నట్లు మేము ఆనాడు చెప్పడం జరిగింది. అది ఒక్క మైన్స్‌లోనే ఆయన సంపాధించడం జరిగింది. దాన్ని అరికట్టి, రాష్ట్ర సంపద రాష్ట్రానికే ఉన్నట్లైతే, రాష్ట్రానికి ఎంతో ప్రయోజనకారిగా ఉండేదని మేము చెప్పడం జరిగింది. ఈ రోజు కర్నాటకలో కాంగ్రెస్ పార్టీని ఓడించుటకు ఆయన ప్రయత్నిస్తున్నట్లు మీ కాంగ్రెస్ నాయకులు కేంద్రానికి ఫిర్యాదు చేస్తున్నారు. మనం ఇచ్చిన డబ్బుతోనే మనలను ఓడిస్తున్నట్లు మీరు ఫిర్యాదు చేసినట్లు ఈ రోజు పేపర్‌లో రావడం జరిగింది. ఏదేమైనా సరే unwanted persons కి ఈ రకమైన వెల్త్‌ని అక్యుమిలేట్ చేసే విధానం మంచిది కాదని వెల్త్‌ని ఈ రాష్ట్రంలో

ఉన్నటువంటి గనులు కానీ, భూములు కానీ ఈ రాష్ట్ర ప్రజలకు అందేట్లు చర్యలు తీసుకోవాలే తప్ప ఎవరికో పంచడానికి వీల్లేదు.

అదే విధంగా జలయజ్ఞం లో డ్యామేజస్ జరుగుతున్నాయి. అక్కడ డ్యామేజస్ ఎందుకు జరుగుతున్నాయో ప్రక్కన పెట్టండి. అక్కడ డ్యామేజస్ ఎందుకు జరుగుతున్నాయంటే ఇంత డబ్బు సంపాదించుకొని, ఎస్టిమేషన్ రేట్ల కంటే, రెండు, మూడు రెట్లు పెంచి ఇచ్చినా సరే కాంట్రాక్టర్సు క్వాలిటీ వర్క్‌ని ఎందుకు అందివ్వడం లేదు. కాంట్రాక్టర్స్, క్వాలిటీ వర్క్ అందించలేనప్పుడు ఈ ప్రభుత్వం వారిపై ఎందుకు చర్యలు తీసుకోకుండా నిస్సహాయంగా ఉండిపోతోందని ప్రశ్నిస్తున్నాను. పంజాగుట్ట ఫ్లై ఓవర్ ఈ మధ్యనే కూలి పోయింది. దీనిపై రిపోర్ట్ సబ్మిట్ చేశారు. ఎంత మంది ఈ దుర్ఘటలో చనిపోయారు. మీరు ఏ విధమైన క్రిమినల్ చర్యలు మీరు తీసుకొన్నారు. కాంట్రాక్టర్‌పై క్రిమినల్ చర్యలు తీసుకోవాల్సిన పని ఉంది. మీరు ఏ రకమైన క్రిమినల్ చర్యలు చేపట్టలేదన్న విషయం మీకందరకూ తెలుసు. అందువల్ల action should be initiated. ఏదైనా ఇటువంటి డ్యామేజస్ జరిగితే, ప్రభుత్వ సంపద దుర్వినియోగమయ్యే పరిస్థితుల్లో మీరు వారిపై చర్యలు తీసుకోవాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదేవిధంగా రైతులకు కావాల్సిన మద్దతు ధర ఇవ్వడంలో తగిన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలి. ఐదు వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది. 2600 మంది రైతులు కరెంటు షాక్ లకు, పాము కాట్లకు బలైపోవడం జరిగింది. రెండు లక్షల 'రైతు మిత్ర' గ్రూప్స్ నిర్వీర్యమైపోయాయి. వీటన్నిటి విషయంలో మీరు మరో మారు ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. కేవలం మద్దతు ధర అన్ని పంటలకు ఉత్పత్తులకు ఖచ్చితంగా ఇస్తేనే తప్ప రైతు నిలబడే పరిస్థితి లేదు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రాయితీ రుణాల రద్దు మన రాష్ట్రంలో ఉండె రైతులందరికి ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదు. కాబట్టి దాన్ని కూడా ఈ నియమ నిబంధనలకు అనుసంధానంగా వెళ్లాలంటే మాత్రం రైతులందరు లబ్ది పొందరు. ఇందులో కేవలం 20 నుండి 25 శాతం మాత్రమే లబ్ది పొందే అవకాశం ఉంటుంది. ఈ విషయంలో ప్రభుత్వం మరోమారు ఆలోచన చేయాలి. ఈ అంశాలు మీ దృష్టికి కూడా వచ్చాయి కబట్టి దానిపై మరొక్కసారి ఈ రైతులందరికి కండేషన్స్ లేకుండా ఋణాలు మాఫీ చేయాలి. ఋణాలు మాఫీ చేసిన తరువాత మద్దతు ధరలను వ్యవసాయోత్పత్తులన్నింటికి ఇవ్వాలని మీకు తెలియపరుస్తూ, ఈ రాష్ట్ర ప్రభుత్వం అనేటటువంటిది ప్రజల తాలుకా ట్రస్టీ కాబట్టి ప్రజల సంపద దుర్వినియోగం కాకుండా చూడాలి. బడ్జెట్‌లో కేటాయించిన డబ్బు దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపైనా, మంత్రి గారిపై ఉంది. ఈ బడ్జెటులో జీత భత్యాలకు సంబంధించిన 30% మాత్రమే సద్వినియోగమై మిగిలిన 70% దుర్వినియోగమయ్యే పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. అలా కానీయకుండా ఈ రాష్ట్రాన్ని ప్రొటెక్ట్ చేసి ఈ రాష్ట్ర సంపదను కాపాడి నిధుల దుర్వినియోగం జరుగకుండా చూడాల్సిందిగా ఈ ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కందుల లక్ష్మీదుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, ద్రవ్య వినియోగ బిల్ పై మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. డాక్టర్ కె. రోశయ్య గార్ని సభ తరపున అభినందిస్తూ, నేడు వరుసగా నాలుగు సంవత్సరాలు కూడా ఏ విధమైనటువంటి ఆర్థిక క్రమశిక్షణ లోపించకుండా మంచి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టినందుకు ముఖ్యంగా మిగులు బడ్జెట్‌ను ప్రవేశ పెట్టినందుకు 1994 నుండి2004 వరకు ఉన్నటువంటి రెవెన్యూ లోటును క్రమ క్రమంగా సరిదిద్దుకొంటూ, ఈ రోజు మిగులు బడ్జెట్‌తో రాష్ట్ర ప్రజల ముందుకు వచ్చినందుకు ఆయనకు మరో మారు ప్రత్యేకమైన అభినందనలు మనందరి ద్వారా

తెలియజేస్తున్నాను. ఈ ద్రవ్య వినియోగ బిల్, పూర్తి స్థాయిలో, ఆర్థిక క్రమశిక్షణతో నిర్వర్తించబడిన ఈ బడ్జెట్‌ను మనందరం ఆమోదించాల్సిన అవసరం ఉంద న్న మాటను మనవి చేస్తున్నాను. పెద్దలు దాడి వీరభద్రరావు గారు మాట్లాడుతూ, ద్రవ్య వినియోగ బిల్ అమలోకి వచ్చి, ఏప్రియల్ ఒకటి తరువాత అనేక రకాలైన వరాలు ఇవ్వబడతాయనే మాటను వారు ప్రవచించారు. 2004 సంవత్సరంలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి వరాలు ఇచ్చారు. ఖచ్చితంగా అవి పేదల కోసం, మహిళల కోసం, బడుగు, బలహీన వర్గాల కోసమే ఈ వరాలు ఇవ్వడం జరిగింది. వరాలుగా ఇవ్వడమే కాక వాటిని అమలు చేయడం జరిగింది. భవిష్యత్తులో కూడా ఇదే పరంపర కొనసాగబడుతుందనే మాటను రోశయ్య గారు ఈ బడ్జెట్ ద్వారా తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యం గురించి దాడి వీరభద్రరావు గారు ప్రస్తావించారు. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత తెలుగుదేశం పార్టీకి లేనే లేదని నేను తెలియజేస్తున్నాను. ఆనాడు ఎన్.టి. రామారావుగార్ని అప్రజాస్వామికంగా గద్దె దింపి, పైశాచికంగా ప్రవర్తించి, చెప్పులు విసిరి, కొట్టి, చేసిన ఆ పార్టీకి నేడు కాంగ్రెస్ పార్టీ గురించి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత లేదని నేను తెలియజేస్తున్నాను.

భూముల అమ్మకంపై కూడా దాడి వీరభద్రరావు గారు మాట్లాడారు. భూముల అమ్మకంలో ఏలేరు కుంభకోణం ఏ విధంగా జరిగిందో అందరికి తెలుసు. ఒక్కో ఎకరం కోటి రూపాయల విలువ చేసే భూములను కేవలం రూ.50 వేలకే ఐ.ఎమ్.జి. సంస్థకు అమ్మిన ఘనత ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వానిదే అన్న మాట నేను తెలియజేస్తున్నాను.

మ .12.20

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, నేను మిత్రులు దుర్గేష్‌ను కోరేది కూడా, ఇవన్ని కూడా మామూలుగా ఎప్పుడైనా మాట్లాడుకోవచ్చు. ఈ సందర్భాన్ని దృష్టిలో పెట్టుకుని ఇష్యూస్ ఏమైనా మాట్లాడండి. పొలిటికల్‌గా ఈ డెవెలప్‌మెంట్స్‌ను గురించి మాట్లాడాలంటే ఈ సమయం చాలదు, ఈ వేదిక కూడా చాలదు. ఎన్నో వున్నాయి. వాళ్లు బయట మాట్లాడుతుంటారు. మనం మాట్లాడుతూ వుంటాం . ఇక్కడ మనం చేస్తున్నటువంటి కార్యక్రమాలు మామూలుగా ఈ అప్రాప్రియేషన్ ఎందుకు అడుగుతున్నాం, దీనిలో వున్నటువంటి వాటికి పరిమితంగా మాట్లాడితే బాగుంటుంది. ఇది సలహా మాత్రమే. రికార్డ్ నుంచి తీసివేయాలి. రికార్డ్ నుండి తీసివేయవలసి వస్తే, నీ సన్నాయి వాయిద్యం తీసివేయాలి ముందు. యాదగిరి గారు.

(అంతరాయం)

అధ్యక్షా, నేను వారిని......

(అంతరాయం)

నామాట వినండి. మీరు కూర్చోండి. మీ ప్రక్కనే కూర్చుంటారు యాదగిరి . ఎవరు మాట్లాడుతున్నా తూ,తూ,తూ సన్నాయి వాయిస్తాడు. (నవ్వులు, చప్పట్లు) ఇది పద్ధతేనా, పద్ధతేనా ఇది, చెప్పండి. ఎందుకు చెప్పరు.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: దుర్గేష్ , confine to subject,

(అంతరాయం)

శ్రీ కందుల లక్ష్మి దుర్గేష్ ప్రసాద్: అధ్యక్షా, ఇప్పుడు భూముల కుంబకోణం విషయం, ఒక సారి నేను మనవి చేయదలచు కున్నాను. ఒక విషయం మాట్లాడేటప్పుడు దాని పూర్వాపరాల గురించి మాట్లాడవలసినటువంటి అవసరం వుంటుంది. ముఖ్యంగా ఎవరైతే, పెద్దలు, ప్రతి పక్ష నాయకులు వున్నారో వారు ద్రవ్య వినియోగ బిల్లును ఏ రకంగా ఆమోదించాలి అనేటటువంటి మాట మినహా మిగితా అన్ని విషయాలు మాట్లాడారు. ఆ విషయాలు అలా మాట్లాడి, అలా వుంటే, అవి అట్లాగే వుంటాయి కనుక వాటి గురించి కొంత వివరణ ఇవ్వవలసినటువంటి అవసరం కూడా వుంది. భూములు అమ్ముకోవడానికి ఆనాడు తొమ్మిది సంవత్సరాల కాలంలో చంద్రబాబు నాయుడు గారు శ్రీకారం చుట్టారు. ఆ రోజు కోర్టులు చెప్పాయి. ఏలేరు కుంభకోణం గురించి కాని, ఐయంజి భూముల అమ్మకం గురించి కాని, వీటి గురించి ఎన్ని ఆరోపణలు వచ్చినప్పటికి కూడా, ఎన్ని అభిశంసనలు వచ్చినప్పటికి కూడా, సాక్షాత్తు కోర్టే అక్షింతలు వేసినప్పటికి కూడా కనీసం దాని మీద విచారణ చేయటానికి గాని, ఒక కమీషన్ వేయటానికి గాని ఏనాడు సాహసించనటువంటి తెలుగు దేశం పార్టీకి ఇవాళ భూముల అమ్మకం, పేద ప్రజల కోసం పని చేస్తున్నటువంటి ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించేటటువంటి నైతిక హక్కు లేనే లేదనేటటువంటిని చెప్పడానికేనని నేను ఈ విషయం మనవి చేస్తున్నాను. దాంతో పాటు ఇవాళ ఎన్ని కమీషన్లు గాని, విచారణలు గాని కేవలం కాంగ్రేసు ప్రభుత్వం మాత్రమే వేయగల్గింది.

(అంతరాయం)

అధ్యక్షా, వారు ఎన్ని మాట్లాడినప్పటికి కూడా ఖచ్చితంగా ప్రతి ఒక్క దానికి ఒక సమాధానం వుంది. ఇవాళ రాష్ట్ర ప్రజలు మొత్తం కూడా, మొత్తం ఆనాటి ప్రభుత్వానికి, ఈనాటి ప్రభుత్వానికి ఉన్నటువంటి వ్యత్యాసాన్ని ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ పరిశీలిస్తున్నారు. ప్రజలందరికి వాస్తవాలు తెలుసు. నేను ఒక్కటే మనవి చేయదలచుకున్నాను. ఇవాళ అకాల వర్షాలు వచ్చాయంటే ఆ వర్షానికి సంబంధించినటువంటి విషయాల మీద పూర్తి స్థాయిలో ఒక ప్రత్యేకమైన కార్యక్రమాన్ని చేపట్టడమే కాకుండా గతంలో ఏనాడు లేని విధంగా డిజాస్టర్ మేనేజ్మెంట్, ఆరోజుల్లో కేవలం తుఫాన్లు వస్తే , నాలుగు దుప్పట్లు పంచిపెట్టడం మాత్రమే చేసేవాళ్లు. ఇవాళ అలా కాకుండా సమగ్రమైనటువంటి ఒక డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్లాన్‌ను తయారు చేసినటువంటి ఘనత కేవలం కాంగ్రేసు ప్రభుత్వానిదేననేటటువంటి మాటను నేను మనవి చేస్తున్నాను. (చప్పట్లు). ఆ రకంగా డిజాస్టర్స్ వచ్చినప్పుడు ఏ రకంగా స్పందించాలనేటటువంటి కార్యక్రమాన్ని ఒక ప్రక్కన చేపడుతూ, మరొక ప్రక్క మెట్ట ప్రాంతాలలో, లేకపోతే ఎప్పుడూ వర్షపు జోన్ల వారికి ఈ వర్షాల వల్ల గొప్ప ఉపయోగం జరిగిందని, అదే విధంగా జలాశయాలు నిండటం వలన విద్యుత్‌ను నిరాటంకంగా మనం ముందుకు తీసుకువెళ్లగలుగుతామనేటటువంటి మాట తోటి ముఖ్యమంత్రి గారు ఒక మాటగా చెబితే దాన్ని ఇన్ని రకాలుగా పెడార్థాలు తీయడం అనేటటువంటిది సమంజసం కాదనేటటువంటి మాటను నేను మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ఫుడ్ సెక్యూరిటి గురించి మాట్లాడారు వారు. ఇవాళ ఈ రాష్ట్రంలో ఫుడ్ సెక్యూరిటి ఏదైనా వుందంటే, ఆహార భద్రత గురించి మాట్లాడేటటువంటి హక్కు కేవలం డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి గారికి మాత్రమే వుందనేటటువంటి మాటను మనవి చేస్తున్నాను. అధికారం లోకి రాగానే ఖచ్చితంగా ఇది రైతుల ప్రభుత్వం, వ్యవసాయం కోసమే ఈ ప్రభుత్వం వుంది. నూటికి నూరు శాతం పేద రైతును బాగు చేయడానికే ఈ ప్రభుత్వం వుందనేటటువంటి మాట తోటి ఉచిత విద్యుత్ ఇవ్వడమే కాకుండా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించడానికి అదే విధంగా ఎవరైతే దాహార్తితో బాధపడుతున్నారో వారికి త్రాగు నీరు అందించడానికి అనేక ప్రాజక్టులు చేపట్టి తద్వారా ఆహార భద్రతను కల్పించడానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నటువంటి ఏకైక ప్రభుత్వం డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి గారి నేతృత్వంలోని కాంగ్రేసు ప్రభుత్వమనేటటువంటి మాటను తమద్వారా మనవి చేస్తున్నాను. ఆరోజు వారు ఏమి చేశారు. వ్యవసాయం

దండగా అన్నారు. వ్యవసాయానికి ఏ రకమైనటువంటి చేయూతను ఇవ్వలేదు. కనీసం మంచి పంటలు పండించడానికి అవసరమైనటువంటి వాతావరణాన్ని క్రియేట్ చేయకపోగా, పైగా రొయ్యల సాగును విచక్షణారహితంగా అన్ని పంట, పంటలు పండేటటువంటి భూముల్లో రొయ్యల సాగును చేయడానికి వారు అవకాశం కల్పించారు. అలాంటి పరిస్థితుల్లో ఇవాళ నేను మనవి చేస్తూ వున్నాను. ఇది కేవలం ఆహార భద్రతనుకల్పించేటటువంటి ప్రభుత్వమనే మాటను మీకు మనవి చేస్తూ, దాని కోసమే ఇవాళ ప్రాజెక్టులన్ని. ఇందాక మిత్రులు చెప్పారు.

(అంతరాయం)

అధ్యక్షా, అదే విధంగా ఈ రాష్ట్రంలో ఒక విషయాన్ని మాత్రమే నేను మనవి చేయదలచుకున్నాను. ఒక చక్కటి వాతావరణం మనకు ఎప్పుడైనా సరే ఒక రాజ్యాన్ని నడిపించేటటువంటి ఒక అధినేత, ఆయనకు ఆలోచనలు బట్టి మాత్రమే. ఆ రాష్ట్రంలో సస్యశ్యామలం వుండాలి. దుర్భిక్షం ఉండాలనేటటువంటిది నిరూపించబడుతుంది. మనం చూసుకున్నట్లయితే ఒక సారి రాజశేఖరరెడ్డి గారు అధికారంలోకి రాగానే ఆయన నోటి వెంట వచ్చినటువంటి మాటలు రైతు, పేద ప్రజలు, మహిళల అభివృద్ధి, ఇవే మాటలు తప్పితే, ఏనాడు హైటెక్ కోట్లకి ఆయన పోలేదు. ఆరోజు ప్రభుత్వం ఎప్పుడూ కూడా హైటెక్ మాటలే మాట్లాడింది తప్పితే, సామాన్య పేద ప్రజానీకానికి అవసరమైనటువంటి ఒక కార్యక్రమాన్ని కూడా చేపట్టిన దాఖలాలు లేవు. అందుకే వారు ఆరోజు away from the common man అయ్యారు. ఇవాళ రాజశేఖరరెడ్డిగారు పేద ప్రజలకు అతి సన్నిహితంగా వుండేటటువంటి అనేక కార్యక్రమాలు, రేపు ఏప్రెల్ 7 వతారీఖు నుంచి రెండు రూపాయలకు కిలో బియ్యాన్ని ప్రవేశపెట్టడం ద్వారా, ఆహార భద్రత అని ఏదైతే అన్నారో మీరు దాన్ని పూర్తిగా ఇవ్వటానికి కూడా వారు సిద్ధంగా వున్నారు. అదే విధంగా వృద్ధులకు పించెన్లు ఇవ్వడం గాని, వితంతువులకు పించెన్లు ఇవ్వటం కాని, ఎవరైతే పేద వాడు తనకు అనారోగ్యం వస్తే, పెద్ద అనారోగ్యం వస్తే, తను చనిపోవడం తప్పితే గత్యంతరం లేదు అని బాధ పడేటటువంటి పరిస్థితుల నుంచి, నీకు నేను వున్నాను, బరోసా నేను వున్నాను, ఈ ప్రభుత్వము వుంటుందనేటటువంటి మాట తోటి ముందుకు వచ్చి వాళ్లందరికి కూడా లక్షలాది రూపాయలు సహాయాన్ని అందించే విధంగా రాజీవ్ ఆరోగ్య శ్రీ కార్యక్రమాన్ని ఏనాడైనా, ఏ ప్రభుత్వమైనా కలలోనైతేనేమి ఊహించారా అనేటటుమాటను నేను అడుగుతున్నాను. ఇటువంటివి చేయగలిగేది కేవలం డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి గారి నేతృత్వంలోని కాంగ్రేసు ప్రభుత్వం మాత్రమేననేటటువంటి మాటను మనవి చేస్తూ ఆ దిశ లోనే, ఆ పద్దతుల్లోనే ఇవాళ ఏ, ఏ కార్యక్రమాలకు డబ్బు కేటాయించాలి, ఏ రకంగా పేద ప్రజల యొక్క సంక్షేమాన్ని చూడాలి అనేటటువంటి విషయాన్ని పూర్తిగా దృష్టిలో పెట్టుకునే ఇవాళ రోశయ్య గారు బడ్జెటును ప్రతిపాదించారు. దానిని మన మందరం ఆమోదించాం. దాన్ని ఇవాళ ద్రవ్య వినియోగ బిల్లును సైతం మన మందరం ఆమోదించడం ద్వారా దీన్ని ఆచరణలోనికి తీసుకురావడానికి ప్రయత్నించాలనేటటువంటి మాటను మనవి చేసుకుంటూ, ఒకే ఒక్కటి చెబుతున్నాను. ఇవాళ దాడి వీరభద్రరావు గారు చాలా విషయాలు మాట్లాడారు. నిజమే వారు చెప్పినటువంటి అవకతవకలు వుండి వుండ వచ్చు. అయితే కొన్ని దశాబ్ధాల పాటు జరిగినటువంటి ఆ అవకతవకలకు ఈ నాలుగు సంవత్సరాల కాలంలోనే ఈ ముఖ్యమంత్రి గారే జవాబు చెప్పాలనడం ఎంత వరకు న్యాయమనేటటువంటి మాటను నేను అడుగుతున్నాను. మరి నిజంగా మీరే కనుక అలాంటి మంచి కార్యక్రమాలు చేసివుంటే ఇలాంటి ప్రశ్నలు తొమ్మిది సంవత్సరాల కాలంలో ఆనాడు చంద్రబాబు నాయుడు గారిని మీరు ఎందుకు అడగలేదు. ఆనాడు మీరెందుకు అలాంటి కార్యక్రమాలను చేపట్టలేదనేటటువంటి మాటను నేను ప్రశ్నిస్తున్నాను. అదే విధంగా ఇంకో మాట చెప్పారు. ఇవాళ చాలా కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం నుండి తెచ్చుకోవచ్చుకదా అంటున్నారు. ఇవాళ కేంద్ర ప్రభుత్వంలో కాంగ్రేసు అధికారంలో వుంది. ఇక్కడ కాంగ్రేసు వుంది. అయితే ఒక్క మాట

మనవి చేయ దలచుకున్నాను. ఆనాడు కేంద్ర ప్రభుత్వంలో ఎన్.డి.ఏ. అధికారంలో వున్నప్పుడు చంద్రబాబు నాయుడు గారు మొత్తం దేశంలో చక్రం తిప్పారన్నారు కదా, అనాడు ఆయన మద్దతు ధర గురించి ఎంత మాత్రం ఆయన చేశారు. ఏ రకంగా మద్దతు ధర గురించి అయన సహాయం చేయగలిగారనేటటువంటి మాటను నేను అడుగుతున్నాను. ఈ రకమైనటువంటి మాటల ద్వారా ఏ రకమైనటువంటి ప్రయోజనం లేదనేటటువంటి మాటను నేను మాట్లాడుతూ, తెలుగు బాషను ప్రాచీన బాషగా గుర్తించే విషయంలో కూడా ఇవాళ ఈ రాష్ట్రంలో ముఖ్యంగా కాంగ్రెసు ప్రభుత్వం ఏ రకమైన చర్యలు తీసుకోవాలో అన్ని రకాల చర్యలు తీసుకుంటూ వుంది. అందులో ఏ రకమైన చిత్తశుద్ధి లోపం లేదనేటటువంటి మాటను నేను మనవి మనవి చేస్తూ,.......

శ్రీ దాడి వీరభద్రా రావు : సార్, ఆయన ఏమన్నా మంత్రి గారా, మంత్రి గారు ఇవ్వవలసిన సమాధానం అంతా వారే చె బుతున్నారు. అన్ని చర్యలు తీసుకుంటాం, అది చేస్తాం, ఇది చేస్తామని చెబుతున్నారు. ఆయన ఏమన్నా మంత్రినా. మంత్రి గారు ఏమైనా ఆథరైజేషన్ చేశారా. ఏమి సార్ ఇది.

శ్రీ కందుల లక్ష్మి దుర్గేష్ ప్రసాద్: దయచేసి వీరభద్రారావు గారు, నా బాషను మీరు తప్పు పట్టలేదు. మీకు దయచేసి ఒకే మాటను చెప్పాను. ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పాను. తీసుకోవడానికి నేను కేవలం ఒక శాసన మండలి సభ్యుడిని. ప్రభుత్వంలో ఒక భాగమే కావచ్చు కాని ప్రభుత్వం తీసుకుంటుందనే మాటను చెప్పాను తప్పితే నేను చెప్పలేదు అది. ఈ చర్యలు తీసుకుంటున్నారని, డి.శ్రీనివాస్ గారు ఇదే సభలో మూడు సార్లు చెప్పారు. అది వారు తెలుసుకోవాలి. ప్రాచీన బాషగా తెలుగు బాషను గుర్తించడానికి, ఈ ప్రభుత్వం దీక్షా కంకణబద్ధంగా వుందనేటటువంటి మాటను డి.శ్రీనివాస్ గారు మూడు సార్లు ఇదే సభలో చెప్పరు. అది వారు తెలుసుకోవాలనేటటువంటి మాటను నేను మనవి చేస్తూ వున్నా. ఒక సభ్యుడిగా నేను ప్రభుత్వం చేసే కార్యక్రమాల్ని ఉటంకిస్తున్నాను తప్పితే, నేనే ప్రభుత్వం అనే మాటను ఇక్కడ మనవి చేయడం లేదు. అద్యక్షా, అదే విధంగా ఇవాళ,

(అంత రాయం)

అధ్యక్షా, అదే విధంగా నేను ఒక్కటే మనవి చేయదలచుకున్నాను. ఇవాళ బడ్జెటులో ప్రవేశపెట్టినటువంటి అంశాలు అన్ని కూడా పేద ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్నటువంటి అంశాలే.

మ.12.30

అధ్యక్షా, నేను ఒకటే మనవి చేయదలచుకున్నాను. ఈవేళ బడ్జెటులో ప్రవేశపెట్టిన అంశాలన్నీ పేద ప్రజల సంక్షేమానికి, అవసరాలకు ఉద్దేశించినవి. మనకందరకూ తెలుసు. గత 9 సంవత్సరాల కాలంలో ఒక రేషన్ కార్డు కావాలంటే చెప్పులు అరిగేలా తిరగవలసిన పరిస్థితి. ఇప్పుడు శాచ్యురేషన్ కాన్సెప్ట్ అన్నారు. వృద్ధులకు, అర్హులైన పేదలకు అందరికీ సంపూర్ణంగా రేషను కార్డులు ఇచ్చే కార్యక్రమం చేపట్టిన మహత్తర ప్రభుత్వం ఏదంటే అది కేవలం కాంగ్రెసు ప్రభుత్వం.

దానితో బాటు గృహ నిర్మాణ కార్యక్రమం. గతంలో ఏనాడూ జరగలేదు. పెద్దలు వీరభద్రరావు గారు చెప్పారు, అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ సైట్లు ఇచ్చారన్నారు. ఈ ప్రభుత్వం కేవలం సైట్లు ఇవ్వడమే కాదు, ఆ సైట్లులో ఇళ్ల నిర్మాణం కూడా చేసి, పేదలందరికీ ఇచ్చే కార్యక్రమం చేపట్టింది. ఆ విధంగా ఇవ్వడమే ప్రభుత్వ ధ్యేయం. రాబోయే ఒక సంవత్సరంలో మొత్తం 5 సంవత్సరాలు పూర్తయ్యే లోగా రాష్ట్రంలో పేద

ప్రజలు ఎవరూ ఉండకూడదని, ఇళ్లు లేని వారు కూడా ఉండకూడదన్నది ప్రభుత్వ ఉద్దేశ్యం. ఏ ప్రశ్న కైనా సరే, సమాధానం ప్రభుత్వం వద్ద ఉంది. ఈ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వం. పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వ మని మనవి చేస్తున్నాను. రోశయ్య గారు బడ్జెటులో చెప్పారు. మిగులు బడ్జెటు ప్రవేశ పెట్టి ఇచ్చారు. వివిధ వర్గాలకు ఉపయోగపడేలా ఏర్పాటు చేశారు. ఇవన్నీ కూడా రాబోయే రోజులలో తు.చ. తప్పకుండా అమలు చేయడానికి వీలుగా మనమందరం ఈ బిల్లుకు సంపూర్ణంగా మద్దతు నిచ్చి, పాస్ చేయాలని కోరుతున్నాను. పేద ప్రజల సంక్షేమం కోసం రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం కృషి చేస్తూ, పేద ప్రజలకు, వృద్ధులకు, వితంతువులకు, అంగవైకల్యం కలిగిన వారికి సేవ చేస్తున్నందుకు వారు మనస్ఫూర్తిగా చెయ్యెత్తి దీవిస్తున్నారు, పది కాలాల పాటు ముఖ్యమంత్రిగా మీరు ఉండాలి అని ఆశిస్తున్నారు. అది అక్షరాలా నిజం చేయడానికి ఈ ద్రవ్య వినియోగ బిల్లుకు మనం సంపూర్ణ మద్దతు నివ్వాలని కోరుకుంటూ సెలవు తీసు కుంటున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, ఈ రోజు మార్చి 30 వ తేది. ఏడాది కిందట హౌసు 30 వ తేదీన కమెన్సు అయినప్పటికి నోటిఫికేషను 29 వ తేదీన నోటిఫికేషను ఇచ్చారు. సంవత్సరం అయింది మన హౌసు ఏర్పడి. అయితే ఫుల్ ఎక్స్‌పెక్టేషను అనుకోకపోయినా, రోశయ్య గారికి ఇబ్బంది లేకుండా హౌసును నడిపించడంలో, అధ్యక్షా, మీరు, మీతోబాటు మేము అందరం సహకరించి, బాధ్యతాయుతంగా హౌసును క్రియేట్ చేయడంలో, వాస్తవంగా ఈ హౌసు వల్ల ఉపయోగం ఉంటుందని ప్రూవ్ చేయడానికి ప్రయత్నం చేశాము. మీ నాయకత్వంలో ఒక సంవత్సరం పూర్తి చేసుకున్నాం. ఆ సందర్భంగా మీకు, అన్ని పక్షాల వారికి, రోశయ్య గారికి, అందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, అప్రాప్రియేషను మిస్‌అప్రాప్రియేషను కాకూడదని మేము చెప్పేది. చెప్పే హక్కు మాకి చ్చారు. సమాధానం చెప్పే హక్కు వారికిచ్చారు. We have the right to expose the failures of the Government. They have to reply. కొద్దిగా వినే ఓపిక అధికార పక్షానికి ఉండాలి. వెంట వెంటనే మేము చెప్పిన దానికి వారు, వారు చెప్పిన దానికి మేము లేచి మాట్లాడితే బాగుండదు. ఆల్టర్‌కేషన్ రైట్ స్పిరి ట్‌లో జరిగితే అభ్యంతరం లేదు. రాంగ్ డైరెక్షనులో డిస్కషనుకి వెడితే అపార్థాలకు దారి తీస్తుంది. సద్విమర్శ తీసుకునే పరిస్థితి మనకుండాలి. సద్విమర్శ చేయకపోతే మనం చేతకానివాళ్లం అవుతాము. దాన్ని తీసుకో కుండా ఊరికే పొగుడుతూ, బ్రహ్మాండంగా ఉందని అనుకుంటే బాగుండదు. పొగిడించుకున్నారు మీరు. ఈ గవర్నమెంటు బాగా పొగిడించుకున్నారు. వీళ్లు అక్కడ 9 ఏళ్లు ఉండి ఇక్కడకు వచ్చారు. మీరైతే దేశమే షైనింగ్ అని కేంద్రంలో పొగిడారు. మాకు ఎదురు లేదు, పదేళ్లు పరిపాలిస్తామని పొగిడించుకున్నారు. ఇలా పొగడ్తలతో ఉబ్బితబ్బిబ్బు కాకండి. కిలో రెండు రూపాయల బియ్యం పెట్టినా ఎన్.టి. రామారావు గారు ఓడి పోయారు. ఇప్పుడు ఎందుకు గుర్తు చేస్తున్నానంటే, రోశయ్య గారు సమాధానం చెప్పగలరు. ఏడవ తేదీ నుంచి కిలో బియ్యం రెండు రూపాయలకిస్తామంటున్నారు. ఇవ్వండి. We support it. పేద ప్రజలకు ఏం లాభం వచ్చినా అందరూ హర్షిస్తారు. చేతనైతే ఇవ్వండి. ఒక దశలో అప్పుడు వద్దనుకున్నాం. పెట్టలేమను కున్నాం. ఈ వేళ పెట్టగలిగే పరిస్థితి వచ్చిందని ప్రభుత్వం అనుకుంటే పెట్టమనండి. దీనితో ఓట్లు రాలవు. రాలేవైతే అప్పుడే రాలేవి. ప్రతి దానికి సమాధాం చెప్పడం న్యాయం కాదు. ప్రజాస్వామ్యం అని పెద్ద పెద్దగా మాట్లాడుతున్నారు. It is true. ఎన్.టి. రామారావు గారు చంద్రబాబు నాయుడు గారి వల్ల పడిపోయారు. కాని రామారావు గారిని మొదట ఎవరు పడగొట్టారు? హిస్టరీ గుర్తు పెట్టుకోమా? 1984 లో who is responsible? 1957 లో who was responsible? నంబూద్రిపాద్ గవర్నమెంటును ఎవరు డిసాల్వ్

చేశారు? ఎన్నికైన ప్రభుత్వాన్ని పూర్తి కాలం పరిపాలన చేయనివ్వకుండా రద్దు చేసే పరిస్థితి ఎందుకొచ్చింది? అసహనం. అసహనం. అందుకే ప్రజలు రిటార్టు చేస్తూ వుంటారు. సమాధానం చెప్పేదిగా ఉండాలి. ప్రజాస్వామ్యం అందరికీ రావాలి. మేము చేసినా, మీరు చేసినా తప్పులు సరి చేసుకోవాలి. I think the Congress Party is going in that direction. సరి చేసుకునే మార్గంలో ఉన్నారనుకుంటున్నాను. Within a period of one month, Smt. Indira Gandhi had reinstated the Government led by Sri N.T. Rama Rao. హిస్టరీలోంచి పోతామా? పదే పదే అదే చెప్పుకోనవసరం కూడా లేదు. రాజ శేఖర రెడ్డి గారు 4 ఏళ్లలో ఏం చేశారో చెప్పుకోడానికి కావలసినంత ఉంది. చెప్పండి. ఎవరు వద్దన్నారు? ఏమేమి డెవలప్ చేశారో చెప్పండి. రోశయ్య గారు చెప్పగలుగుతారు. చెప్పండి. అయితే ఫ్లోటర్ చేసి, మాకు మాత్రమే ఈ హక్కు ఉంది, మీరు మాట్లాడకూడదు అంటే ఆ వాదన కాస్త ఇబ్బందికరంగా ఉంటుందని విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, మొదట మన వ్యవహారం మాట్లాడి, తర్వాత కొన్ని సూచనలు చేస్తాను. పది నిమిషాల్లో ముగిస్తాను. ఒక సంవత్సరం అయింది. ఒక సంవత్సరం ఈ హౌసులో మనమంతా ఉన్నాం మీ నాయకత్వంలో. ఈ సభలో మేము పదే పదే లోకల్ బాడీస్‌గా మా పాత్రను అడగాలా? మీరు ఈ హౌసును క్రియేట్ చేశారు ఫుల్‌ఫ్లెడ్జిడ్‌గా. ఎన్ని రూల్సు తెలియవు? మనం కూర్చుని రాయమంటే రాయరా అండీ? సంవత్సరం పడుతుందాండీ మునిసిపల్ కౌన్సిల్‌లో ఈ మెంబరు అక్కడ కూర్చోడానికి? జిల్లా పరిషత్తులో ఆహ్వానించడానికి? ప్రజాస్వామ్యం ఎటు పోతోంది? I do agree that you are for democratic institutions. But at the same time ఎవరి హక్కుల్ని వారికి ఇవ్వాలి. వారి బాధ్యతలను కింది నుంచి పై దాకా జిల్లా లెవెల్లో, తాలూకా లెవెల్లో రిప్రజెంట్ చేయడానికి, పదే పదే చెప్పాల్సిన అవసరం లేదు. అందులో వెనకబడి ఉన్నామని మా అభిప్రాయం.

ఇందాకా రెయిజ్ చేశాను. వైద్య శాఖా మంత్రి నోటీసు చేశారో లేదో తెలియదు. ఈ హౌసులో సిటింగ్ మెంబరు క్లాస్ వన్ ఆఫీసరుతో సమం కాదా? Are we less than the Class-1 officers? వైద్యానికి రూ.2 లక్షలకు అవకాశం ఉంది. ఈ మెంబర్సు ఈక్వెల్‌గా ఖర్చు చేస్తే రీయింబర్సు చేసే అవకాశాం ఉందా అని అడిగేను. అన్‌నోటీస్డ్‌గా పోతోందా? Now I am demanding. మీరు మిస్‌ఎప్రాప్రియేషనును ఎప్రాప్రియేషనుగా చేయడానికి రూల్సును ఈక్వల్‌గా చేయడానికి ప్రయత్నం చేయండి. సభ్యులు ఇక్కడైనా, అక్కడైనా in both the Houses ఈక్వల్‌గా ఇవ్వడానికి ప్రయత్నం చేయండి.

సార్, తర్వాత, వీరభద్రరావు గారు ఇందాకా ఒక అడ్వర్‌టైజ్‌మెంటు గురించి ప్రస్తావించారు. నేను మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. మొన్న వచ్చిన అకాల వర్షాల వల్ల కోస్తాలో బహుశా మిత్రులంతా కాంగ్రెసు కాని, తెలుగుదేశం వారు గాని, ఇతర పక్షాల వారు గాని అందరం అంగీకరిస్తాము. ఈ వర్షాల వల్ల రైతాంగానికి ఎంతో నష్టం జరిగింది. మిర్చి తడిసిపోయింది. పొగాకు తడిసిపోయింది. 20, 21, 22 తేదీల్లో వచ్చిన వర్షాలకు నష్టపడ్డాం. అయితే న్యూస్‌పేపర్లలో వచ్చిన అడ్వర్‌టైజ్‌మెంటు చూసి నేను బాధ పడ్డాను. రాజశేఖర రెడ్డి గారికి మంచి పేరు రావాలని కోరుకుంటాను. ఇక్కడ రామనారాయణ రెడ్డి గారు కూడా ఉన్నారు. సార్, నెగిటివ్ పబ్లిసిటీ వస్తే ప్రజలు అపార్థం చేసుకుంటారు. మీరు పాజిటివ్ పబ్లిసిటీ ఇవ్వండి. సరైన టైములో సరైన పబ్లిసిటీ ఇస్తే ఎవరూ ఆక్షేపించరు. కాని ప్రజలకు నష్టం కలిగిన పరిస్థితిలో పంటలకు నష్టం

జరిగిన పరిస్థితిలో లాభం కూడా జరుగుతుందన్నట్లు, దీవెనలుగా దీనిని ఎవరైనా భావించవచ్చు. ఎవరు సలహా ఇచ్చినప్పటికీ ఇది రాంగ్ ప్రిడిక్షన్. ఇదేదో కీడులో మంచి జరుగుతుందనా?

మ. 12.40

అలాగే ప్రైసెస్‌తోబాటు కరప్షన్ కూడా పెరుగుతోంది. ఇందుగలడందులేదని సందేహము వలదు అన్నట్లు అన్ని డిపార్ట్‌మెంట్స్‌లో, every state political circlesలో మాఫీయ,ఆఫీసుల్లో సంఘవిద్రోహ శక్తులు ఏకమై డబ్బు సంపదించడానికి ప్రయత్నం చేస్తున్నారు. మాఫియా హత్యలు జరుగుతున్నాయి. వీటన్నిటికి డబ్బే కారణం. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ తగాదాల్లో ఒకరినొకరు చంపుకొంటున్నారు. ప్రజలు భయాందోళనలకు గురౌతున్నారు. ప్రభుత్వానికి పట్టు ఉండాలి, మాఫియా గ్యాంగులకు పట్టు ఉండడానికి వీల్లేదని తెలియజేస్తున్నాను. కరప్షన్‌కి ఎక్కువ ఆధిక్యత ఉంది. డబ్బు ఉంటే ఏ పనినైనా చేసుకోవచ్చనే పద్ధతిలో వెళుతున్నారు. కరప్షన్‌ని అదుపాజ్ఞల్లో పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక ఇచ్చారు. అదే ఫైనల్ అని నేను అనను. CAG has అంటాము. It will go to PAC. ప్రాథమికంగా వారు ఎందుకు ఈ అంచనాలకు వచ్చారు, ఎందుకు ఈ నిర్ణయానికి ఈ కాన్‌స్టిట్యూషనల్ బాడీ వచ్చింది? మీ ప్రభుత్వ యంత్రాంగంలో ఏమి జరిగింది అన్న విషయాలను చూసుకోవాలి. ఎల్లంపల్లి అన్నారని, ఏ.పి.ఐ.ఐ.సి. ల్యాండ్స్‌లో పెద్దఎత్తున దుర్వినియోగం చేశారని, అనవసరమైన పెత్తనం చేశారని అనే అభిప్రాయం ఎందుకు రావాలి. ప్రభుత్వానికి ఇంత నష్టం వాటిల్లిందనేటటువంటి విషయాలు చెప్పారు. ఇది కూడా లేకుండా చేస్తే రాజశేఖరరెడ్డి గార్కి ఇంకా కొంత మంచి పేరు వస్తే cannot you agree ఇంకా మంచి పేరు రావాలనే కదా మీ ప్రయత్నం అంతా. మంచి పేరు ఈ ప్రభుత్వానికి వస్తే అందరం ఆనందిస్తాము. ఇటువంటి అంశాలు వచ్చినప్పుడు మనం పాజిటీవ్‌గానే రియాక్ట్ కావాలనే అబిప్రాయం ఉంది. ఆడవారిపై దౌర్జన్యాలు ఎక్కువ అవుతున్నాయి. ఆడవారిని విలాస వస్తువుగా చూస్తున్నారు. సొసైటీని కరప్ట్ చేయడానికి కావాల్సిన ఆలోచనలు జరుగుతున్నాయి. మనం హైటెక్ రోడ్లను భవనాలను చూస్తున్నాము. సొసైటీలో వస్తున్న ఇంటర్నల్ మార్పులేమిటో కూడా చూడాలి. నేడు ఫ్యామిలీ వాల్యూస్ పోయే పరిస్థితి వస్తున్నది. బాగా డబ్బు సంపాదించే వారికి ఏ చట్టాలు లేని పరిస్థితి కనిపిస్తోంది. దీని విషయంలో ఆలోచించాలి. ఆడవారికి రక్షణ కల్పిస్తేనే బాగుంటుంది. ఈ well to do societies అంటేనే ఈ Pub culture ఎక్కువ ఔతోంది. డబ్బు ఉంటే అవే నడుస్తాయనేవైపు నడుస్తోంది. మనం వాల్యూస్ కాపాడుకొంటూ ముందుకుపోవాల్సిన అవసరం ఉందని నాకు అనిపిస్తోంది.

ప్రైవేటైజేషన్ వైపు ఎక్కువగా వెళుతున్నారు. మేము గతంలో ప్రైవేటైజేషన్ చేయవద్దని అన్నాము. పబ్లిక్ సెక్టర్‌ని కాపాడుకోడానికి ప్రయత్నం చేయాల్సిందే. వృధాగా ఉన్నటువంటి పబ్లిక్ సెక్టర్‌ని సవ్యంగా నడపడానికి ప్రయత్నం చేయండి, లేకపోతే అమ్మడానికి ప్రయత్నం చేయండి. ప్రైవేటు సెక్టర్‌లోని స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ ఎన్నో మూత పడ్డాయి. లక్షల కోట్లాది రూపాయలు దాంట్లో ఇన్‌వాల్వై పాడుబడి ఉన్నాయి. ప్రభుత్వ ఆస్థులను అమ్మడానికి పుట్టామని అనుకోకండి. It is the wealth created by history, created by Independent India, అవి సెంట్రల్ గవర్నమెంట్ ఆస్థులు కానీ, స్టేట్ గవర్నమెంట్ ఆస్థులు కానీయండి. అవి అమ్ముకొని డబ్బు చేసుకొని మేమంతా బాగు చేస్తున్నామనేది క్రైటీరియా కారాదు. ఈ సొసైటీలో కరప్షన్‌తోబాటు, ఆరక్ Drinking habit, it is also going like anything. Excise ఆదాయం, వెనకటికి ఆదాయం వస్తే వారి ఆరోగ్యం కాపాడడానికి ప్రయత్నం చేస్తాము. కానీ గ్రామీణ ప్రాంతాల్లో చూస్తే నాటు

సారా త్రాగి వారి ఆరోగ్యాలు పాడౌతుంటే, కుటుంబాలు చిన్నాభిన్నమౌతున్నాయి. ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ సరిగా పనిచేయడం లేదు. ఈ డిపార్ట్‌మెంట్‌ని ఇంకా ఎక్కువ ఆదాయం వచ్చేట్లు చేయండి. ఈ సంవత్సరం రూ.12వందల కోట్ల నుండి 13వందల కోట్ల రూపాయలకు తెండి. I am not happy. సంపద సృష్టించడమంటే, బాగా త్రాగించి పన్ను రాబట్టుకోవడం కాదండి.

ఈ ప్రాజెక్టులు ఏవైతే చేపట్టారో, వాటిని సకాలంలో పూర్తి చేయాలి. రాజశేఖరరెడ్డి గారు వచ్చినప్పుడు 26 ప్రాజెక్టులన్నారు, తరువాత 46 ప్రాజెక్టులు అన్నారు. కానీ ఐదు సంవత్సరాల్లో పూర్తి కావు అనుకోండి. అవి మిగిలిపోతాయి.

(అంతరాయం)

అయితే, మీరు తీర్పు ఇస్తే, ఇక ప్రజల దగ్గరకు వెళ్లాల్సిన అవసరం లేదు కదా. పాలిటిక్స్‌లో సబ్మిసీవ్‌గా ప్రజల ముందు ఉండాలి. వీరి లెక్కంటీ అంటే.... మీ కంటె ఎక్కువగా వారు మాట్లాడారు. నష్టపోయారు. మళ్లీ వి శ్వాతంలోరావాలి. మొన్న కూడా చెప్పాను. ప్రాజెక్టుల వల్ల నిర్వాసితులైన వారిని అలాగే ఉంచి మీరు సమస్యనుఉంచి వారి కన్నీళ్లను తుడవకపోతే వారు మీకు నష్టం చేస్తారు.

మిస్టర్ ఛైర్మన్ : చాల సమయం తీసుకొన్నారు. కూర్చోండి. నాగేశ్వరరావు గారు మాట్లాడండి.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్ ద్వారా డబ్బు ఖర్చు చేయడానికి లైసెన్స్ రోశయ్య గార్కి ఇచ్చిన తరువాత, వారు ఏవైతే ప్రామిసెస్ చేశారో, వాటిని అమలు పరచడానికి కావాల్సిన చర్యలు తీసుకోవాలి కదా. యింప్లిమెంటేషన్‌లో లేకపోతే ఎట్లా? రాజశేఖరరెడ్డి గారు ఎన్నికల ముందు చెప్పిన అంశాలను అమలు చేయాలి. కానీ వారు గతంలోలో ఏమిచేశారు. మేము అట్లాగే చేస్తామంటే ఉపయోగం ఉండదు. పేద వారికి భూమి, ఇళ్ల స్థలం, ఇవ్వడానికి అవకాశం ఉంటే ఆ భూములను పంచడానికి ప్రయత్నం చేయండి. లేకపోతే భూ పోరాటాలు వస్తాయి. పేద రైతులు, పట్టణ ప్రాంతాల్లో ఉన్న పేద వారు చాలా కష్టాల్లో ఉన్నారు. వీరిని ఆదుకోవాలి. మీరు పరిపాలనలోకి వచ్చి నాలుగు సంవత్సరాల పైగా అయింది. రాజశేఖరరెడ్డి గార్కి చాలా ధైర్యం ఉంది. ముఖ్యమంత్రిగా మళ్లీ వస్తామనే ఆశ కూడా ఉంది. మరి వాస్తవంగా ఏమి జరుగుతోంది. కొంత కాలమైన తరువాత అసెస్ చేయవచ్చు. మేము ప్రజల్లో తిరుగుతున్నాం, కాబట్టి మాకు కొన్ని విషయాలు తెలుసు. ప్రజాస్వామ్యంలో everything is accepted right. Does it mean inputs. There should be proper study sir. Price లో corruption. I am not taking any individual. Societyలో corruption పెరుగుతోంది.

మ. 12.50

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నాగేశ్వర రావుగారు చెప్పినటువంటి సూచనతో నేను నూటికి నూరు పాళ్లూ ఏకీభవిస్తున్నాను. ఎక్కడో ఒక చోట పొరపాటు జరిగిన మాట వాస్తవం . నెంబర్ ఆఫ్ అడ్వర్టైజ్ మెంట్స్ , అడ్వర్టైజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్ అంటే ఇన్ఫర్మేషన్ డిపార్టుమెంట్ వారు ప్రిపేర్ చేసి ఇస్తారు. రిలీజ్ చేసేప్పుడు టైంలీ, ఏది ఎప్పుడు రిలీజ్ చేయాలన్నది విచక్షణతో చేయాలి. అక్కడ కొంత పొరపాటు జరిగింది. ఆ పొరపాటుకు నేను రిగ్రెట్స్ చెబుతున్నాను. ముఖ్యమంత్రి గారు కూడా డిపార్టుమెంటులో ఉన్న

అధికారులను ఏమిటిది అనేటువంటి మాట, పొద్దున్నే చూడగానే, మనందరి కన్నా ముందే, ఉదయం తెల్లారు ఝామున 4.30 గంటలకు ముందే చూసి అడిగారు.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : ఐ గాట్ వెరీ గుడ్ ఆన్సర్. వారు అలా చెప్పాలని కాదండీ. వారు స్పందించిన తీరు మీద నేను ఇక మాట్లాడదలచుకోలేదు. ఎందుకంటే ఒకసారి స్టేట్ అర్థమైన తర్వాత మాట్లాడవలసిన అవసరం లేదు. ఎప్పుడూ సైడ్ చేసి దుర్వినియోగం చేయకూడదు. భవిష్యత్తులో ఎవరూ ఇటువంటి తప్పు చేయకుండా ఉపయోగ పడుతుందనే అభిప్రాయంతో వున్నాను.

మన ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకుని, రైతులకు ఇచ్చిన బకాయిలు కానివ్వండి, ఉచిత కరెంటు కానివ్వండి , పేదవాళ్లకు చేస్తామని చెప్పిన వాటి మీద, ఉన్న వాటి మీద హక్కులు కల్పించే దాని మీద , సహకారాలు సవ్యంగా చేశారు. ఎనీ గవర్నమెంట్ అప్రాప్రియేషన్ లేకపోతే, ఇప్పుడు రూ. లక్షా 436 కోట్లు బడ్జెట్ ప్రవేశ పెడుతున్నారు. ఇది ప్రభుత్వం ఖర్చు పెడితే, ప్రజలకు పేదవారికి, విద్యార్థులకు మంచి విద్యకి, అలాగే ప్రాథమిక ఆరోగ్యానికి అందరికీ అందుబాటులోకి రావడానికి, పెద్ద వారికి కాదండీ, పేద వాడికి కూడా, కార్పొరేటివ్ సెక్టార్సు, కార్పొరేటివ్ హాస్పిటల్సు మాత్రమే కాదు. అవి కూడా రావాలి. అవి వద్దు అనడం లేదు. మంచి వైద్యం . ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఉపయోగించి ఆ వైద్యం కూడా చేయించండి. మామూలు వాడికి కూడా ఆరోగ్యశ్రీ ద్వారా గుండె ఆపరేషన్ చేయిస్తామంటున్నారు. గుడ్. డూ యిట్. కానీ కింద ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సుమారుగా 1100 కేంద్రాలున్నాయి. ఇప్పుడు ఏరియా హాస్పిటల్సు ఒక 300 వున్నాయి. ఈ ప్రాథమిక కేంద్రాలను, ఏరియా హాస్పిటల్సును స్ట్రెంగ్త్న్ చేయకుండా, అక్కడ కావలసిన మందులూ మాకులు, అక్కడ కావలసిన కనీసం పరిజ్ఞానం తెలియజేయవలసిన పరిస్థితి లేకుండా. మనం హైదరాబాదు, విజయవాడ, వైజాగ్ లలో పెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పటల్సు కట్టడం వల్ల , వీటిని వద్దని నేను అనడం లేదు. ఇవి చూపెట్టి అందరికీ ఆరోగ్యం వచ్చిందని అభిప్రాయ పడవద్దు. అందరికీ ఆరోగ్యం వచ్చిందని భ్రమపడకండి. అందువల్ల ఈ 1100 మండలాలో, ఈ 300 ఏరియా హాస్పటల్సును మీరు బాగా స్ట్రెంగ్త్న్ చేసి, మరీ పెద్ద జబ్బులు అయితే, మరీ పెద్దవి న్యూరాలజీ, కార్డియాలజీ వంటి వాటికి కాకుండా తతిమ్మా వాటికి కూడా తాలూకా కేంద్రాలలో , మీరనుకున్న నియోజక వర్గాలలో ఆ కేంద్రాలలో యటలీస్ట్, మంచి వైద్యం, స్టాండర్డు వైద్యం వచ్చేందుకు ప్రయత్నం చేయాలి.

అలాగే ప్రాథమిక స్కూల్సు. మంచి టీచర్సు ఉండేట్లు, స్కూలు బిల్డింగ్సు మంచివి ఉండేట్లు , అలాగే స్టాండర్డు పెంచే విధంగా , లేటెస్టు పద్ధతుల్లో విద్య గరపే విధంగా ఆలోచనలు చేయాలి. ఇన్ఫ్రాస్ట్రక్చర్ ,రోడ్లు , మంచి నీరు ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేసిన నాడు , అలాగే అతను ఉండటానికి ఒక గుడిసె ఏర్పాటు చేసి, అతను ఎండకు ఎండి, వానకు తడవకుండా , చలికి వణకకుండా ఒక గూడు ఏర్పాటు చేసినట్లైతే , అతని ప్రాథమిక అవసరాలు తీర్చినట్లు మనం భావించాలి.

ఒక వైపు వెల్త్ క్రియేట్ అవుతున్నది. డాలర్ పల్చబడి, మన రూపాయి గట్టిపడుతున్నది. డాలరుకు ఎక్కువ రూపాయలు వస్తున్నాయి, మాకు అర్థం అవుతున్నది. సెన్సెక్స్ తాత్కాలికంగా అటూ ఇటూ అయినా అసలు పెరిగినట్లే కదండీ. ఇప్పుడు 16 వేలు నడుస్తున్నది. 17 వేలో 18 వేలో చేయిస్తారు. అవసరం అయితే మార్కెటులో ఇంట్రవెన్షన్ కోసం కావలసిన ట్రివరీస్ ... ........*చిదంబరం గారు* పెట్టుకునే వున్నారు .

*మాకు తెలుసు. అందుకని ఈ డాలర్లు, రూపాయలను చూసి మనం బాగు పడుతున్నాం అనుకోవడం, మన ఆర్థిక వ్యవస్థ బాగుపడింది అంటున్నారు. నిజమే సంపాదనలో, మామూలు వాడు కూడా సంపాదన లోకి వచ్చాడు. ఇట్ డజంట్ మీన్ ... పేదరికం అంతా పోయినట్లా? న్యూట్రీషియన్ ఫుడ్ అంతా వచ్చినట్లా?* ఇప్పటికి కూడా వారి లెక్కల ప్రకారంగా కూడా70, 80 శాతం మంది ఇంకా పేదరికంలోనే ఉన్నారు. అందరికీ అన్ని సౌకర్యాలూ లేవు. సరైన వైద్యం అందుబాటులోకి రాలేదు. విద్య అందుబాటులోకి రాలేదు. భూమి రాలేదు. ఒక ఇల్లు రాలేదు. ఈ రానటువంటి పేదరికం అనుభవించేటువంటి పేద ప్రజలను కూడా దృష్టిలో పెట్టుకోండి.

ఆర్థిక అంతరాలు ఇంకా పెరుగుతున్నాయి. జీతభత్యాలు పెరుగుతున్నాయి. కోట్లు పెరుగుతున్నాయి. ఊళ్లల్లో కూడా కోటీశ్వరులు కనిపిస్తున్నారు. డబ్బు ఇక్కడే కాదు కొంత మంది దగ్గర పోగవుతున్నది. కానీ అదే సందర్భంలో ఈ రాష్ట్రంలో రూ. 20 , 30 లకు కూలీ చేసేవారు లేరాండీ? కొండ ప్రాంతాలలో, ఏజెన్సీ ప్రాంతాలలో మరీ అధ్వాన్నంగా వుంది వారి పరిస్థితి. గ్రామీణ ప్రాంతాలలో, పట్టణ ప్రాంతాలలో ఇప్పటికి కూడా మూటలు మోసే వారికి రూ. 40 లేక 50లతో జీవిస్తున్న వారున్నారు. అందువల్ల ఈ సంపద సమంగా పంపిణీ అవుతున్నదా లేదా, మనం ప్రణాళికలు పెట్టడం ద్వారా , అనుసంధించే సంపద ద్వారా ఈ సమస్యకు పరిష్కారం ఎంతవరకు దొరికింది అనేది ప్రధానమైన అంశం . అది బాగా వచ్చింది అనుకోండి, రోశయ్య గారు బ్రహ్మాండంగా ఖర్చు పెట్టినట్లు. లేకపోతే ఏదో లోపం జరుగుతోంది. ఇది పెద్దవారిని బాగుపర చేందుకు ఉపయోగ పడుతుందనే భావం వస్తుంది. అది లేకుండా పరిపాలనలో ఆలోచన రావాలని కోరుకుంటున్నాను.

రెండవది రేట్సు. నిత్య జీవితావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. మేమేదో చర్యలు తీసుకుంటున్నాము అంటున్నారు. నూనెకు ఇంత, కందిపప్పుకు ఇంత అని. నేను కూడా ఒప్పుకుంటాను. దానికి సంబంధించిన స్టేట్‌మెంట్ ఇచ్చారు. అసలు ధరలు ఎందుకు పెరుగుతున్నాయి? పంటలు పండుతున్నాయి. ఫుడ్ గ్రెయిన్సు సెక్యూరిటీ వస్తున్నది. పల్సెస్ బాగా ఉత్పత్తి చేస్తున్నాం . సైన్సు టెక్నాలజీ అంతా వ్యవసాయంలో పెట్టేశాం . అంతా ఒప్పుకుంటాం . రైట్. కనీసం పండించే వారికి అయినా గిట్టుబాటు ధరలు వచ్చేస్తున్నాయాండీ? నిజమే ఈ సారి పొగాకుకు కాస్త గిట్టుబాటు ధర కనిపించ వచ్చు. ఒరిజినల్ రూ. 76 . ఇట్ డజంట్ మీన్ ..... ఇన్ పుట్సు ఎన్ని వస్తున్నాయి? సమాజంలో ఇతర సంపాదించే వారు సంపాదిస్తున్నారో వ్యవసాయం చేసే వారు అంత సంపాదిస్తున్నారా? వారికి ఆ అవకాశాలు వస్తున్నాయా? వస్తే వారు తమ బాకీలు ఎందుకు తీర్చుకో లేక పోతున్నారు? కొంత మంది అయినా ఇంకా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు? దేర్ షుడ్ బి ప్రాపర్ స్టడీ సార్. ఇది లేకుండా చూశామనుకోండి. పైకి సర్ఫేస్‌లో బాగానే కనిపిస్తుంది. లోన పోయి స్టడీ చేయడానికి ఆలోచన చేయమని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే ధరలతో బాటు కరప్షన్ పెరుగుతోంది. I am not taking any individual వాళ్లలాగా, మీరటూ, వారిటూ అనడానికి నేను సిద్ధంగా లేను. అయితే, సొసైటీలో కరప్షన్ పెరుగుతున్నది. ఇందుగలడందు లేడని ..... లాగా అన్ని చోట్లా, అన్ని డిపార్టుమెంట్సులో , ప్రతి చోటా పొలిటికల్ సర్కిల్సులో, మాఫియా , సంఘ విద్రోహ శక్తులు వీరంతా ఏకమై డబ్బు సంపాదించేందుకు చూస్తున్నారు. అటువంటి ఘటనలు మనం చూస్తున్నాం . మాఫియా హత్యలు జరుగుతున్నాయి. వీటన్నిటికీ డబ్బే కారణం . హైదరాబాదులో రియల్ ఎస్టేట్‌లో రూ. లక్షలు కోట్లు వస్తున్నాయి. అలాగని చంపు కోవడం లేదు. గొడవలుకూడా

జరుగుతున్నాయి. భయపెట్టేస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం మీద మనకు పట్టు ఉండాలి. మాఫియా గ్యాంగుకు ఉండకూడదు. దురదృష్టవశాత్తూ కొన్ని ప్రాంతాలలో అటువంటి పోకడలు పోతున్నాయి. ప్రతి చోటా కరెప్షన్‌కు ఆధికృత నిస్తున్నారు. డబ్బుంటే ఏదైనా చేసుకుంటాంలే అనే ఆలోచన చేస్తున్నారు. కాబట్టి ఈ కరప్షన్‌ను అదుపాజ్ఞనలలో పెట్టవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. అందులో ఎవరెవరు పాత్రులు ఏమిటి అన్నది తమరు ఆలోచన చేయవలసి వుంది.

కాగ్ రిపోర్ట్సు అన్నారు. కాగ్ రిపోర్టు అంటే అది ఫైనల్ అని నేను అనడం లేదు.

మ .1.00

అందుకని నేను చెప్పేది, ఈ అప్రాప్రియేషన్ బిల్లును పాస్‌చేసి, అయిదవ సంవత్సరం పూర్తి చేసుకున్న తరువాత మళ్లీ ఎన్నికలకు పోవలసివస్తుంది. అక్కడ ప్లస్ పాయింట్ సంపాదించాలి, సంపాదించాలంటే, మేము చెప్పిన సలహాలు మంచిగా ఉంటే తీసుకోండి, లేకపోయినా రోశయ్య గారికి పెర్మిషన్ అటోమేటిక్‌గా ఇస్తాము. I hope he will take it in a right spirit . Thank you very much.

MR.CHAIRMAN: It is already 1 p.m. Members may ask one or two clarifications. I think that would be the right course.

డా.కె.నాగేశ్వర్: అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ఎఫ్.ఆర్.బి.యం చట్టంగురించి చెప్పారు. ఆ చట్రంలో మేము ద్రవ్య క్రమశిక్షణ పాటిస్తున్నామని, ద్రవ్య క్రమశిక్షణ పాటిస్తే మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. కాని అది ప్రజలపైన ఎలాంటి ప్రభావాన్ని చూపుతుంది. ఎయిడెడ్ విద్యాసంస్థలు, కళాశాలలు చాలా ఇబ్బందులలో ఉన్నాయి. అక్కడ రిక్రూట్‌మెంట్స్ లేవని నేను గౌరవనీయులైన ముఖ్యమంత్రి దగ్గరకు వెళ్లాను. నేనేమి చేయలేనయ్యా ఎఫ్.ఆర్.బి.యం చట్టం ఉంది, ఖర్చుపెట్టలేమన్నారు. నిజమే ఎఫ్.ఆర్.బి.యం చట్టం ఎవరు సృష్టించుకున్నారు?

ఉదాహరణకు, ఇద్దరు పిల్లలున్నారు. ఇద్దరు పిల్లల యొక్క తల్లిదండ్రులు నెలకు రూ.5 వేల జీతం వచ్చేవారే. మొదటి పిల్లవాని తండ్రి అన్నాడట, చూడు నాన్నా నీవు ఇంటలిజెంట్ ఇంటర్‌మీడియట్ అయిపోయింది నీకు ఇంజనీరింగ్ సీట్ వచ్చింది, కాని మేము ద్రవ్య క్రమశిక్షణను పాటించే తల్లిదండ్రులము, రూ.5 వేల జీతం ఉంది, గనుక అందులోనే ఖర్చుపెట్టుకుంటాం. నిన్ను ఇంజనీరింగ్ చదివించలేము నానా, నీవు బి.యస్.సి చేసి, బి.ఇ.డి పూర్తిచేసుకొని ఎక్కడైనా ప్రయివేటుగా టీచర్ పోస్టు చేసుకో అన్నారట. కాని రెండవ పిల్లవాని తల్లిదండ్రులు, మేము ద్రవ్య పరంగా క్రమశిక్షణను పాటించం కాని సామాజికంగా క్రమశిక్షణను పాటిస్తాం. అప్పుచేసైనా, కష్టపడైనా ఇంకా నాలుగు కాసులు సంపాధించైనా నిన్ను చదివిస్తామని ఇంజనీరింగ్ చదివిస్తే, ఆ పిల్లవాడు సాఫ్ట్‌వేర్ ఇంజనీరై నెలకు లక్షలు సంపాదించాడు. So, if you are physically responsible, you may be socially irresponsible అందువల్ల ఎప్పుడు కూడా ఒక రాష్ట్ర ప్రభుత్వానికి గాని, కేంద్ర ప్రభుత్వానికి గాని అకౌంటెంట్ దృక్పదంతో ద్రవ్య వినిమయాన్ని, బడ్జెట్‌ని చూడకూడదు. ఒక సామాజిక ధృక్పదంతో చూడాలి. అందువల్ల నేను అడుగుతున్నది ఏమిటంటే, ఈ ఎఫ్.ఆర్.బి.యం చట్టాన్ని రివైజ్ చేయండి. ఈ ఎఫ్.ఆర్.బి.యం చట్టం రిస్ట్రిక్షన్స్‌వల్ల మీరు ఎయిడెడ్ విద్యాసంస్థలను అభివృద్ధి చేయాలన్నా ఎఫ్.ఆర్.బి.యం అడ్డు వస్తుంది. ఈరోజున ఏ ఖర్చు చేయాలన్నా ఎఫ్.ఆర్.బి.యం చట్టం ఎందుకు అడ్డురావాలి. ప్రభుత్వానికి ఆదాయం

పెంచుకునే మార్గాలు లేవా? ఈరోజు కార్పోరేట్ విద్యా సంస్థలు, కార్పోరేట్ ఆస్పత్రులు వేల కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్నాయి. వేల కోట్లు, లక్షల కోట్ల రూపాయల రియల్ ఎస్టేట్ వ్యాపారం జరుగుతుంది. వీటి పైన పన్నులు వేసి ప్రభుత్వం తన ఆదాయాన్ని పెంచుకోలేదా?

ఇవాళ్ల సహజవనరులను వెలికితీస్తున్నారు. మళ్లీ సమస్య ప్రక్కకు పోయే ప్రమాదం ఉంటుంది. కాని ఖనిజాల వెలికితీతవల్ల ప్రభుత్వానికి ఎంత రాయిల్టీ వస్తుంది. వాళ్లు ఎంతకు అమ్ముకుంటున్నారు, లెక్కలు తీయండి. కొండలు, క్వారీలు, అడవులు ఎన్ని డబ్బులు వస్తున్నాయి. మేము ఏమంటున్నామంటే, ప్రభుత్వం ఇంక్రిమెంటలిజమ్ నుండి బయటపడాలి, అంటే గతములో ఏమి చేసింది, ఇప్పుడు ఏమిచేశాం, రేపు ఏమి చేస్తాం, అనే స్వల్పతేడా నుంచి బయటపడాలి. Incrementalism in Public Administration ఉండడంవల్లనే మన దేశంలో Anti incumbence ఉంటుంది. ఒక ప్రభుత్వంకన్నా మరొక ప్రభుత్వం ర్యాడికల్‌గా ఉండకపోవడం వల్ల ప్రజలు అవకాశం వచ్చినప్పుడల్లా అధికారంలో ఉన్న వారిని ప్రక్కకు పంపించి క్రొత్త వాళ్లను ఎన్నుకొంటున్నారు.

అందువల్ల నేను ఈ ప్రభుత్వాన్ని కోరేది, మీ ఆదాయాన్ని పెంచుకోవడానికి సహసోపేతమైన చర్యలు చెప్పండి. ఈరోజు ఆదాయాన్ని పెంచుకోవడానికి మీరు చూపుతున్నది ఏమిటి? కేంద్ర ప్రభుత్వం పైన కూడా మనం పోరాడవలసిన అవసరం వుంది. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు కె.జి.గ్యాస్ విషయంలో కేంద్రంతో బ్రంహ్మాడమైన పోరాటం జరిపారు. అఫ్‌కోర్స్ ప్రణబ్‌ముఖర్జి వినలేదు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రికన్నా అంబానికే ఎక్కువ విలువిచ్చింది, అది వేరేవిషయం అనుకోండి. కాని రాష్ట్ర ముఖ్యమంత్రిగారు గొప్పగా పోరాడారు. దానిని మేము హృదయపూర్వకంగా అభినందిస్తున్నాం.

కాని ఈరోజు మేము అడుగుతున్నదేమిటంటే, కేంద్ర ఏమి చెపుతుంది. జవహర్ లాల్ నెహ్రు అర్బన్ రీజనల్ మిషన్‌కి నిధులు కావాలంటే మీ భూగరిష్ట పరిమితి చట్టాలను రద్దు చేసుకోండి. మీ స్టాంపు డ్యూటీని 5 శాతం తగ్గించుకోండని చెపుతున్నారు. కేంద్ర ప్రభుత్వం యొక్క, ఈ ఆర్థిక విధానాలపైన, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సంబంధాల పైన కూడా గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు తన వాయస్‌ని రైజ్ చేయాలి. ఏరకంగానైతే రిలయన్స్‌కి వెతిరేకంగా కె.జి గ్యాస్ విషయంలో చేశారో అదేవిధంగా చేయాలి. ఈ సందర్భాన కె.జి బేసిన్ గ్యాస్‌ది కూడా చూడండి, మనకెంత అన్యాయం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రిగారు వ్రాసిన లేఖలు నేను చదివాను. మన కె.జి.బేసిన్ ధర రూ.2 లక్షల కోట్లు, పారిశ్రామిక పెట్టుబడులను ఈ రాష్ట్రం ఆకర్షించుకోగలుగుతుంది. ఎన్ని లక్షలాధిమందికి ఉపాధి దొరుకుతుందో మీరు ఆలోచించండి. ఈరాష్ట్రంలో ఉన్న ప్రతి నగరానికి పైప్‌లైన్ ద్వారా గ్యాస్ సరఫరా చేయవచ్చు. రూ.300 గ్యాస్ సిలెండర్‌ను వంద రూపాయలకు సరఫరాచేయవచ్చు. అంతటి లాభాలున్నయి గనుక దానిని శాసన మండలి కూడా ఏకగ్రీవంగా తీర్మానం చేసి పంపింది. కేంద్రం ఎటువైపుంది, రాష్ట్రాల పట్ల కేంద్ర ఉదాసీనత పైన కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకోవాలని మేము కోరుతున్నాము.

అలాగే, మీరు సహసోపేత పద్ధతులలో మీరు ఆదాయాన్ని సంపాధించండి. ఇవాళ్ల రెండు ముఖ్యమైన హెడ్స్‌లో ఆదాయం వస్తుంది. ఒకటి భూముల అమ్మకం, రెండవది మధ్యం. మధ్య అమ్మాకాల గురించి మీరు చెప్పండి, ప్రజలు మధ్యం త్రాగకుండా ప్రభుత్వానికి ఆదాయం వస్తుందా? త్రాగకుండా ఆదాయం పెరిగితే మేము చాలా సంతోషపడతాము. మధ్యం ద్వారా ప్రభుత్వానికి ఆదాయం పెరగవద్దని

నేను అనడం లేదు. నాకు ఆ రేట్లు గురించి కూడా తెలియదు. నేను త్రాగేవాడిని కాదు, పెద్దలు రోశయ్యగారు కూడా పొరపాటున కూడా త్రాగేవారుకాదు. అందువల్ల మాకు రేట్లు తెలియవు. కాని రూ.5 బాటిల్ మీద మీరు రూ.500 వసూలు చేసి, మీరు సంపాదించండి మా అభ్యంతరం లేదు. కాని జనం ఎక్కువ త్రాగడం ద్వారా డబ్బులు వస్తే, ఇది ఎలా ఉంది అధ్యక్షా, మీరు బాగా త్రాగి, మీ కాలెయాన్ని చెడగొట్టండి తరువాత ఆరోగ్యశ్రీ పథకం క్రింద మీకు ఆపరేషన్ చేపిస్తాం. ఏరకంగా అర్థమవుతుంది అధ్యక్షా. గత ప్రభుత్వం చేసిన పనిని మనం విమర్శించామా లేదా? గత ప్రభుత్వాన్ని మీరు మేము కలిసి విమర్శించాము కదా? అందువల్ల, ఇవ్వాళ్ల మద్యం అమ్మకాల ద్వారా ప్రజారోగ్యాన్ని పాడుచేసి, పాఠశాలలకు నిధులు కావాలంటే, ప్రజలారా ఎక్కువ త్రాగండనే పరిస్థితిలో మనం ఎందుకు ఉండాలి?

ఇవ్వాళ భూముల అమ్మకం గురించి పెద్దలు ముఖ్యమంత్రిగారు చెప్పారు. నిరర్థకమైన ఆస్తులు అమ్మితే మీకేమైనా అడ్డా? అని. మేమంటున్నాం మీరు భూముల నుండి సంపాధించండి. కాని అమ్మడమే మార్గమా? ఒక తండ్రి ఏమి చెపుతాడు. నేను ఒక అంతస్తు కడితే, నా కొడుకు రెండో అంతస్తు కడుతున్నాడని గర్వంగా చెప్పుకుంటాడు. కాని నేను కట్టిన ఇల్లు అమ్ముకుంటున్నాడని గర్వంగా చెప్పుకోలేడు. మేము ఏమంటున్నాం, భూముల నుంచి ఆదాయం వచ్చే మార్గాలు చూడండి.

ఇవ్వాళ హైదరాబాద్ నగరంలో ఉన్న భూములనే కాదు. Government State Run Corporation క్రింద ల్యాండ్ బ్యాంక్ లాగా ఏర్పాటు చేయండి. అవసరమైతే పబ్లిక్ ప్రయివేట్ పార్టిసిపేషన్ క్రింద నిధులు సంపాధించండి. సంపాధించి దానిని కమర్షియల్‌గా డెవలప్‌చేయండి. మీరు ఏ కంపెనీకి కావాలన్నా వాళ్లకు ల్యాండ్ ఇవ్వండి. ఆ కంపెనీలో 26 శాతం వాటా పెట్టుకోండి. ప్రభుత్వానికి నిధులుంటాయి. ల్యాండ్ ప్రైజెస్‌ని కంట్రోల్ చేయవచ్చు. ప్రభుత్వానికి బ్రంహ్మాడముగా ఆదాయం వస్తుంది. Social control on land ఉంటుంది. అటు రెవెన్యూ పర్పస్, ఇటు సోషల్ పర్పస్ నెరవేరుతుందని చెపుతున్నాను.

ఈ పని మీరు ఎందుకు చేయరు? చేయకుండా, ఆస్తులు, భూములు అమ్మితే, తరువాత వచ్చే ఆదాయం ఆగిపోతుంది. అందువల్ల మేము అనేది మీరు షో క్రియేటివిటీ ఇంక్రిమెంటలిజమ్‌తో పనులు కావని మేము ఈ ప్రభుత్వానికి చెపుతున్నాము. ఆదాయాన్ని పెంచుకునే నూతన మార్గాలను అన్వేషించమని చెపుతున్నాము.

ఈరోజు రాష్ట్ర ప్రభుత్వ తలసరి ఆదాయం 14 శాతం పెరిగింది. కేంద్రంలో తలసరి ఆదాయం 7.2 శాతం పెరిగింది. రాష్ట్ర వృద్ధి రేటు 10.37. కేంద్ర వృద్ధి రేటు 8.7. రాష్ట్ర పన్నుల ద్వారా వచ్చే ఆదాయం 22 శాతం దాకా పెరుగుతుంది. కేంద్ర ఆదాయం 17.6 శాతం. మరి అన్నీ పెరుగుతున్నప్పుడు, ఈ ప్రభుత్వం యొక్క వ్యయం కూడా పెరగాలి కదా. అందువల్ల మేము అడుగుతున్నాం, విద్యారంగానికి పెంచండి.

ఇవ్వాళ ముఖ్యమంత్రిగారు చాలా గొప్పవిషయం శాచ్యురేషన్ ప్రతిపధిక మీద పెన్షన్స్ ఇస్తున్నారు. శాచ్యురేషన్ ప్రతిపధిక మీద రేషన్ కార్డులను ఇస్తున్నారు. శాచ్యురేషన్ ప్రతిపధిక మీద పాఠశాలలలో సదుపాయాలు కల్పించమని అడుగుతున్నాము. ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి పాఠశాలకు త్రాగు నీరు ఇవ్వమని అడుగుతున్నాము. మేము ఏమైనా గ్ర్యాండ్ కాకతీయలో భోజనం అడుగుతున్నామా? అధ్యక్షా. ప్రతి పాఠశాలకు మధ్యాహ్న భోజన పథకాన్ని అడుగుతున్నాము. మేము ఏ గ్ర్యాండ్ కాకతీయలోనో భోజనం

అడగడం లేదు అధ్యక్షా. ప్రతి పాఠశాలకు ఒక బ్లాక్ బోర్డు కావాలంటున్నాం. ప్రతి పాఠశాలకు ఒక కంపౌండ్ వాల్ కావాలంటున్నాం, ప్రతి పాఠశాలకు ఒక టాయిలెట్ సదుపాయం కావాలంటున్నాం, ప్రతి పాఠశాలకు సరిపోయినంతమంది టీచర్లు ఉండాలంటున్నాం, ప్రతి పాఠశాలకు సరిపోయినన్ని పాఠ్య పుస్తకాలు కావాలంటున్నాం. అందువల్ల నేను అడుగుతున్నది ఏమిటంటే, ప్రతి పాఠశాలకు ఒక కంపౌండ్ వాల్, ఆ ఆస్తులను కాపాడడానికి, అసాంఘిక కార్యాకలాపాలు జరగకుండా చూడడానికి ఒక వాచ్‌మెన్. ఇలాంటి ఒక పదో, పన్నెండో అంశాలను పెట్టుకొని, ప్రతి పాఠశాలలో శాట్యూరేషన్ ప్రాతిపధిక మీద ఈ సదుపాయాలను మనం కల్పించలేమా? అని అడుగుతున్నాను. ఇది ఏమైనా అసాధ్యమా అధ్యక్షా.

అందువల్ల మన ప్రజలందరి ద్రవ్యవినిమయాన్ని చూడండి. సాక్షాత్తు, యం.యస్.ఆర్ గారే శాసన సభలో అడిగారు. మా ఆర్.టి.సికి రూ.13 వందల కోట్లు కావాలని. ఎవరైనా అధ్యక్షా, ఆయన కాంగ్రెస్ నాయకులు, ఆర్.టి.సి ఛైర్మన్, ఇవ్వాళ మేము అడుగుతున్నాం ఈ ప్రభుత్వం వచ్చినాక, ఆర్.టి.సికి రాయితీలిచ్చింది, కాదని మేము అనడం లేదు. బస్సు చార్జీలు పెంచలేదు. దానిని డెఫినెట్‌గా అప్రిషియేట్ చేస్తాం. కాని, ఇవ్వాళ కోటీ 20 లక్షల మంది ప్రజలు ప్రయాణం చేసే ఆర్.టి.సి పేరు మీద 23 శాతం పన్ను వేస్తారు. విమానయానం పైన, గతములో కూడా చెప్పాను, 4 శాతం పన్ను తగ్గిస్తారు.

మ .1.10

మీరు రాజీవ్ గాంధీ International Airport Shamshabad లో కడతారు . నార్కట్‌పల్లిలో బస్ డిపో మూసేస్తారా అధ్యక్షా . అందువల్ల RTC ని బలోపేతం చేయడం ద్వారా మీ ప్రజలకు సదుపాయం కల్పించవచ్చు . అందులో మీరు ఆరోగ్యశ్రీకి బ్రహ్మాండమైన నిధులు ఇచ్చారు, నేను ఖచ్చితంగా appreciate చేస్తున్నాను . కానీ గ్రామీణ వైద్య సేవల మీద నిధులు తగ్గాయా పెరిగాయా చెప్పమనండి అధక్షా ఈ ప్రభుత్వాన్ని . గ్రామీణ వైద్య సేవలకు నిధులు పెంచి ఆరోగ్యశ్రీకి కూడా నిధులు పెంచండి మాకు అభ్యంతరం లేదు . ఇప్పుడు కొత్తగా విశ్వ విద్యాలయాలు పెడుతున్నారు, దానికి 15 కోట్లు కేటాయించారు . నల్లగొండ విశ్వ విద్యాలయానికి మహాత్మాగాంధీ పేరు పెట్టుకున్నాం . అధ్యక్షా, మన కొడుకు పేరు గాంధీ అని పెట్టుకోము . ఎందుకంటే వాడు పనికి మాలిన వాడైతే తిట్టడం బాగుండదని . అందువల్ల గాంధీ గారి పేరు పెట్టుకున్న విశ్వ విద్యాలయంలో బిల్డింగు లేకపోతే అది గాంధీ గారికి అవమానం కాదా అధ్యక్షా . మీరు ఆలోచించి చెప్పండి మీరు ఎవరైనా ధైర్యంగా మీ కొడుకు పేరు గాంధీగారి పేరు పెట్టుకుంటారా . అయ్యో ఏమౌతుందో ఏమో వాడు తాగుబోతు అయితే కనుక తాగుబోతు అని తిట్టలేము గాంధీ గారిని .

మిస్టర్ ఛైర్మన్:- గాంధీ గారినే కాల్చారు కదా?

డా.కె. నాగేశ్వర్:-గాంధీ గారిని కాల్చారు కరెక్టే అది కానీ గాంధీ గారిని కాల్చింది గాడ్సే కద అధ్యక్షా, మీరు గమేము ఎవరం కూడా గాడ్సేకే వారసులం కాదల్చుకోలేదు అధ్యక్షా . ఖచ్చితంగా ఈ ప్రభుత్వం కూడా కాదల్చుకోలేదనే మా నమ్మకం . అందువల్ల మేము అడుగుతున్నాము మీరు విశ్వ విద్యాలయాలు జిల్లాకొకటి పెడుతున్నారు . పెట్టండి చాలా గొప్ప. కానీ పెట్టినప్పుడు ఏం చేయాలి అధ్యక్షా ఇవ్వాళ ప్రైవేట్ రంగంలో జీతం పెంచమంటే పెంచరు కానీ మేనేజింగ్ డైరెక్టర్ పోస్టు ఇవ్వమంటే ఇస్తారు . పోస్టులో ప్రమోషన్ ఉంటది కానీ జీతం మాత్రం పెరుగదు . మీరు జిల్లాకు ఒక యూనివర్సిటీ పెడితే సంతోషం . కపానీ ఈ రోజు ఉన్న సదుపాయాలేంటి అధ్యక్షా 15 వేల కోట్ల రూపాయలతో యూనివర్సిటీలు నడుస్తాయా . ఎక్కడైనా

సాధ్యమయ్యాయా . అందువల్ల మీరు విద్యా రంగం మీద ఎక్కువ ఖర్చు పెట్టండి అధ్యక్షా . ఈ దేశానికి ఒక ప్రత్యేకత ఉంది . ఆరు నుంచి అరవై నాలుగు సంవత్సరాల మధ్య వయస్సు కలవారు 62.8% ఈ దేశంలో ఉన్నారు . అందువల్ల demography dividend ఉంది . ప్రణాళికా సంఘం 11 వ ప్రణాళికలో తమ నివేదికలో చెప్పింది . If you create still the demography dividend you can earn it otherwise the demography will be the nightmare అందువల్ల demography dividend పొందాలంటే విద్యా ఆరోగ్యం పైన మీరు మరింతటగా ఖర్చు పెట్టమని అడుగుతున్నాను . అలాగే అధ్యక్షా ఇవ్వాళ కేంద్ర ప్రభుత్వం ఆరవ వేతన సవరణ నివేదిక ప్రవేశ పెట్టింది . రాష్ట్ర ప్రభుత్వ ఉదోగులు ఎదురు చూస్తున్నారు . చిదంబరం గారు మరియు ఆరవ వేతన సంఘం కూడా చెప్పింది అన్ని రాష్ట్రాలు కూడా ఇవ్వాళ ఈ వేతన సంఘం సిఫార్సులను అమలు చేసే కెపాసిటీలో ఉన్నాయని . రోశయ్య గారి సామర్థ్యం మీద మాకు పూర్తిగా నమ్మకం ఉంది . ఆయన డబ్బులు సంపాదించి తెచ్చిపెట్టనవసరం లేదు ఎందుకంటే ముఖ్యమంత్రి గారు ప్రజలలో తిరుగుతూ ప్రజలకు అనుకూలంగా వాగ్దానాలు చేస్తుంటారు . ఆ యొక్క వాగ్దానాలు అమలు చేయాల్సిన బాధ్యత రోశయ్య గారి మీద బాధ్యత ఉంటుంది . అందువల్ల మేం అనేది ఏమిటంటే ముఖ్యమంత్రి గారు ప్రభుత్వ ఉద్యోగులకు కూడ వేతన సవరణ సంఘం ఇస్తామని గతంలో వాగ్దానం చేశారు . మళ్లా ఒకసారి వాగ్దానం చేయమని అడుగుతున్నాం . ఇవ్వాళ శాసన మండలి ఒక సంవత్సరం పూర్తి అయింది . చాలా శుభ ముహూర్తం అధ్యక్షా, నాకు నమ్మకం లేకపోయినా . చాలా మంది ప్రభుత్వ ఉద్యోగులకు నమ్మకం ఉంటుంది . అందువల్ల ఈ శుభ ముహూర్తాన లక్షలాది మంది ప్రభుత్వోద్యోగులు, అధ్యాపకులకు వేతన సవరణ చేస్తామని గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు ప్రకటిస్తే మేం సంతోషంగా బయటకు వెళ్లటానికి అవకాశం ఉంటుంది . అందువల్ల మేం అడుగుతున్నది మీరు పెడుతున్న ప్రతీ పైసా పది మంది సంక్షేమానికి ఉపయోగపడాలి . అలాగే ఆదాయాన్ని తెచ్చి పెట్టాలి . చివరగా అడిగేది మీరు అయిదు పైసలు ఖర్చు లేకుండా కూడా మీరు రాష్ట్రంలో ఆదాయాన్ని కల్పించవచ్చు . ఆ రకంగా ఆలోచనలు చేయండి . ప్రాంతీయ అసమానతల గురించి రోశయ్య గారు పదకొండవ చాప్టర్‌ను ఉల్లంఘించారు . నాకు ఆశ్చర్యమేసింది . నేను ఇంటికి వెళ్లిన తర్వాత ఆర్టికిల్స్ సర్వే చదివాను . పదకొండవ ప్రణాళికలో చాప్టర్ పెట్టి చెప్పారు కదా ఆర్టికల్ సర్వేలో వస్తుందేమోనని. నాకు తెలిసినంత వరకు ఆర్టికల్ సర్వేలో దానికి పెద్ద ప్రాధాన్యత లేదు . ఇవ్వాళ రాష్ట్రంలో ఎవరినైనా వెళ్లి అడగండి ఢిల్లీకి వెళ్లి అడగండి రాష్ట్రంలో ప్రధానమైన సమస్య ఏమిటంటారు? ప్రాంతీయ అసమానతలు అంటారు . మరి ప్రాంతీయ అసమానతలు తొలగించడానికి మన ఆర్థిక సర్వేలో ఏం చెప్పారు . అసలు ఆర్థిక సర్వేల యొక్క నాణ్యతనే ప్రభుత్వం తమ ఆర్థిక సవాళ్లను గుర్తించడంలోనే ఉంటుంది . ప్రాంతీయ అసమానతలు తొలగించడానికి ప్రాంతీయ బోర్డులు ఏమయ్యాయో మనకు తెలుసు అధ్యక్షా . ఇవ్వాళ నిర్దిష్టంగా అనేక ప్రాంతాలు వెనుకబడి ఉన్నాయి . నేను నిన్న కూడా చెప్పాను 15% మండలాలలో ఇవ్వాళ 44% లోపట ఉన్నారు . మీరు 2015 నాటికి నూటికి నూరు శాతం అక్షరాశ్యత సాధిస్తామన్నారు, చాలా సంతోషం . మరి 44% లోపట ఉన్న అక్షరాశ్యతను ఎలా పూర్తి చేస్తారు అధ్యక్షా . అందువల్ల మేం ప్రభుత్వాన్ని అడిగేది మీరు గత ప్రభుత్వం ఏం చేసింది అని ఆలోచించకండి . భవిష్యత్ ప్రభుత్వాలు ఏం చేస్తాయో ఆలోచించండి . ఎప్పుడు కూడా గతాన్ని చూస్తూ చూస్తూ ఇంకా ఎంత కాలం అధ్యక్షా . అందుకే మీరు ఇంక్రిమెంటల్‌గా దాన్ని వదిలేయండి . సాహసోపేతమైన నిర్ణయాలతో ఆదాయాన్ని పెంచుకోండి మీరు పెట్టే పైసా పది మందికి ఉపయోగపడేలా ఆదాయాన్ని పెంచే విధంగా ఉండాలని ఒక నూతన ఆలోచన చేయమని ఈ ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ బి.మోహన్‌రెడ్డి:- అధ్యక్షా, రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వంలో రోశయ్య గారు కళలో కూడా ఊహించి ఉండరు . లక్ష కోట్లకు పైగా ఆర్థిక శాఖా మంత్రిగా లక్ష కోట్ల బడ్జెట్ పెట్టడం అనేది ఊహించి ఉండరు అని నేను తెలియజేస్తున్నాను . నేను పది సంవత్సరాలు కష్టపడి పాఠాలు చెప్పాను . 26 సంవత్సరాలు స్టేట్ ప్రసిడెంటుగా చేశాను . 13 మంది ముఖ్యమంత్రులను చూశాను . ఏ ముఖ్యమంత్రితో గొడవ పెట్టుకున్నది లేదు . ఇంత మంది ముఖ్యమంత్రులలో రాజశేఖర్ రెడ్డి గారి అంత మంచి ముఖ్యమంత్రిని చూడలేదు . నేను వాస్తవం చెబుతున్నాను . అధ్యక్షా, అందరు ముఖ్యమంత్రులతో మంచిగా పని చేశాను . పేరు తెచ్చుకున్నాను . నేను ఎవరితో కూడా గొడవ పెట్టుకోలేదు . అయితే ఎవరి శక్తిలో వారు మంచిగా పని చేశారు . నేను ఎవరిని కూడా విమర్శించడం లేదు . కానీ రాజశేఖర్ రెడ్డి గారి స్టైలు వేరున్నది, కథ వేరున్నది. మంచిగ పని చేస్తున్న వాళ్లను కూడా మంచిగా పని చేస్తున్నారు అంటే ముద్దెల కొడుతున్నారు అంటే నేను చేసేది ఏం లేదు అధ్యక్షా. మంచి చేస్తున్న వారిని మంచి చేస్తున్నారని చెప్పాలి . ముఖ్యంగా అధ్యక్షా బీద వర్గాల వారికి భూములు లేని వారికి భూములు, ఇండ్లు లేని వారికి ఇండ్లు, పెన్షన్ లేని వారికి పెన్షన్లు నిజంగా ఈ ఆలోచన చాలా పెద్దది . బీదవాళ్లు చాలా సంతోషంగా ఉన్నారు . ఈరోజు నాగేశ్వర్ గారు అన్నారు మీరు నమ్మకం పెట్టుకోకండి ప్రజాస్వామ్యంలో ప్రజల మనసులు మారుతూ ఉంటాయి అంటే ఈ ముఖ్యమంత్రి గారి ప్రభుత్వం మళ్లీ ఎన్నిక కాకపోతే ప్రజా సేవకు అర్థం లేదు అధ్యక్షా . నేను వేరే ఉద్దేశ్యంతో అనడం లేదు . ఎక్కడెక్కడివో స్కీంలు తీసుకు వస్తున్నారు, వాటిని అమలు చేస్తున్నారు, ప్రజలు సంతోష పడుతున్నారు . భవిష్యత్‌లో కూడా మానవులం ఆశాజీవులం కాబట్టి ఒక ఆశతో బ్రతుకుతాం కాబట్టి ఖచ్చితంగా మళ్లీ ఈ ప్రభుత్వం వస్తుందని చెప్పడంలో, ఆలోచించడంలో తప్పు లేదు . అన్ని రకాలైన వృత్తుల వారికి అనగా చేపలు పట్టే వారికి స్కీం ఉంది. BC, SC, ST లకు ఋణాలు మాఫీ, వాళ్లు కళలో కూడా ఊహించలేదు . బ్యాంకులలో తీసుకున్న ఋణాలు మాఫీ . ఈ విధంగా తీసుకున్న రక రకాల స్కీంలను ప్రజల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి గారు అన్ని జిల్లాలు తిరిగి నిజాంబాద్ జిల్లాలో మా ఊరిలో కాలువలు ఎండిపోయి ఎన్నడో మసూసుకుపోయాయి . మొన్న వచ్చి ఎత్తిపోతల పథకం మొదలు పెడితే మా ఊరిలో ప్రజల యొక్క ఆనందాన్ని నేను కళ్లారా చూశాను . మళ్లీ కాలువలు వచ్చి open అవుతాయని నేను ఊహించలేదు . కాబట్టి ఇలాంటి వండర్సు చేస్తున్నారు . అదే సందర్భంలో లక్ష కోట్ల రూపాయల బడ్జెట్‌లో apprentship teachers విధానం రద్దు చేయడం లేదని నాకు కొంచెం బాధగా ఉంది అధ్యక్షా . ఇప్పుడు ఇన్ని లక్షల కోట్ల బడ్జెట్‌లో apprentship teachers విధానం రద్దు కాకపోతే ఇంకెప్పుడు రద్దు అవుతుంది . అందరు ఉద్యోగస్థులకు జీతం ఎక్కగానే అయిదు వేలు, ఆరు వేలు direct scale start అవుతుంది . ఉపాధ్యాయుడు ముఖ్యమంత్రిని తయారు చేస్తాడు . ముఖ్యమంత్రికి చదువు చెబుతాడు కానీ ఆయనకు మాత్రమే apprentship విధానం మన రాష్ట్రంలోనే ఉంది . ముఖ్యమంత్రి గారు ఎందరో మందికి ఎన్నోరకాల వరాలు ఇస్తున్నారు . కానీ apprentship విధానం చాలా బాధగా ఉంది . జీతం ఒక్కటే తక్కువ ఉందా అంటే కాదు వాళ్లకు పెన్షన్ కూడా loss అవుతుంది . ప్రభుత్వ ఉద్యోగానికి ఎందుకు వస్తారంటే జీతం తక్కువ అయినా సరే పెన్షన్ వస్తది, gratuity వస్తది, retire అయిన తర్వాత పని చేసినందుకు కొద్దిగా ఆర్థిక సహాయం వస్తది, మంచిగా బ్రతుకొచ్చు అనే ఆశతోని ప్రభుత్వ ఉద్యోగాలకు వస్తారు అధ్యక్షా . కానీ ఇక్కడ apprentship విధానం వల్ల మేము దెబ్బ తింటున్నాం . ఆ విషయాన్ని రోశయ్య గారు ఆలోచన చేసి ఎన్నో రకాల స్కీంలు ఆలోచన చేసున్నారు Finance Minister గారు మరి ఉపాధ్యాయుల విషయంలో కూడా direct scale ఇచ్చే విధానం ఆలోచన చేస్తే రాజశేఖర్ రెడ్డి గారికి బ్రహ్మాండమైన అద్దం పడతారు అధ్యక్షా . మరి వారు చాలా బాధ పడుతున్నారు అందువల్ల ఆలోచన చేయాల్సిందిగా కోరుతున్నాను . ఇది పెద్ద మనసుతో ఆలోచన చేస్తే పెద్ద విషయం కాదు . స్కూళ్లలో టీచరు పోస్టులు, అటెండరు పోస్టులు ఖాళీ

ఉన్నాయి, చివరకు స్వీపర్ల పోస్టులు కుసాడా ఖాళీ ఉన్నాయి  కానీ భర్తీ చేయడం లేదు . రెగ్యులర్ వారిని భర్తీ చేయక పోయినా contract system ద్వారానైనా అపాయింట్ చేయాలని చెప్పి వారి దృష్టికి తీసుకు వస్తున్నాను .  పంచాయతీరాజ్ శాఖా మంత్రిగారు ఇక్కడ ఉన్నారు జిల్లా పరిషత్‌లలో  Jr.Assistant, Sr.Assistant లు ఖాళీలు ఉన్నాయి .  మండల ఆఫీసుకు వెళ్తే అటెండరు లేదు, టైపిస్టు లేదు మరి ఏ విధంగా ఆ యొక్క MDO పని చేస్తాడు .  మండలాలలో పోస్టులు ఫిలప్ చేయమని నేను చెబుతున్నానని కాదు మీరు ఆలోచన చేయండి ఇది వాస్తవమా కాదా ?  ముఖ్యమంత్రిగారేమో అనేక రకాలుగా కష్టపడి జిల్లా జిల్లా తిరిగి, స్కీములు పెట్టి అన్ని రకాలు చేస్తుంటే ఉద్యోగస్థులను భర్తీ చేయకపోతే ఇది ఏ విధంగా ప్రజా కార్యక్రమాలు అమలు అవుతున్నాయని ఆలోచించవలసిందిగా నేను కోరుతున్నాను అధ్యక్షా .

మ . 1.20

కాబట్టి స్కూళ్లల్లో పోస్టులు అటెండర్లు, స్వీపర్లు అదే విధంగా మండల ప్రజా పరిషత్‌లల్లో, జిల్లా ప్రజా పరిషత్‌లల్లో జూనియర్ అసిస్టెంట్లు,  టైపిస్టులు, రిటైరు అవుతున్నారు. రిటైరు అయిన పోస్టులు అట్లానే ఖాళీగానే ఉంటున్నాయి. కనీసం కాంట్రాక్టు బేసిస్‌లో అయినా ఫిల్ అప్ చేస్తే మళ్లీ పని నడుస్తూ ఉంటుంది. మరి ఆ విధంగా చర్య తీసుకొనవలసిన విషయాన్ని మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. విద్యా ప్రమాణాలు, పెరగాలి, పెరగాలి అంటున్నారు. టీచరుకు విద్యా బోధన  తప్ప అన్ని డ్యూటీలు వేస్తారు. విద్యా బోధన  220 రోజులు సంవత్సరానికి పనిచేయాల్సిన అవసరం వుంటే వంద రోజులు పనిచేస్తారు. మిగిలిన 120 రోజులు విద్యేతర పనులు అప్పగిస్తే ఎట్లాగా విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయనే విషయాన్ని మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. కాబట్టి అనేక రకాలైనటువంటి కార్యక్రమాలు చేస్తున్నారు కాబట్టి, ఇక్కడ ఉపాధ్యాయులకు విద్యా బోధన చేయడానికి వారిని పరిమితం చేస్తే ఖచ్చితంగా మంచి విద్యా ప్రమాణాలు రావడానికి అవకాశం వుంటుందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. పది లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు ఈరోజు మన ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారిపైన ఎంతో విశ్వాసంతో వున్నారు. కేంద్ర ప్రభుత్వం పి.ఆర్.సి. వేసింది. రాష్ట్రంలో మరి మాకు కూడా చేస్తుండొచ్చేమోననే ఆశతో ఉన్నారు ఉద్యోగస్థులు, ఉపాధ్యాయులు మరియు కార్మికులు. పోయిన పిఆర్‌సి.లో బ్రహ్మాండమైన స్కేల్స్ ఇచ్చారు. దానికి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారిని నిజంగా నేను అభినందిస్తున్నాను. మరి ఉద్యోగులు, ఉపాధ్యాయులు 14% ఫిట్‌మెంట్ మరి ఇస్తారనేటటువంటి దాన్ని 16% ఫిట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. మేము జేఏసి నాయకులుగా వెళ్లి ముఖ్యమంత్రి గారితో మాట్లాడి మరి ఒప్పందం కుదుర్చుకున్నాం . 16% ఫిట్‌మెంట్‌తో చాలా మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చాలా మంచి ఫిట్‌మెంట్ వచ్చిందనే విషయాన్ని తెలియజేస్తున్నాను. ఇప్పుడు కూడా రాబోయే ఎన్నికల సమయానికల్ల పది లక్షల మంది ఉద్యోగస్థులు, ఉపాధ్యాయులను మంచిగా చూసుకుంటే వాళ్లు కూడా మిమ్ములను మంచిగా చూసుకుంటారు. ఎందుకు చెబుతున్నానంటే వాళ్లు మంచి చాలా కీలకమైనటువంటి ఓటర్లు. మరి అన్ని ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి కాబట్టి ఉద్యోగులు, ఉపాధ్యాయ కార్మికులకు కూడా పి.ఆర్.సి. పెంచవలసి వున్నది. ముఖ్యమంత్రి గారిని డి.ఏ. గురించి మేము ఎప్పుడు అడిగినా కూడా ఒక పదహేను రోజులు అటో, ఇటో కేంద్ర ప్రభుత్వం డి.ఏ.ను ప్రకటించగానే ఎంత కష్టమున్నా సరే ప్రకటిస్తున్నారు. అట్లా ఈ ఉగాది పండుగకు డి.ఏ. మరి ప్రకటన చేస్తే ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులకు పండుగ రోజున చేదు మరియు తీపి రెండింటిని కూడా రుచి చూడడానికి వారికి అవకాశం ఉంటుంది. మరి డి.ఏ. వచ్చిందనేటటువంటి సంతోషం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులకు వుంటుందనే విషయాన్ని వారి దృష్టికి తీసుకువస్తున్నాను. కాబట్టి మరి అనేక విషయాలు ఉన్నా కూడా ఏదైనా సమయం లేదు కాబట్టి మీ ద్వారా నేను రోశయ్య గారికి ఒకటే విజ్ఞప్తి

చేస్తున్నాను. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులకు రావల్సినటువంటి సదుపాయములు వారికి సకాలంలో అందజేస్తే బ్రహ్మాండమైన రెస్పాన్స్ ఉద్యోగ, ఉపాధ్యాయ,కార్మికుల నుండి వస్తుందని, ముఖ్యమంత్రి గారికి చివరగా మరి ఎన్నో రకాల సేవలు రాష్ట్రానికి అందిస్తున్నారు. మరి ఏకీకృత సర్వీసు రూల్స్ ఉపాధ్యాయులకు లేక, మేము అనేక ఇబ్బందులు పడుతున్నాం . మీరు ఎంతో దాని గురించి కష్టపడుతున్నారు. ఆ విషయంలో ప్రధాన మంత్రి గారికి ఫోన్ చేశారు. మాతో ఢిల్లీకి వచ్చారు. మాముందే శివరాజ్‌పాటిల్ గారితో మీటింగ్ పెట్టి చర్చించారు. మీ సేవలను మేము ఎన్నటికి మరచిపోలేము. ఆ ఏకీకృత సర్వీసు రూల్స్ తీసుకుని వస్తే, ఈ రాష్ట్రంలోని నాలుగు లక్షల మంది ఉపాధ్యాయులు ఇక చరిత్రలో మిమ్ములను మరచిపోరనే విషయాన్ని మీ దృష్టిలో తీసుకువస్తున్నాను. కొందరు నాయకులు రాజశేఖరరెడ్డి గారు దేవుడా అని చెప్పి అన్నారు. ఎవరు దేవుడు సార్. గాలి మన కళ్లకు కనబడుతుందా. కనబడడం లేదు. ఎవరు దేవుడు ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో, ఈ ప్రపంచంలో నలుగురికి మంచి పనులు చేసే వాడే దేవుడు. ఆ విధంగా రాజశేఖరరెడ్డి గారికి ఈ రాష్ట్రంలో ప్రజలకు మంచి పనులు చేస్తున్నారనే విషయాన్ని మీ దృష్టికి తీసుకుని వస్తూ, రోశయ్య గారు మరి మేము చెప్పిన కోరికెలను కాస్తా దృష్టిలో పెట్టుకోవాల్సిందిగా కోరుతూ, ఈ అప్రాప్రియేషన్ బిల్లును నేను సమర్థిస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు కృతజ్ఞతలు తెలియజేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

(అంతరాయం)

మిష్టర్ ఛైర్మన్: నేను చెప్పేది ఏమంటే మినిష్టర్ గారి ఫుల్ స్టేట్‌మెంట్ తరువాత క్లారిఫికేషన్స్‌లో కొద్దిగా గైడెన్స్ వుంటుంది. కొద్దిగా క్లారిఫై ఉంటుంది. కొంచెం సహాయం జరుగుతుంది.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు: ఐదు నిమిషాలు సార్, ముగించేస్తాం .

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, వీరభద్రరావు గారు.

(అంతరాయం)

శ్రీ జూపూడి ప్రభాకరరావు: సార్, 1977 నుంచి ఈ రాష్ట్రంలో దళితులకు ఏ ప్రభుత్వాలు ఇవ్వనటువంటి అనేక రకమైన సదుపాయాలను ముఖ్యమంత్రి గారు కల్పించారు. దళితుల తరపున మాట్లాడే హక్కు కల్పించాలని నాలుగు రోజుల నుంచి కోరుతున్నాను. కనీసం రెండు నిమిషాలైన టైమ్ మాట్లాడేందుకు ఇవ్వవలసిందిగా మిమ్ములను కోరుతున్నాను. నాలుగు రోజుల నుంచి దళితుల ఘోష వినిపించడం లేదు.

(అంతరాయం)

నేను మాట్లాడినప్పుడల్లా మంత్రి గారు అని అంటారు. సార్ నేను చెబుతున్నాను సార్, ఈ బడ్జెటులో దళితులకు రూ. 1400.00 కోట్లు ఈ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, సాంప్రదాయుం ఉంది సార్ వైండింగ్ అప్ అని, మాకు అవకాశం కల్పించండి.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, వీరభద్రరావు గారు, మామూలు సాంప్రదాయం ఉన్నదనేమాట నిజమే వైండింగ్ అప్ అని. నేను కాదనడం లేదు. కానీ ఇక్కడ వున్నటువంటి composition of the House చూడండి. చాలా మంది ఉన్నారు. ఒకటి, రెండు డిఫరెన్సుతో ఉన్నారు. కనుక అది కూడా దృష్టిలో పెట్టుకుని కాంపొజిషన్‌ను దయచేసి మీరందరు సహకరిస్తే మాట్లాడినటువంటి పెద్దలందరూ చాలా విషయాలను చెప్పారు. ఏదైనా క్లారిఫికేషన్ పేరుతో మిగతా వారు ఎవరన్న అడిగితే ఒకటి, రెండు మాటలు సమాధానంగా చెప్పేదానికి ప్రయత్నం చేస్తాను. ఏది లేకుండా ఇలాగే కొనసాగిస్తే నేను చివరకు మాట్లాడగలిగింది అంటూ ఏది ఉండదు, మీకు ధన్యవాదాలు, బిల్లు పాస్ చేయండి, అని చెప్పి వెళ్లిపోవడం తప్ప . ఆందువల్ల అలా కాకుండా కొంతవరకైనా నన్ను కూడా న్యాయం చేయనివ్వండి. మీరు అందరూ సహకరించినప్పుడే అది సాధ్యం అవుతుంది.

మిస్టర్ ఛైర్మన్ : క్లారిఫికేషన్ వారే మాట్లాడతారు కదా. I will call you for clarification Veerabhadra Rao గారు.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, వైండింగ్ అప్ అనేది అపోజిషన్ పార్టీలకు ఇవ్వాలనే సాంప్రదాయం వుంది. దయచేసి మీరు అవకాశం ఇవ్వండి. ఐదు నిమిషాలు టైమ్ ఇవ్వండి సార్.

(అంతరాయం )

మ.1.30

శ్రీ వై.వి. బాబూ రాజేంద్ర ప్రసాద్ : అధ్యక్షా, గౌరవనీయులైన రోశయ్య గారు 1 లక్షా 436 కోట్ల రూపాయలతో ఘనమైన బడ్జెటును పెట్టామని ఆనందం వ్యక్తం చేశారు. మాకు కూడా ఆనందంగానే ఉంది. కాని నాణేనికి రెండో వైపు, రెండు రెట్లు, మూడు రెట్లు ఆదాయం పెరిగిందని వారే చెప్పారు. ఆ పెరిగిన దామాషాలో స్థానిక సంస్థలకు ఏ విధంగా నిధులు కేటాయించారనేది ఒక్కసారి ఆలోచించాలని కోరుతు న్నాను.

ఇంకొక్క విషయం అధ్యక్షా. రోశయ్య గారు చెప్పారు. ఒక్క పైసా పన్ను వేయకుండా రూ.1 లక్షా 436 కోట్ల బడ్జెటు తీసుకువచ్చామని చెబుతున్నారు. మేము అడుగుతున్నాం. ఈ మొత్తం డబ్బు కేంద్రం నుంచి వచ్చిన నిధులు తీసుకువచ్చి ఖర్చు చేస్తున్నారా? ఈ రాష్ట్రంలో ప్రజల మీద వేసిన పన్నుల ద్వారా వచ్చిన డబ్బు కాదా ఇది అధ్యక్షా? ఉదాహరణకు స్టాంపు డ్యూటీ మీద గతంలో సుమారు రూ.1700 కోట్లు వచ్చేవి. ఈ రోజు రూ.4 వేల కోట్లు వస్తున్నాయి. స్టాంపు డ్యూటీ ఎన్నిసార్లు పెంచారో ఆర్థిక మంత్రి గారిని ఆలోచించమనండి. ఇందాకా పెద్దలు చెప్పారు, మద్యం మీద గతంలో రూ.2,800 కోట్లు, రూ.2,900 కోట్లు రావడం చాలా గొప్పగా చెప్పుకునేవారు. ఈ రోజు అది రూ.8 వేల కోట్లు వస్తోంది. దానిని రూ.10 వేల కోట్లకు తీసుకుపోతున్నారు. వాణిజ్య శాఖా మంత్రి గారు అంతకు ముందు చెప్పారు. గతంలో 2003-04 సంవత్సరంలో రూ.11 వేల కోట్లు ఆదాయం వుంటే, ఈ రోజు రూ.22 వేల కోట్లకు రావడం, దానిని రూ.25 వేల కోట్లకు వ్యాట్ ద్వారా తీసుకుపోతున్నామని చెప్పారు. ఇవన్నీ ప్రజల నుంచి వసూలు చేస్తున్న పన్నులు

కావా అధ్యక్షా? ప్రజల మీద దారుణంగా, ఇంత అన్యాయంగా పన్నులు వేయబట్టే కదా నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయి, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అయినా మంత్రి గారు చెప్పారు.

కొన్నిటి ధరలు పెరిగినా, మిగతా ఆదాయం పెరిగింది అంటే, చంద్రబాబు నాయుడు గారు చేసిన గత సంస్కరణల ఫలితమే అని. ఇదే కాదు అధ్యక్షా. మొన్న ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ విద్యుత్, ఐటి కూడా మేము చాలా బాగా ఇస్తున్నామంటే, అది మా వల్లే అన్నారు. ఇది ఎంత అన్యాయం అధ్యక్షా? విద్యుత్ రంగంలో చంద్రబాబు నాయుడు గారు ఎన్ని సంస్కరణలు తీసుకువచ్చారు ! ఐ.టి. విషయంలో ఎంత కృషి చేశారు! ప్రపంచం మొత్తం తెలుసు. ఇంత తెలిసి కూడా చెబుతూ వుంటే ఎలా? చంద్రబాబు గారు ఆ రోజు విత్తనం నాటేరు. మొక్కకి కంచె కట్టారు. నీళ్లు పోశారు. ఎరువులు వేసి, పెంచుకుంటూ వస్తే, ఈ రోజు ఆ చెట్టుకు వచ్చిన ఫలాలను తీసుకుని, తింటూ ఈ ప్రతిభ అంతా మాదే అని చెప్పడం ఎంత అన్యాయమో దయచేసి, రోశయ్య గారు ఆలోచించండి. అంతే కాదు, ఈ రోజు ఏ రంగంలోకి వెళ్లినా మా ముద్ర ఉంది అధ్యక్షా.

ఆర్‌టిసి విషయానికి వస్తే, ప్రజల పక్షాన ఉండే ప్రభుత్వం అని చెప్పుకుంటున్నారు. ఆర్టీసీలో పండగలూ, పబ్బాలూ వస్తే, రష్ పెరిగితే ఆర్టీసీ వారు బ్లాకులో టికెట్లు అమ్ముతున్నారు. ఇది ఎంత అన్యాయం అధ్యక్షా? సినిమా హాల్సు వద్ద బ్లాకులో టికెట్లు అమ్మితే కేసులు పెడతారు. నిత్యావసర వస్తువులు బ్లాకులో అమ్మితే కేసులు పెడతారు. ఈ రాష్ట్రంలో ప్రభుత్వమే బ్లాకులో ఆర్టీసీ టికెట్సు అమ్మితే ఎవరి మీద కేసులు పెడతారో చెప్పమనండి అధ్యక్షా? ఇంతకన్న బ్లాక్ మార్కెటింగ్ విధానం ఇంకొకటి ఉంటుందా? ప్రభుత్వమే నేరుగా చేయవచ్చా?

అదేరకంగా ఇంకో చిన్న విషయం. నిజంగా రోశయ్య గారు, సిఎం గారు ఎంతో ఘనంగా ఏ విషయం వచ్చినప్పటికీ, ఎవరికి ఏమి ఇవ్వాలన్నా సరే, లక్షలలో కోట్లలో చెబుతున్నారు. ప్రజ లందరూ తన్మయత్వంలో మునిగిపోతున్నారు. పశుక్రాంతి పథకం పెట్టి లక్ష పశువులు ఇస్తామని అన్నారు. లక్ష కోట్ల బడ్జెటు పెట్టారు. అదే రకంగా లక్ష కోట్లతో ప్రాజెక్టులు కడుతున్నారు. కోటి మంది మహిళలను లక్షాధికారులను చేస్తామన్నారు. లక్ష ఎకరాలను ఆక్రమించుకోవడం జరిగింది. లక్ష కోట్ల రూపాయలను కూడా దిగమింగేరని ప్రజలు చెప్పుకోవడం జరుగుతోంది.

(ట్రెజరీ బెంచీల నుంచి అభ్యంతరాలు)

శ్రీ కె. రోశయ్య : వీరభద్రరావు గారూ, మీరు పెద్ద వారు. Is this the way to conclude?

(అంతరాయం)

శ్రీ జూపూడి ప్రభాకర రావు : అధ్యక్షా, మా మనోభావాల్ని గౌరవిస్తూ, ఒక సంవత్సర కాలం పాటు మీ నాయకత్వంలో గడిచింది. వెటర్నరీ కాలేజీ స్టూడెంట్సు పదిహేడు రోజుల్నించి స్ట్రైకు చేస్తూ, అన్నం, నీళ్లూ ఏమీ లేకుండా ఉంటే, వారి సమస్యను ముఖ్యమంత్రి గారి వద్దకు, మీ వద్దకు తీసుకువెడితే, మీరు వి.సి.తో, ఐఎఎస్ వారితో మాట్లాడి వారి సమస్యను వారి దృష్టికి తేవడం జరిగింది. అందువల్ల మీరిచ్చిన ఆపర్ట్యూనిటీని

నేను కోల్పోయాను. ఏ ప్రభుత్వం వచ్చినా, బడుగులు, బలహీన వర్గాలు, దాదాపు రెండు కోట్ల మంది దళితుల గురించి మాట్లాడుతున్నారు. మా వాయిస్ వినబడకుండా, మాట్లాడే అవకాశం రాకుండా చేస్తున్నారు. మా బాధను ఈ విధంగా వ్యక్తం చేస్తున్నాను. ఒక సంవత్సరం నుంచి ఈ అవకాశం వచ్చినందుకు, మైనారిటీల తరపున ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్రంలో సుమారు 2 కోట్ల మంది దళితులు ఉన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అనేక అంశాలు, ప్రధానంగా 30 సంవత్సరాల క్రితం 1978 నుంచి 2008 వరకూ ఎస్‌సి కార్పొరేషను సంస్థ ద్వారా ఋణాలనిస్తోంది. దాదాపు రూ.1400 కోట్లు రుణాలుగా ఇవ్వడం జరిగింది. ఈ రూ.1400 కోట్లు రాష్ట్రంలో ఎస్‌సిలు తీసుకున్న ఋణాలు సక్రమంగా తీర్చలేని పరిస్థితులున్నాయని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి, రైతులకు, మైనారిటీలకు ఋణాల నిచ్చారని, ఇందులో చాలా మంది పేద వారున్నారన్నారు. సెంట్రల్ గవర్నమెంటు బడ్జెటులో అనేకమంది ఋణాలను మాఫీ చేయడం జరిగింది.

మ. 1.40

చిన్న బడ్జెట్ రూ. 1400కోట్లది. రెండు కోట్ల మంది దళితుల తరపున ఇవ్వమంటే ముఖ్యమంత్రి గారు సహృదయంతో రూ.1400 కోట్లు ఒకసారిగా ఇచ్చారు. మా వాయిస్ ఈ సభ ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నాను. సంఘీక సంక్షేమ హాస్టల్స్ విద్యార్థిగా చదువుకొని డా.బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్స్ ద్వారా పోయిన నెల ఒకటి రెండవ తేదీల్లో సంక్షేమ బాట కార్యక్రమంలో ఎర్రగంట్లపాలెం మరియు నంద్యాలల్లోని హాస్టల్స్‌ని చూసి వచ్చాము. ఆ హాస్టల్స్‌లో కొన్నింటికి కాంపౌండ్‌వాల్స్ లేవు. బాత్ రూమ్స్ సరిగా లేవు. వీటన్నిటి గురించి చెపితే, రెనోవేషన్స్ నిమిత్తం రూ.1600 కోట్లు ఈ ప్రభుత్వం ఇచ్చింది. ప్రపంచీకరణ ద్వారా ప్రైవేటీకరణ, లిబరలైజేషన్ , గ్లోబలైజేషన్ ద్వారా పేద వర్గాలకు చాలా అవకాశలు కలగడం లేదు. వీటిని కల్పించాలని ముఖ్యమంత్రి గార్ని కోరగా 'రాజీవ్ ఉద్యోగ శ్రీ' పెట్టి పేద వర్గాల వారికి ట్రైనింగ్ కోర్సులు నిర్వహించడం జరుగుతోంది. అమర్‌నాథ్ రెడ్డి అనే ఇంజనీరింగ్ విద్యార్థి, పళ్లు అమ్ముకొనే దళిత యువకుని తండ్రి చనిపోతూ, నా ఆయుష్షు దేవుడు తీసుకొన్నాడు, నేను చనిపోతున్నాను, నీతో పుట్టిన నీ తమ్ముళ్లను చదివించమని చెప్పి చనిపోతే, ఆ కుర్రవాడు కళ్లనీళ్లు పెట్టుకొని, ఆ ఫొటో చూపిస్తే, ఆ అమర్‌నాథ్ రెడ్డి గార్కి ఆరు మాసాల ట్రైనింగ్ ఇచ్చి, ఇన్‌ఫోసిస్‌కో, సత్యం కంప్యూటర్స్‌కో ఉద్యోగం ఇచ్చిన అంశాలను చెపుతున్నాను. ఈ విధంగా దళితులు ఐటి సెక్టర్‌లో పైకి వస్తున్నారు. పెరుగుతున్న ప్రైవేట్ సెక్టార్‌లో కూడా దళితులకు అవకాశాలు కల్పించే విధంగా ముఖ్యమంత్రి గారు ప్రయత్నించడం సంతోషకరమని తెలియజేస్తున్నాను. ప్రైవేటు పరిశ్రమలకు వందలాది ఎకరాలు ఇస్తున్నారు. కాబట్టి ఆ ప్రైవేటు సెక్టర్‌లో ముఖ్యమంత్రి గారి వీరోచిత నిర్ణయం తీసుకొని ఉద్యోగాలు కల్పించాలని కోరుతున్నాను. మహారాష్ట్రలో ప్రైవేట్ సెక్టర్‌లో రిజర్వేషన్స్ ఇస్తున్నారు. ఆ విధంగానే మన రాష్ట్రంలో కూడా చేయాలని కోరుతున్నాను. జలయజ్ఞం ద్వారా బీడు భూములను వ్యవసాయ యోగ్యమైన భూములుగా చేస్తున్నారు. వ్యవసాయ కూలీలుగా మిగిలిపోయిన జాతి మా జాతి. వందల వేల సంవత్సరాలుగా వ్యవసాయ కూలీలుగా మిగిలిపోయిన జాతి మా జాతి. ఇడుపుల పాయలో తన సొంత భూమిని ముఖ్యమంత్రి గారు పేదలకు పంచేప్పుడు ఒక ముసలి దళిత యువతి రెండెకరాల భూమిని తీసుకొంటూ, కళ్ల నీళ్లు పెట్టుకొని చెప్పిన మాటలు చెపుతాను. 'ముఖ్యమంత్రి గారు భూమిని మాకు ఇస్తున్నారు. వారి భూమిని మేము తీసుకొంటే ఆయన ఎక్కడ పేదవాడైపోతాడో' అని ఆత్మ విశ్వాసంతో కళ్లనీళ్లు పెట్టుకొంది. అటువంటి జాతి మా జాతి. వ్యవసాయ కూలీలుగా మిగిలిపోతున్న మా జాతికి రెండకరాల భూమిని ఇవ్వాలని డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ దేశానికి రాజ్యాంగాన్ని ఇచ్చినప్పుడు, నేషనలైజ్ ది ల్యాండ్, ఈ ల్యాండ్‌ని నేషనలైజ్ చేయకపోతే, కొంత మంది కబంధ హస్తాల్లో ఈ ల్యాండ్ ఉంటే,

మనం రాసుకొన్న ప్రజాస్వామ్యం ఎక్కువ కాలం ఉండదు, కాబట్టి నేషనలైజ్ ది ల్యాండ్ అన్నారు. ఆ ప్రాజెక్టుల క్రింద భూములను పంచమని కూడా మేము అడుగుతున్నాము. అనేక దళిత సంఘాలు ఉద్యమాలు చేస్తున్నాయి. బాబాసాహెబ్ అంబేద్కర్ అంటారు, ఒక ధర్నా చేయలేని పని ఒక డైలాగ్ చేస్తుందని అంటారు. 30 సంవత్సరాలుగా ధర్నాలు చేసి, చేసి విసిగెత్తి పోయాము. మానవీయ కోణాన్ని చూపిస్తున్నారు. ఆ కోణంలో చూపించాలని కోరుతున్నాను. దళితులు కన్నీళ్లు పెట్టుకొంటే, దళితులు బాధపడితే, దళితులు అనూహ్యమైన నిర్ణయాలు తీసుకొంటే, ప్రభుత్వాలు మారిన తీరు గతంలో కనిపించింది. ఆ కోణంలోకి వెళ్లకుండా, దళితుల తరఫున ఉండాలని కోరుతున్నాను. చైనా, జపాన్, తైవాన్ మలేషియా వంటి దేశాలను తీసుకొంటే అభివృద్ధి అంచలంచలుగా జరుగుతోంది. అభివృద్ధి అన్నది నాణెనికి ఒకవైపు చూడకుండా రెండువైపులా ఏముందో మాకు అనవసరం, కానీ, ప్రతి అభివృద్ధి ఫలాల్లో దలితుల పాత్ర ఉండాలి, దళితుల జీవితాలకు ఉండాలని మేము కోరుకొంటున్నాము. మారు మూల ప్రాంతాల్లో ఒక 18 సంవత్సరాల పాప ప్రసవించే సమయానికి ఆసుపత్రిలో చూసేవారు లేక, ఏమి చేయాలో అర్థం కాక, అక్కడ పురుడు పోయడానికి వచ్చినటువంటి ఆమె, లాభం లేదు, తల్లి బిడ్డ ఇద్దరూ చనిపోతారంటే, ప్రక్కన ఉన్న పిల్లవాడు సెల్‌ఫోన్ తీసి 108 కి ఫోన్ చేస్తే, ఆ వ్యాన్ వచ్చి ఆసుపత్రిలో ఆమెను చేరిస్తే, అక్కడ ప్రసవం ప్రశాంతంగా జరిగింది. అక్కడ పాప కెవ్వున కేక వేస్తే, అక్కడ ఉన్న పెద్దాయన కేకవేయడం కాదు, రాజశేఖరరెడ్డి గారు అనండి, మా పాప ఆ విధంగా అంటే, ఈ రోజు ఈ దేశం ఆరోగ్యంపై దృష్టి పెడుతుంది. ఈ విధంగా రాష్ట్రంలో పుట్టిన బిడ్డను బ్రతికించుకొనే అవకాశం ఏర్పడింది. ఫెడరల్ క్యాస్ట్రో అనర్గళంగా 45 సంవత్సరాలు అధికారంలో ఉండగలిగాడంటే, ఆయన ప్రజల ఆరోగ్య విషయమ్మై దృష్టి పెట్టాడు. ఈ రాజశేఖరరెడ్డి గారు ఆరోగ్యం తోబాటు, విద్యపై కూడా శ్రద్ధ పెట్టారు. వంద శాతం అక్షరాశ్యతను సాధించడానికి మనం కేరళను ఆదర్శంగా తీసుకొంటున్నాము. ఈ రాష్ట్రంలో అక్షరాశ్యతను పెంపొందించె క్రమంలో, ఒక సైంటిస్ట్‌గా, 18 సంవత్సరాలు Ministry of Defence లోపనిచేసిన ఒక మెకానికల్ ఇంజనీరుగా, ఒక అంశాన్ని మీ దృష్టికి తేదలచుకొన్నాను. ఏదైతే ఒక వస్తువుని మనం తయారు చేస్తామో, ఏ వస్తువైతే క్వాలిటీ చెకప్ లేకుండా మనం బయటకు పంపుతామో, ఇక్కడ పెట్టినటువంటి ఈ నాలుగు సంవత్సరాల శ్రమ ఏదైతే ఉందో, ఇక్కడ పెట్టిని బడ్జెట్ ఏదైతే ఉందో, ఈ బడ్జెట్ కూడా సరైన ఫలితాలను ఇవ్వాలని, ఫలితాలిచ్చే క్రమంలో రాజశేఖరరెడ్డి గార్ని అడగని వాడే పాపాత్ముడౌతాడని చెప్పి, చెప్పని వాడే సరైన వాడౌతాడు, సమస్యను చక్కగా చెప్పగల్గి, నేను సాధించుకొన్నాను. ఎమ్.ఎల్.సి. గా అవకాశం నాకు ఇచ్చారు. నేను ఎమ్.ఎల్.సి. అయిన తరువాత, సి.ఎమ్. రిలీఫ్ ఫండ్ నుండి దాదాపు రూ. 20 లక్షలు దళితులకు ఇప్పించాను. దీన్ని నేను గర్వంగా చెపుతున్నాను. ఇటువంటి అవకాశాలు ఎంతో మందికి వస్తున్నాయి. ఏనాడో ఇందిరాగాంధీ గారు, ఇళ్లు కట్టిస్తే, నేటికి పేద ప్రజానీకం ఆమెను తలచుకొంటున్నారు. ఇప్పుడు కూడా రాజశేఖరరెడ్డి గారు రాష్ట్రంలో గుడిసె ఉండడానికి వీల్లేదని, ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టిస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పూర్తి చేయాలంటే మరో ఇరవై వేల రూపాయల చొప్పున ఇస్తే బాగుంటుందని నేను తెలియజేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ఇప్పుడు ప్రభాకర్ గారు చెప్పారు. ఇచ్చేటటువంటి నాయకుడు ఉన్నప్పుడు అడిగే అవసరం లేదు. ఇందిరాగాంధీ గారు ఉన్నప్పుడు, ఆమె Representative of Dalits, Representative of Minorities. ఇచ్చే నాయకుడు గవర్నమెంట్‌లో ఉన్నప్పుడు అడిగేదెందుకని he is representing every body, ఇటు వారు ఒప్పుకొన్నారు, అటు వారు ఒప్పుకొన్నారు. దీంట్లో వేరే అభిప్రాయం లేదు. సమయాభావం ఉంది.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఆ పార్టీ తరఫున ఎవరు మాట్లాడాలన్నది పార్టీలు నిర్ణయిస్తాయి. మీపైన బ్లేమ్ చేయడం కాదు. ఆ పార్టీ తరఫున ఎవరు మాట్లాడాలన్నది వారి పార్టి నిర్ణయిస్తుంది. ఛైర్మన్‌ని దబాయిస్తే ఎట్లా.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, 208-09 సంవత్సరానికి సంబంధించిన డిమాడ్ అమోదించాలంటే, ఆ డబ్బుని ట్రెజరీ నుండి డ్రా చేయడానికి కావాల్సిన పర్మిషన్ ఈ అప్రాప్రియేషన్ బిల్. అది లోయర్ హౌజ్‌లో నిన్న ఆమోదించడం జరిగింది. ఈ సభలో కూడా ఇంత చర్చించాల్సి ఉంటుందని నేను అనుకోలేదు. అందరూ బడ్జెట్ పేపర్స్‌ని థరోగా చూసి ఉంటారు. Appropriation is a routine thing, కాబట్టి చేస్తారని అనుకొన్నాను. చాలా మంది మాట్లాడారు. సలహాలు మంచివి ఇచ్చారు.

మ. 1.50

మామూలుగా మాకు సాధ్యమయ్యే సలహాలు కొన్ని, సిద్ధాంతపరమైన సలహాలు మరికొన్ని, ఇంకా కొన్ని విమర్శలు కానివ్వండి, అన్నీ కలసి వుంటాయి ఏదున్నా, కలగాపులగంగా. మాట్లాడినటువంటి వారంద రికీ ధన్యవాదాలు. మా ప్రభుత్వాన్ని గురించి, మా ముఖ్యమంత్రి గారి గురించి మంచి మాటలు మాట్లాడిన వారికి మాత్రమే కాదు, విమర్శలు చేసిన వారికి కూడా ధన్యవాదాలు. అందులో ఎటువంటి తేడా లేదు.

సార్, ఇప్పుడు ఆర్థిక వ్యవహారాల నిర్వహణ విషయంలో వస్తే, పెద్దలు నాగేశ్వర రావు గారు ఒక మాటన్నారు. ఎఫ్ఆర్‌పిఎఫ్ పెట్టుకుని, మేం ఎఫ్ఆర్‌పిఎఫ్ పెట్టుకున్నాం మేం ఏమీ ఇవ్వం అంటే ఎలా గనిసార్? ఇప్పుడు ఉదయం లెగవగానే, ఇప్పుడు ఈ కార్యక్రమం చేసుకోవాలి, ఈ రోజు ఈ కార్యక్రమం చేసుకోవాలి, మనకు వచ్చే జీతంలో ఎలా సద్దుకోవాలి అనే ప్లానింగ్ ఏదైతే ఉంటుందో అదే తప్ప అంతకంటే మరొకటి ఏమీ లేదు అధ్యక్షా. దానిని విత్ డ్రా చేయవలసిన అవసరం కాని, రిమూవ్ చేయవలసిన అవసరం కాని ఏమీ లేదు అధ్యక్షా.

నాగేశ్వర రావు గారు ఒక మాట చెప్పారు. చదువుకున్నా నేను ఒక పల్లెటూళ్లో పుట్టినటువంటి వాణ్ణి. నేనెక్కడో సిటీలోనో, పెద్ద చదువుకున్న కుటుంబంలోనుంచి వచ్చిన వాడినో కాదు. మా ఊర్లో తుమ్మల నాగయ్య అనే అతను వుండే వాడు. అతని పేరు కూడా చెబుతున్నాను. తన జీవిత కాలంలో అతను చొక్కా వేసుకోవడం నేను చూడలేదు. బహుశా అతను పుట్టిన సందర్భంలో తల్లిదండ్రులు ఏమైనా ఒంటి మీద గుడ్డ వేశారేమోగాని. అతను కష్టపడి 18 ఏళ్లు దాటిన దగ్గర నుంచీ ఒంటి మీద చొక్కా అంటూ వేసుకోలేదు. అంత కష్టపడి అతి సామాన్యమైనటువంటి పేదరైతు. సామాన్యుడు కూడా కాదు, పేద రైతు ఒక 10 ఎక రాల భూమి సంపాదించుకున్నాడు. ఆయనకు ఇద్దరు కొడుకులు. ఒక కొడుకు, అంటే పెద్ద కొడుకు తండ్రికి సాయంగా వ్యవసాయపు పనులన్నీ చేయడం మొదలు పెట్టాడు. తండ్రి పెద్దకొడుకు కలసి మన వాడిని చది విస్తే బాగుంటుదని ఆలోచించి, అంటే ఆ రైతు రెండవ కొడుకును, అంటే చిన్న వాడిని బాగా చదివించారు. నగరాలలో పెట్టి చదివించారు. అతను నగరాలలో చదువుకోవడం ప్రారంభించాడు. వేషం మారింది . నాచురల్‌గా హాబిట్స్ కూడా మారాయి. ఆ తండ్రి చివరి క్షణంలో చెరి 5 ఎకరాలూ ఇద్దరూ తీసుకుని, జాగ్ర త్తగా కపాడుకుని , మీ భార్యాపిల్లలను కాపాడుకోండిరాని చెప్పి ఆయన కాలగమునంలో కలిసి పోయాడు.

ఎవరైతే తండ్రితోబాటు ఉండి కష్టజీవిగా ఉండి, శ్రమపడటం నేర్చుకున్నాడో అతను తండ్రి అలవాట్లను పుణికి పుచ్చుకుని తాకు కూడా శ్రమ చేసి ప్రతి సంవత్సరం ఒక ఎకరం భూమిని కొనేవాడు. పిల్లలను చదివించుకునే వాడు. కాని తమ్ముడు ఎవరైతే ఉన్నాడో చదువుకున్న వాడు, అతను నాగేశ్వర రావు గారు చెప్పినట్లుగా ఉద్యోగం చేస్తే ఈ ఐటీ, రూ. లక్ష జీతం ఇచ్చేవారు ఎవరూ లేరు. మామూలుగా అతను పట్టణాలలో ఉండి వచ్చాడు. ఈ పల్లెవాతావరణం అతనికి గిట్టదు. నీట్‌గా డ్రెస్ వేసుకోవాలి. రోజు ఉదయం 10 గంటలకు భోజనం చేసి బస్సు ఎక్కేవాడు. టౌనుకు వెళ్లే వాడు. వెళ్లేం చేసే వాడు? ఖాళీగా ఎక్కడ కూర్చుంటాడు? అందుకని ఒక సినిమాకు వెళ్లి వచ్చేవాడు. సాయంత్రం 4 అయిన తర్వాత ఒక కాఫీ తాగి, ఇంటికి వెళ్లేప్పుడు బడలికగా ఉందని, బడలికి తీర్చుకుందుకు మందుతాగి బయలు దేరే వాడు. తిరిగి రావడానికి ఒక రిక్షా వేసుకునే వాడు. అధ్యక్షా, చూడండి. రిక్షా చేసుకుని రాత్రి 10 గంటలకు ఇంటికి వచ్చే వాడు. ఇతని 5 ఎకరాలూ, ఏడాదిలో కరిగిపోయాయి. రెండవ వాడు చదువుకోని వాడు ఒక సంవత్సరానికి ఎకరం కొని సంపన్నుడయ్యాడు.

సార్ నాగేశ్వర రావు గారూ , మీరు చెప్పినటువంటి మాట కాదని కాదు. ఎఫ్ఆర్‌బిఎమ్ లేకపోతే, ఈ రాష్ట్రానికి కేంద్ర తోడ్పాటు వస్తుందా? మీరు నా కంటే విజ్ఞానవంతులు, చదువరులు అన్నీ తెలిసినటువంటి వారు. ఈ రోజు మనం ఆర్థిక క్రమ శిక్షణ పాటిస్తున్నాం కాబట్టి, రూ. 6,830 కోట్లు వస్తోంది. ఉదారంగా సాయంగా. ఒక్క సంవత్సరంలో పొరపాటు చేస్తే ఆ సంవత్సరానికి చేరాల్సిన టోటల్ కాదు , గతంలో వచ్చినవి కూడా చెవులు పట్టుకుని గుంచి మనకు ఇచ్చేటువంటి దానిలో వారు జమ చేసుకుంటారు. కనుకనే ఈ రోజు కేంద్ర ప్రభుత్వం గాని, రిజర్వుబ్యాంకు గాని, ప్లానింగ్ కమిషన్ గాని ఒక గౌరవ స్థానంలో పెట్టి, ఆదర్శంగా ఏదైనా ఆదర్శంగా తీసుకోవాలని ఎందుకు చెబుతున్నారు? మనం ఈ పరిస్థితిలో ఉన్నాం కాబట్టి. కనుక దయచేసి ఎఫ్ఆర్‌బిఎమ్ లేకపోతే నేను కూడా పాతపద్ధతిలో ఉండే వాడినే.

అప్పుతేవాలంటే, మీకు తెలుసు ఎఫ్ఆర్‌బిఎమ్‌లో ఉండే కండిషన్సు ప్రకారం ఏదో ఒకటి తీసుకు రావాలి. వెనుకలా కాదు. కొందరు చెప్పినట్లుగా , మిమ్మల్ని చూసి ఎవడు అప్పు ఇస్థాడయ్యా? అందులో నిన్ను చూసి ఎవడిస్తాడు? మమ్మల్ని చూసి అప్పిచ్చాడు. మేం బాగా తెచ్చామని మాట్లాడిన వారు కూడా ఉన్నారు. నిజమే , మంచి చురుకైన వారు, అందగాళ్లు కాబట్టి వారిని చూసి అప్పిచ్చారు. నేను కాదనను. కాని అప్పు తెస్తే అప్పుడు కూడా తప్పని నేను అనలేదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా అనేక సార్లు చెప్పాను . మళ్లా రిపీట్ చేస్తున్నాను. అప్పు తేవడం తప్పు కాదు రాష్ట్ర ప్రభుత్వాలు. తెచ్చుకోకుండా కుదరదు. డెవెలప్ అవుతున్న కంట్రీస్‌లో గాని, డెవెలప్ అవుతున్న రాష్ట్రాలు కాని, మనకున్నటువంటి రీసోర్సెస్ మీద ఆధారపడితే చాలదు. అప్పు తెచ్చుకోవాలి. కాని, తెచ్చుకున్నటువంటి అప్పును ఆస్తిగా కన్వర్ట్ చేసుకోవాలి. క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ మీద పెట్టాలి. అంతేగాని అప్పు తెచ్చి పాతబాకీలకు వడ్డీ కట్టడం కోసం , మంచి సోప్పు కొనుక్కునే దాని కోసం , 35 సిగిరెట్ తాగేదానికోసం , సెంటు లేకపోతే పర్ఫ్యూం ఏదో కొనుక్కోడానికి ఖర్చు పెడితే , కొంపలు అయిపోతాయి. మా వాదన అది. నేను మీకు డేటా కూడా ఇస్తాను. గతంలో ఏం జరిగింది? ఈ నాలుగేళ్లలో ఏం జరిగింది? ఈ నాలుగు సంవత్సరాలలో లయబిలిటీ ఎసెట్సు రేషియో ఎలా పెరిగింది? ఎందుకు పెరిగింది? నేను మీరు అనుమతిస్తే వివరాలు చెప్పడానికి తయారుగా ఉన్నాను.

సార్, అధిక పన్నులు వేయకుండా అంటే, ఒకసారి రాజేంద్ర ప్రసాద్ గారు ఏదో అన్నారు. ఈ ఆదాయం అంతా ఎలా పెరిగింది? జనం పన్నులు కట్టబట్టి కదా అని. అందులో ఎలక్ట్రిసిటీని గురించి కూడా చెప్పారు. అది గాక , ఆర్థిక వ్యవహారాల నిర్వహణలో చంద్రబాబు నాయుడు గారు వేసిన ఫౌండేషన్ మీద మీరు కట్టారు. లేకపోతే మీరు ఎక్కడ వుండే వారని? రాజేంద్ర ప్రసాద్ నీవు అలా అనుకోవడం న్యాయమే. లేకపోతే నీవు ఎక్కువ కాలం అక్కడ వుండలేవు. వాస్తవాలు తెలిస్తే నీకు కష్టం .

సార్, రాష్ట్రంలో విద్యుత్ వ్యవహారాల నిర్వహణ తీసుకుందాం . లాస్ట్ ఫోరియర్సులో భారత దేశంలో ఎపిట్రాన్స్‌కో ఎఫిషియంట్ మేనేజ్‌మెంట్‌లో నెంబర్ వన్‌గా ఉంది. మరే రాష్ట్రం అయినా ఉందా? గత 9 ఏళ్ల కాలంలో ఎఫిషియన్సీ గురించి ఏదైనా ఒక అవార్డు వచ్చిందా? 2000 సంవత్సరంలో పన్ను రేటు టారిఫ్ పెంచుతూ వుంటే, కమ్యూనిస్టుపార్టీ, రైతులు, ప్రజా సంఘాలు , కంన్స్యూమర్సు, కాంగ్రెసు పార్టీ అన్ని పార్టీలూ కూడా కలిపి , పెంచవద్దండీ, పెంచకుండా నడపండని చెబితే, నేను పెంచి తీరతాను, పెంచవలసిందే, లేకపోతే కుదరదు. నేను రిఫార్మ్సు పెట్టాను అన్నారు. రిఫార్మ్సు పెట్టడం రేటు పెంచడానికి కాదు. అయినా వాదించి పెంచడం జరిగింది.

దాడి వీర భద్ర రావు గారికి నేను ధన్యవాదాలు తెలుపుతున్నాను. బెటర్ లేట్ రియలైజేషన్. కాబట్టి ఆ రియలైజేషన్ కోసం వాస్తవాలను కూడా చూడటం అప్రిషియేట్ చేయడం నేర్చుకోండి. సార్, అప్పుడు టారిఫ్ పెంచి 28.74 ట్రాన్సిమిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ లాసెస్ ఉండేవి. ఒక్క పాయింట్ ట్రాన్సి మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్‌ను రెడ్యూస్ చేయగలిగితే, రాష్ట్రానికి దుర్వినియోగం చేయబడిన ఆ రూ. 200 కోట్లు ఆదా చేసుకునే వారం అవుతాం. సార్, మేం వచ్చిన తర్వాత, ఈ నాలుగేళ్లలో గ్రాడ్యుయల్‌గా హియరాఫ్టర్ హియర్ ఎఫెక్టివ్ మేనేజ్‌మెంట్ ద్వారా టి అండ్ డి లాసెస్‌ని రఫ్‌గా 19.5 లేక 19.6 తీసుకు వచ్చాం . ఎక్కడ 28 ? ఎక్కడ 19? అంతేకాదు, ఇండస్ట్రియల్ సెక్టారుకు భారత దేశంలో కెల్లా లోయెస్టు టారిఫ్ ఉన్న రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్.

రాష్ట్రంలో , ఇండస్ట్రీస్ వస్తున్నాయి, పెట్టుబడి వస్తోంది అంటే ఎందుకు వస్తోంది? టెక్స్‌టైల్ మిల్సు, మామూలుగా స్పెషల్ టారిఫ్ ఇచ్చి భారత దేశంలో ఎ్కకడా లేనటువంటి లోయెస్ట్ రేటు ఇచ్చి, ఇవెన్ డొమె స్టిక్ కన్‌స్యూమర్సుకు కూడా పెంచకుండా, పేదవారికి 10 రూపాయలు ఒక బల్బు ఉంటే అది టారిఫ్‌లో తగ్గించి ఇస్తున్నాం . అన్నింటికంటే ముఖ్యంగా , రైతాంగానికి 7 గంటల పాటు ఉచిత విద్యుత్తు ఇస్తామని రాజశేఖర రెడ్డిగారు ఒక తపస్సు చేసి చెప్పినటువంటి మునీశ్వరుడులాగా ప్రజలకు వాగ్దానం చేసి, 2004, మే, 14 వ తేదీన ఏ క్షణంలో అయితే ప్రమాణ స్వీకారం చేశారో వెంటనే సంతకం పెట్టిన ఫైలు ఫ్రీ పవర్ ఫర్ రైట్స్. బహుశా ఈ రోజు రాష్ట్రంలో 24, 25 లక్షల మంది పంప్‌సెట్ హోల్డర్సు ఈ రోజు 7 గంటలు ఫ్రీ పవర్ పొందుతున్నారు. సార్, ఫ్రీ పవర్ ఇచ్చి, పవర్ టారిఫ్ పెంచకుండా , సమర్థత పెంచబట్టే ? ఈరోజు దేశంలో నెంబర్ వన్‌గా కంట్రీలో 4 లేక 5 అవార్డులు తెచ్చుకుంటున్నాం, రివార్డులు తెచ్చుకుంటున్నామని తెలియజేస్తున్నాను. అంతే గాకుండా, బయట ఫ్రీ పవర్‌లో కొన్ని ఇబ్బందులు వస్తే, రూ. 8.50 లేక రూ. 9.00 పెట్టి ఒక రోజు కొన్నటువంటి సందర్భాలున్నాయి.

మ . 2.00

అంత ఖర్చుపెట్టికూడా వ్యవహారాలు మ్యానేజ్ చేసుకున్నాం. అలాగే, ఆర్థిక రంగానికి వస్తే, 2003-04 పరిస్థితి ఏమిటంటే, రూ.2,961 కోట్ల రెవెన్యూ లోటు వుంది. రాజేంద్ర ప్రసాద్ గారు మీరు ప్రత్యేకంగా నోట్ చేసుకోవాలి. దానిని 2004-05లో మీరు ఒక నెలా పదిహేను రోజులు నడిపించిన తరువాత మేము వచ్చాము. అయినప్పటికీ కూడా మీరు వేసిన ఫౌండేషన్స్ మీద నడక సాగాల్సి వచ్చింది. కాబట్టి 2004-05లో రూ.2,961 కోట్ల నుంచి రూ.2,545 కోట్లకు తగ్గించాం. ఒక్క సంవత్సరంలో ఎంత తేడా తీసుకువచ్చామే చూడండి. 2005-06లో సింపుల్ రూ.64 కోట్ల రెవెన్యూ లోటుకు తీసుకురాగలిగాం. ఇది సాధారంగా ఎవరికీ సాధ్యం కాదు.

మా ప్రభుత్వంలో డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు ఎంతో ఉదారంగా ప్రామీసెస్ చేస్తున్నప్పటికీ కూడా, మీరు ఒకటి గుర్తుపెట్టుకోండి. ఎక్కడ ఎవరు ఏదడిగితే అది ఇస్తాడని అంటారు. నిజమే కాని, మనస్సులో వారికి ఉంది ప్రతిక్షణం నాకు చెప్పేది. ఏ ఎక్స్‌పెండీచర్ గురించి మేము మాట్లాడుకున్నా కూడా, అన్నా ఎఫ్.ఆర్.బి.యం కండీషన్స్ వైలెట్ కాకుండా చూడండి. రెవెన్యూ డెఫిసిట్ జాగ్రత్తగా చూసుకోండి. రెవెన్యూ డెఫిసిట్టు గ్రాడ్యూవల్‌గా తగ్గిపోవాలి. మనం చేసే ఏ పనైనా ఆ రెండు, రెండు కళ్లుగా పెట్టుకొని చేయడనే మాట ప్రతిరోజు మాట్లాడుకుంటూ ఉంటాం.

అందువల్లే 2005-06లో రూ.64 కోట్లకు తీసుకొని రాగలిగాం. 2006-07లో అసలు రెవెన్యూ లోటంటూలేకుండా, రూ.2,807 కోట్లు రెవెన్యూ మిగులు తీసుకువచ్చాము. ఎక్కడ రూ.2,961 కోట్ల లోటు, అలాంటిది, రూ.2,807 కోట్లు మిగులుకు తీసుకువచ్చాం. ఇది సాధారణమైన విజయమా? రాజెంద్ర ప్రసాద్‌గారు మీరు చెప్పండి. మీరు అప్రీషియేట్ చేయరా దీనిని, ఈ ఫిస్కల్‌మేనేజ్‌మెంట్‌ని మీరు అప్రీషియేట్ చేయడానికి ఇష్టపడకపోయినా, మీ మనసులోనైనా అంగీకరిస్తారు. ఇవ్వాళ దేశం మొత్తం మీద ఏ రాష్ట్రంలో కూడా.........(మైక్ కట్ అయ్యింది.)

శ్రీ పొగాకు యాదగిరిః ప్రభుత్వ ఆస్తులు అన్నీ అమ్ముకున్నారు.

శ్రీ కె.రోశయ్యః యాదగిరిగారు తొందరపడకండి, వాటి విషయం కూడా చెపుతాను. నేను స్లిప్పై వెళ్లిపోతానని అనుకోకండి. ప్రభుత్వ ఆస్తుల అమ్మకం ఎప్పుడు మొదలయ్యింది. జి.వో ఎప్పుడు ఇచ్చారు, ఏ డేటుకి అమ్మారు. ప్రతీ మాటకు జవాబు చెబుతాను తొందరపడకండి. నేను యాదగిరికి మంచి స్నేహితుడిని. ఇలా రెవెన్యూ డెఫిసిట్‌ని తగ్గించాము. ఈ సంవత్సరం మీరు చూశారు, రెవెన్యూ మిగులు చూపించాము. 2009 మార్చి 31 కి ఈ రకమైన మేనేజ్‌మెంట్‌వల్ల కేంద్రం నుంచి రూ. 6,830 కోట్లు వస్తుంది.

అంతేకాకుండా, అప్పులు గురించి మాట్లాడారు. చాలా అప్పులు తెస్తున్నారు, స్తుతిమించి అప్పులు తెస్తున్నారన్న వాళ్లు కూడా ఉన్నారు. ఈ వార్షిక ఆదాయం, ఉత్పత్తి వీటి అన్నింటిలో పర్సెంటేజ్‌గా చూస్తే, ప్రతి సంవత్సరం మేము చేస్తున్న అప్పు, గత సంవత్సరం కంటే 2004-05 కంటే 2005-06 లో తగ్గించాము. 2005-06 కంటే 2006-07 లో ఇంకా తగ్గించాము. 2006-07 కంటే 2007-08లో ఇంకా కొంచెం తగ్గించాము. అంటే గ్రాడ్యూవల్‌గా తీసుకురావడాన్ని తగ్గించుకోగిలిగాం.

అంతేకాకుండా, 2000-01 నుంచి 2003-04 వరకు 4 సంవత్సరాల కాలంలో ఆ నాటి ప్రభుత్వం చేసిన అప్పు రూ. 29,103 కోట్లు. 2004-05 నుంచి 2007-08 జనవరి వరకు మా నాలుగేళ్ల పీరియడ్‌లో మేము చేసిన అప్పు రూ. 22,748 కోట్లు. నేను ఇందాక చెప్పాను, ఆదాయం దానంతట అది పెరుగుతుందని. ప్రజలు కావలసినంత సొమ్ము చార్జీల రూపంలో కడుతున్నారు, అవన్నీ వసూలు చేసుకుంటున్నారని అన్నారు. రూ. 29,103 కోట్లు ఆ రోజుల్లో అప్పు చేస్తే, మేము రూ. 22,748 కోట్లు తెచ్చాము. సంపద పెరుగుతూవుండీ, అప్పు తేవడంలో కూడా తక్కువ చూపిస్తున్నాం.

శ్రీ వై.వి.బాబూ రాజేంద్రప్రసాద్‌: ఆదాయం వచ్చినప్పుడు, అప్పులెందుకు తెస్తున్నారు?

శ్రీ కె.రోశయ్య: ఈ ఆర్థిక క్రమశిక్షణలో ఎన్నో కార్యక్రమాలు తీసుకుంటున్నాము. ఉన్న కార్యక్రమాలకైతే అప్పులు అక్కరలేదు, మీరు అన్నట్లు కొంత సొమ్ము బ్యాంక్‌లో వేయవచ్చు.

శ్రీ దాడి వీరభద్రరావు: మొత్తం లక్ష కోట్ల రూపాయలు అప్పు చూపిస్తున్నారు సార్‌.

శ్రీ కె.రోశయ్య: వీరభద్రరావుగారు, అప్పు ఫైనాన్స్‌ మినిష్టర్‌గా మీరు తెచ్చినా, నేను తెచ్చినా, ఇంకొకరు తెచ్చిన టోటల్‌కి కలుపుతారు. ఈ అప్పు వీరభద్రరావుగారి ఖాతాలో, ఈ అప్పు రోశయ్యగారి ఖాతాలో అని వ్రాయరు, . స్టేట్‌ గవర్నమెంట్‌ టోటల్‌కి కలిపి చూపిస్తారు.

శ్రీ దాడి వీరభద్రరావు: 60 వేల కోట్లు వస్తాయా?

శ్రీ కె.రోశయ్య: నేను ఆ ఫిగర్స్‌ కూడా ఇస్తాను. ఇది క్రమక్రమంగా తగ్గించాం. 2009 మార్చి 31 నాటికి మనకు మామూలుగా ఫిజికల్‌ డెఫిసిట్‌ మన రాష్ట్ర స్థూల ఆదాయానికి మూడు శాతానికి లోబడి ఉండాలి. అది సంపూర్ణంగా సాధించామని చెప్పడానికి సంతోషి స్తున్నాను. రెవెన్యూ డెఫిసిట్‌ జీరోకి తీసుకురావాలి. అది రెండు సంవత్సరాల ముందుగానే జీరో కాదు revenue surplus తీసుకొనిరాగలిగాము.

ఈ సందర్భంలో ఒక మాట మనవి చేస్తున్నాను. 1993-94 లో కూడా నాకు ఫైనాన్స్‌ చూసే అవకాశం కలిగింది. నేను అంతకుముందు ప్రజంట్‌ చేసిన బడ్జెట్స్‌ గాని, వెనుకాముందు ఎప్పుడూ కూడా revenue surplus ఉన్న బడ్జెట్‌ను మరలా మేము వచ్చిన తరువాత ప్రజెంట్‌ చేశామే తప్పా, ఈ మధ్య కాలంలో ఒక్క రూపాయి రెవెన్యూ మిగులు ఉన్న బడ్జెట్‌ను కూడా నేను చూడలేదు. ఇది ఎవరినీ తప్పుపట్టడానికి కాదు. నిర్వహణలో ఒక్కొక్కరిది ఒక్కొక స్టైల్‌. 1993-94 సంవత్సరంలో రూ.238 కోట్లు revenue surplus, మరలా ఇప్పుడు revenue surplus తీసుకొని రాగలిగాము.

అంతేకాకుండా, ఎఫ్‌.ఆర్‌.బి.యం చెప్పినట్లుగా మేము అప్పుగా తెచ్చిన ప్రతి రూపాయిని ఆస్థిగా మలచాము. 2004-05 నుంచి 2007-08 వరకు దాదాపు రూ.27,200 కోట్లు అప్పుగా తెచ్చి, ఇదే కాలానికి ప్రభుత్వ మూలధనం రూపములో, ఇప్పుడు కంపేరటీవ్‌గా ఏమిటంటే, తెచ్చిన అప్పును ఎసెట్‌గా

మార్చుకోవాలి. అది మంచి ఆర్థిక పద్ధతి. తెచ్చిన రూపాయిని రెవెన్యూ ఖర్చులో పెట్టి, ఆస్థిని తగ్గించుకుంటే నష్టపోతాం. మేము తెచ్చిన అప్పు కంటే, ఈ నాలుగు సంవత్సరాలలో ఆస్తులు రూ.35,893 కోట్లకి కాపిటల్ ఎక్స్‌పెండీచర్ పెట్టగలిగాము, కావాలంటే, ఇయర్ వైజ్‌గా కూడా వివరాలు ఇస్తాను.

అంతేకాకుండా, ఈ సంవత్సరం 2008-09కి రూ.1,00,436 కోట్లు కాగా ఇందులో ప్రణాళికా వ్యయం రూ.48,551 కోట్లు, ప్రణాళికేతర వ్యయం రూ.51,885 కోట్లు. ఇది ఎప్పుడు కూడా ప్లాన్ మీద పెట్టే ఎక్స్‌పెండీచర్ అభివృద్ధికి ఉపయోగపడుతుంది. నాన్-ప్లాన్ ఎక్స్‌పెండీచర్ మామూలు ఖర్చులకు పనికి వస్తుంది తప్పా, రాష్ట్ర ప్రగతికి గాని, అభివృద్ధి కార్యక్రమాలకుగాని ఉపయోగపడదని మనవిచేస్తున్నాను.

2008-09 బడ్జెట్ అంచనాల ప్రకారంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం రూ.70,927 కోట్లు. ఇందులో రూ.1,00,436 కోట్లు ఎట్లా పెట్టారనేదానికి చెపుతాను. కేంద్రం మన దగ్గర నుండి వసూలు చేసే పన్నులలో, మన రాష్ట్ర వాట మరియు సెంట్రల్ గ్రాంట్స్ కలిపి రూ.24,187 కోట్లు వస్తుంది. రాష్ట్రానికి పన్నుల రూపంలో వచ్చే ఆదాయం రూ.37,866 కోట్లు, అంటే ఈ పన్నులు ఎలా వచ్చాయంటే, అమ్మకం పన్ను ద్వారా రూ.24,887 కోట్లు, అబ్కారీ ఆదాయం రూ.4,991 కోట్లు, మోటారు వాహనాల పన్ను ద్వారా రూ.2,290 కోట్లు, స్టాంపులు రిజిస్ట్రేషన్లు రూ.4,537 కోట్లు, రాష్ట్ర పన్నేతర ఆదాయం రూ.8,873 కోట్లు వస్తుందని అంచనా వేశాము. అలాగే దీంట్లో కేటాయింపులు గ్రామీణాభివృద్ధికి, పంచాయితీ రాజ్ ఇనిస్టిట్యూషన్స్‌కి కూడా కలిపి, గ్రామీణాభివృద్ధికి రూ.26,439 కోట్లు కేటాయించాము.

మ .2.10

సార్, ఇందులో 26 వేల 439 కోట్లు కేటాయించాము . ఈ యొక్క 26 వేల 439 కోట్లలో దేనికి ఎంత అనేది కూడా వ్యవసాయానికి 16 వందల 66 కోట్లు, నీటి పారుదల రంగానికి 16 వేల 500 కోట్లు, వ్యవసాయ అనుబంధ రంగాలకు 1 వెయ్యి 57 కోట్లు, గ్రామీణాభివృద్ధికి 4 వేల 831 కోట్లు, వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ 2 వేల 835 కోట్లు, సంక్షేమ రంగానికి 5 వేల 545 కోట్లు ఇందులో సాంఘిక సంక్షేమానికి 22 వందల 48 కోట్లు . గిరిజన సంక్షేమానికి 894 కోట్లు, వెనుక బడిన తరగతుల సంక్షేమం కోసం 895 కోట్లు, అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం కోసం 180 కోట్లు, మహిళా శిశు సంక్షేమం కోసం 13 వందల 28 కోట్లు కేటాయించడం జరిగింది . అలాగే Human resources development కానివ్వండి, Education కానివ్వండి, Health కానివ్వండి ఇవన్నీ కలిపి 16 వేల 34 కోట్లు . ఇందులో విద్యకు 10 వేల 685 కోట్లు . ఇక్కడ ఉన్నటువంటి విద్యాధికులైన ఉపాధ్యాయులు కానీ మిగిలినటువంటి మేధావులందరు కూడా గుర్తు పెట్టుకోవాలి విద్యకు 10 వేల 685 కోట్లు . వెనుకటివి కూడా కంపారిటివ్‌గా నాలుగు వేలు కూడా ఇస్తాను, మా నాలుగు వేలు కూడా ఇస్తాను . వైద్యం, ఆరోగ్యం 3,369 కోట్లు, పోషకాహారం 19 వందల 80 కోట్లు . అలాగే పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధి , పట్టణాభివృద్ధి వీటన్నింటికీ సంబంధించి ఇవన్నీ కూడా ఉన్నాయి . రాబోయే నాలుగు సంవత్సరాలలో ఈ కార్యక్రమాలను successful గా అమలు చేసుకొని రాష్ట్రం ఇతోధికమైనటువంటి ప్రగతిని సాధించాలని చెప్పి ఆలోచన చేస్తున్నాం .

సార్, కొన్ని కంపారిటివ్ ఫిగర్సు తమకు ఇస్తాను . Approved Plan Outlay of State Governments భారత దేశంలో మనం ఒక్కరమే కాదు కదా చాలా రాష్ట్రాలు ఉన్నాయి కొన్ని రాష్ట్రాలు ఎలా ఉన్నాయి, ఏం చేశాయి అన్నది నేను చూపిస్తాను . ఆంధ్రప్రదేశ్ 2004-2005 లో 12 వేల 790 కోట్లు మన

పూర్తి ప్లాన్ సైజు. 2005-2006 లో 15 వేల 651 కోటి . 2006-2007 లో 20 వేల కోట్లు . 2007-2008 లో 30 వేల 500 కోట్లు . 2008-2009 లో ఇప్పటికే 48 వేల పై చిల్లర కోట్లు . సార్ UP మన కంటే ఎంత పెద్ద రాష్ట్రం . UP చూడండి 2004-2005 లో 9 వేల 662 కోట్లు మనదేమో 12 వేల 790 వారిదేమో 9 వేల 662 కోట్లు . 2005-2006 లో మనది 15 వేల 651 కోటి UP మాత్రం 13 వేల 500 . అలాగే 2006-2007 లో మనది 20 వేల కోట్లు . UP వాళ్లది 19 వేల కోట్లు . 2007-2008 లో మనది 30 వేల 500 వారిది 25 వేలు. మహారాష్ట్ర మనకంటే సంపన్నమైన రాష్ట్రం . దేశంలో financial గా capital city of the country గా పిలుచుకునే మహరాష్ట్రలో 2004-2005 లో 9 వేల 447, తర్వాత సంవత్సరం 11 వేలు, మూడవ సంవత్సరం 14 వేల 829, నాల్గవ సంవత్సరం మనది 30 వేల 500 అయితే వాళ్లది 20 వేల 200. అలాగే ఆర్థికంగా చాలా పుష్టివంతమైన రాష్ట్రం కర్నాటక . ప్రజానీకం తక్కువ, ఆదాయం ఎక్కువ . కానీ ఆ రాష్ట్రం కూడా ప్రణాళికా రంగానికి వచ్చే సరికి మనకంటే చాలా తక్కువగా ఉంది . Even Gujarat also దేశంలో సంపన్నమైనటువంటి రాష్ట్రాలు, పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రాలు అని అందరం కూడా అనుకునేటటువంటి రాష్ట్రం . గుజరాత్‌లో కూడా మనకంటే తక్కువ ఉంది . తమిళనాడు, మధ్యప్రదేశ్ , రాజస్థాన్, బీహార్ మరియు వెస్ట్ బెంగాళ్ రాష్ట్రాలు కూడా మనకంటే తక్కువగా ఉన్నాయి . Plan approval మాత్రమే కాదు plan implementation లో కూడా percentage wise గా తీసుకున్నప్పటికి కూడా నేను ఫిగర్సు ఇవ్వగలను . మాకంటే ముందు నాలుగేళ్లు, మా నాలుగేళ్ల పీరియడ్‌లో కూడా ఏ రేషియోలో ఖర్చు పెట్టాం అన్నది కూడా . అలాగే net borrowings మనం బాగా use చేసేటప్పుడు 10 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంటే మనం చెల్లించవలసిన డబ్బు Rs.2000/-, 2,500/- ఉంటుంది . ఇది పోను భారత దేశంలో ఎంత . ఆ విధంగా లెక్క వేసినప్పుడు next borrowings 1999-2000 సంవత్సరంలో 5 వేల 209 కోట్ల 2 లక్షలు . దీంట్లో cspitsl expenditure చూడండి నాగేశ్వరరావు గారు 5 వేల 209 కోట్ల 2 లక్షలు అప్పు అంటే చెల్లింపులు పోను మిగిలింది దాంట్లో capital expenditure 19 వందల 92 కోట్ల 22 లక్షలు. అలాగే 2000-2001 లో net borrowing 65 వందల 36 కోట్ల 92 లక్షలు కానీ capital expenditure 2 వేల 723 కోట్ల 53 లక్షలు . మూడవ సంవత్సరం అనగా 2001-2002 లో net borrowings 68 వందల 41 కోటి 26 లక్షలు, capital expenditure 3 వేల 99 కోట్ల 96 లక్షలు . 2002-2003 లో 7 వేల 590 కోట్ల 98 లక్షలు net borrowings, capital expenditure only 37 వందల 96 కోట్ల 7 లక్షలు . 2003-2004 లో net borrowings 8 వేల686 కోట్ల 93 లక్షలు, capital expenditure 4 వేల 250 కోట్ల 87 లక్షలు . అంటే ఈ అయిదు సంవత్సరాల పీరియడ్‌లో కూడా net borrowings 34 వేల 865 కోట్ల 11 లక్షలు కానీ capital expenditure పెట్టింది 15 వేల 853 కోట్ల 63 లక్షలు .

అలాగే మేము ఇప్పుడు అయిదవ సంవత్సరంలో ఉన్నాం కదా మా చరిత్ర కూడా మీరు వినవలసిన అవసరం ఉంది . 2004-2005 లో net borrowings 7 వేల 622 కోట్ల 93 లక్షలు, capital expenditure 5 వేల 414 కోట్ల 23 లక్షలు . 2005-2006 లో net borrowings తగ్గించుకున్నాం 4 వేల 14 కోట్ల 34 లక్షలు, capital expenditure 7 వేల 661 కోటి 68 లక్షలు. 2006-2007 లో 5 వేల 13 కోట్ల 88 లక్షలు net borrowings, capital expenditure 9 వేల 904 కోట్లు . 2007-2008 revised estimates ప్రకారంగా net borrowings 8 వేల 466 కోట్ల 54 లక్షలు but capital expenditure 12 వేల 912 కోట్ల 33 లక్షలు . 2008-2009 అంటే next year కు మేము propose చేసినటువంటి net borrowings estimates లో ఉన్నది 9 వేల 705 కోట్ల 14 లక్షలు, capital expenditure 17 వేల 851 కోట్ల 84 లక్షలు పెట్టబోతున్నాం . సార్ మా percentage చూస్తే వారిది lowest is 38% , మాది highest is 50%. మాది

lowest is 71%, highest is 197%, next comes 190, దాని తర్వాత 183, దాని తర్వాత 152, 154 ఇలా ఉన్నాయి . ఒకవేళ ఎవరు ఏం మాట్లాడినా కూడా ఈ ఫిగర్సు తప్పు కాదు కదా? మీ హయాంలో మీరు పబ్లిష్ చేసిన డాక్యుమెంట్సు నుంచి, మేం వచ్చినప్పటి నుంచి మేం annual గా పబ్లిష్ చేస్తున్నటువంటి అఫీషియల్ డాక్యుమెంట్సు నుంచే మేం ఈ వివరాలను చెప్పడం జరిగింది .

శ్రీ దాడి వీరభద్రరావు:- 90 వేల కోట్ల రూపాయలు ఇచ్చారు . తర్వాత గ్యారంటీ ఇచ్చింది 1 లక్ష 50 కోట్లు . అంటే దాన్ని బట్టి చూస్తే 60 వేల కోట్ల రూపాయలు ఈ నాలుగు సంవత్సరాలలోనే కల్పిస్తుంది . అది last time ఇచ్చినటువంటి amount, ఇది సర్వే బుక్‌లో ఇచ్చారు .

శ్రీ కె.రోశయ్య:- Net borrowings నేను చెప్పింది అంటే re-payments పోను . సార్ ఈ యొక్క ఫిగుర్సు మీకు కావాలంటే ఈ డాక్యుమెంట్సు ఇస్తాను ఇందులో రహస్యం ఏం లేదు . మీరు కూర్చుని compare చేసుకోవచ్చు .

(అంతరాయం)

రఘునాథరెడ్డి గారు పుట్టిన ప్రతి బిడ్డ మీద కూడా రూపాయి అప్పు ఉంటే రూపాయికి ఒక్క పైస ఆస్తి కూడా ఇస్తున్నాం . మీరు రూపాయి అప్పు ఇచ్చి 43 పైసలు ఆస్థి ఇచ్చి సుఖంగా ఉండండి అని మీరు చెప్పారు అదే తేడా .

ఇక ప్రధానంగా Education గురించి తీసుకుందాం అధ్యక్షా . ఇక్కడ ఉన్నటువంటి పెద్దలు అనేకమైనటువంటి అమూల్యమైనటువంటి సలహాలు ఇచ్చారు . విద్య మేము ఏం చేస్తున్నాం . అలాగే విద్యకు తోడుగా హాస్టల్స్, మేనేజ్‌మెంటు వీటిల్లో కూడా ఏం చేస్తున్నాం . ఇప్పుడు చాలా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి . మీరు వాటిని రిక్రూట్ చేయాలని ఒక మాట వచ్చింది . పది వేల పోస్టులు already sanction చేశాము, రేపు జూన్ 2008 లో recruitent జరుగబోతోంది . అంతే కాకుండా ఇక కొంచెం వెనక్కి వెళ్లి వివరించవలసిన అవసరం ఉంది . మా ప్రభుత్వం 2015 నాటికి మీరందరూ వేచి చుసొస్తున్నటువంటి 100% literacy కి మేము goal గా పెట్టుకున్నాం, ఆ దిశలో ప్రయాణం చేస్తున్నాం .

మ . 2.20

ప్రభుత్వం విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని పదవ తరగతి వరకు అమలు చేయాలని నిర్ణయించింది. ఇదివరకు పదవ తరగతి వరకు లేదు. దాన్ని అమలు చేయాలని మేము నిర్ణయం తీసుకున్నాం . ప్రభుత్వం పదవ తరగతి వరకు వంద శాతం ఎన్‌రోల్‌మెంట్ సాధించడం కోసం అన్ని ప్రభుత్వ పాఠశాలలకు భవనాలు, అదనపు తరగతి గదులు, అదనపు సబ్జెక్టులకు టీచర్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించి ఉన్నత పాఠశాలలను అభివృద్ధిపరుస్తూ వున్నాం . పదవ తరగతి పరీక్షా కేంద్రాలలో అవసరమైన ఫర్నీచర్‌ను ఏర్పాటు చేయడం కోసం ఈ బడ్జెటులో రూ.50.00 కోట్లు కేటాయించాం . కేంద్రప్రభుత్వం ఆర్థిక సహాయంతో Success Scheme for Universal access in qualitative secondary stage అనే పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించాం . ఈ పథకం కోసం 2008-09వ సంవత్సరం బడ్జెటులో రూ. 1000.00 కోట్లు కేటాయింపు జరిగింది. రెసిడెన్షియల్ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు అభివృద్ధిపరచుట కొరకు రూ.400.00 కోట్లు కేటాయించాం . సార్, మీ అందరికి తెలుసు. ఏదో మమ్ములని అనలేదని గాని,

మిమ్ములను అనలేదని గాని నేను అనను. చాలా కాలం నుంచి చూస్తున్నాం . ఈ రెసిడెన్షియల్ స్కూళ్లు, అక్కడ ఉండేటటువంటి facilities అన్ని కూడా, ఎంతో దుర్భరంగా వుంటున్నాయి. తెలుగుదేశం పార్టి అధికారంలోకి వచ్చే అంతకు ముందు కాంగ్రెసు ప్రభుత్వమే అధికారంలో ఉండేది కద. మా కాలంలో కూడా అలాగే ఉండేది. స్కూళ్లు చాలా డీయిటరేట్ అయిపోయినాయి. ఎవ్వరం కూడా శ్రద్ధ తీసుకోలేదు. ఇటీవల ముఖ్యమంత్రి గారు ప్రత్యేకమైనటువంటి శ్రద్ధతీసుకుని దీనికి గాను రూ.400.00 కోట్లు కేటాయించారు. ఈ సంవత్సరం బడ్జెటులో. అంతేకాకుండా ప్రతి యం .ఎల్.ఏ.కు ఒక టార్గెట్ ఇచ్చారు. రేపు జూన్ మాసం లోపల వర్క్స్ ఇప్పుడే మార్చి నెల లోపల తెచ్చుకొండి. జూన్ నెలలోపల వర్క్స్ కంప్లీట్ చేసి ఎక్కడికైనా మనం ఇన్స్పెక్షన్‌కు వెళ్లితే అక్కడ అలా సందర్శించిన స్కూల్‌లో సౌకర్యాలు అన్ని ఉండాలి. వట్టి టాయిలెట్ కట్టి రన్నింగ్ వాటర్ 24 గంటలు లేకుండా పెడితే, ఆ టాయిలెట్ సౌభాగ్యం ఎట్లా ఉంటుందో, ఎంత దుర్గంధంగా ఉంటుందో మనకు తెలుసు. అందువల్ల టాయిలెట్ కానివ్వండి, వాటర్ ఫెసిలిటి కానివ్వండి, ఇవన్నీ కూడా కట్టేదానికి ఏర్పాటుచేసేదానికి ఏ గ్రామంలో నైనా ఒక దాత ముందుకు వస్తే, ఆయనకు ధన్యవాదాలు చెప్పి ఆయన పేరుతో కడతాం . లేదు, మన వాళ్లతో రూ. 400.00 కోట్లు బడ్జెటులో కేటాయించాం, ఈ రూ. 400.00కోట్లు, ఈ సదుపాయాలు కల్పించడం కోసం. అలాగే రాష్ట్రంలోని ఐదు వేల ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ విద్య నేర్పించడం కోసం రూ. 60.00 కోట్లు కేటాయించాం. సార్, మరొక మాట మనవి చేయాలి. రాజమండ్రి (తూర్పు గోదావరి), కడప, నిజామాబాద్, నల్లగొండ జిల్లాలల్లో నాలుగు క్రొత్త విశ్వ విద్యాలయాలు ఏర్పాటు చేశాం . తమరు ఆలోచించండి. అధ్యక్షా, మీకు కూడా, చాలా విషయాలు తెలిసినటువంటి వారు, అనుభవం ఉన్నటువంటివారు ఇక్కడ చాలా మంది వున్నారు. ఒక యూనివర్శిటి పెట్టాలి అని అంటే, subject to correction నాకు గుర్తు ఉన్నంతవరకు, ఒక ముఖ్యమంత్రి పదవీ కాలంలో ఒక్క యూనివర్శిటి పెట్టడం కష్టంగా ఉండేడిది. రెండవ యూనివర్శిటి ఏర్పాటు గురించి ఆలోచించేటటువంటి అవకాశమే ఉండేడిది కాదు. కాని రాజశేఖరరెడ్డి గారి సాహసం నాలుగు యూనివర్శిటిలను ప్రారంభించటమే కాకుండా (చప్పట్లు), హార్టికల్చర్ యూనివర్శిటి మరొకటి, తరువాత వెటర్నరీ యూనివర్శిటీ మరొకటి, మూడు ట్రిపుల్ ఐఐటిలు, ఒక్కొక్క ట్రిపుల్ ఐఐటి పెట్టాలంటే రూ.1200.00 కోట్లు ఖర్చు అవుతుంది. సార్, ఇవన్నీ తీసుకుంటే ఏ ఒక్కరైన, బాగానే వుంది, మీరు మొదలు పెట్టారు. ఇంకా యూనివర్శిటీ ల ల్లో ఎక్కడైనా స్థలంలో అట్లే ఇంకా గోడే అవుతుంది. ఇంకా ఎట్లా అంటే, సార్ మనం పుట్టగానే ఎన్ని కేజీలు వుంటాం . (నవ్వులు). క్రమక్రమంగా పెరుగుతామా, లేకుంటే పుట్టినప్పుడే ఇప్పుడు నేను ఉన్నటువంటి సైజులో పుడతామా. అలాగే యూనివర్శిటీలు కూడా overగా period develop చేసుకోవాలి. మిమ్ములను కోరేది ఒక్కటే. నాలుగు యూనివర్శిటీలు + వెటర్నరీ, హార్టికల్చర్ యూనివర్శిటీలు పెట్టెటటువంటి సాహసం వున్నటువంటి ముఖ్యమంత్రిని నేను ప్రక్కన కూర్చున్నాను కాబట్టి అభినందించడం కాదు. మీరు అందరూ కూడా పెద్ద మనస్సు చేసుకుని మరొక ముఖ్యమంత్రి ఈ సాహసం చేయలేదనే మాటను నేను మనవి చేస్తున్నాను. (చప్పట్లు). సార్, విద్యలో భాగంగానే నేను ఒకటి మనవి చేస్తున్నాను. వైద్యం అయినప్పటికి కూడా. ఈ రాష్ట్రంలో వంద సంవత్సరాల చరిత్రలో నిజాం టైమ్‌లో ఇక్కడ తెలంగాణా ప్రాంతంలో కానివ్వండి. బ్రిటీష్ వారి కాలం దగ్గర నుండి ఆంధ్రప్రాంతంలో కానివ్వండి, రాయలసీమ ప్రాంతంలో కానివ్వండి మనకు 11 మాత్రమే గవర్నమెంట్ మెడికల్ కాలేజీలు ఉన్నాయి. ఎప్పుడు వంద సంవత్సరాల కాలంలో పదకొండు మాత్రమే ఉన్నాయి. కానీ ఈ ముఖ్యమంత్రి గారి ధైర్యం ఏమిటో నాకు తెలియదు.

శ్రీ బి. చెంగలరాయుడు: (మిగితా కొంత మంది సభ్యులతో కలిసి) మీ మీద నమ్మకమే.

శ్రీ కె.రోశయ్య: నా మీద నమ్మకం కాదు (సభలో పెద్దగా నవ్వులు). సార్, ఇప్పుడు, మామూలుగా కడపలో ఒక మెడికల్ కాలేజీ సాంక్షన్ చేయటం కాదు, కంప్లీట్ అయి, ఆపరేషన్‌లోకి వచ్చి, స్టూడెంట్స్ కూడా. ఫస్టు ఇయర్ పూర్తి అవుతుంది. రెండు ఒంగోలు స్థలాన్ని తీసుకున్నాం . L&T వాళ్లకు కాంట్రాక్టుకు ఇచ్చాం . డిజైన్స్ ఎక్కువ చేశాం . పని మొదలైంది. అలాగే ఆదిలాబాద్ బాగా వెనుకబడినటువంటి జిల్లా. అక్కడ కూడా ఒక మెడికల్ కాలేజీ పెట్టబోతున్నాం . ఎక్కడైతే either Private or Government Medical College లేకుండా ఉందో, అక్కడ మెడికల్ కాలేజి పెట్టాలనే సిద్ధాంతంతో, శ్రీకాకుళంలో లేదు కాబట్టి అక్కడ కూడా ఒకటి పెట్టాలనుకున్నాం. అక్కడ కూడా ల్యాండ్ ఇచ్చాం. ల్యాండ్‌ను ఐడెంటిఫై చేశాం . బిల్డింగ్స్‌కు ప్లాన్లు వేశారు. ఇవన్ని, ఇన్ని మెడికల్ కాలేజీలు అక్కడే కాకుండా హైదరాబాద్‌లో ఉన్నటువంటి చెస్టు ఆసుపత్రిలో, 750 పడకల ఆసుపత్రి, మెడికల్ కాలేజి కూడా అక్కడ పెట్టాలనే సాహసం చేయడం 4+1 = 5 సార్, ఐదు మెడికల్ కాలేజీలే కాకుండా తిరుపతిలో, తిరుపతి వెంకటేశ్వరస్వామి సన్నిధిలో యూనివర్శిటి పెట్టాలనుకున్నాం . స్విమ్స్ తరపున. కొంత ప్రయాణం చేశాం . ఆలోచిస్తున్నటువంటి సమయంలో ఇది భగవంతుడు ప్రసాదించినటువంటి వరం లాగా, కంచిపీఠాధిపతి వారికి మద్రాస్‌లో ఉన్నటువంటి ఒక మెడికల్ కాలేజిని రూ. 200.00 కోటుకు విక్రయించేందుకు నిర్ణయించారు. దానికి కారణాలు ఏమైనప్పటికి కూడా. కబురు పెట్టారు. నా దగ్గర ప్రత్యేకమైనటువంటి అకౌంట్‌లో మెడికల్ కాలేజీ కోసం రూ.200.00 కోట్లు పెట్టాను. నాకు వెంకటేశ్వర స్వామి సన్నిధిలో, మీరేదో ఒక మెడికల్ కాలేజీ పెట్టాలని అనుకుంటున్నారట. నాకు అవకాశం ఇవ్వండి. దేవుడికి సేవ చేస్తాను. మీకు అందుబాటులోకి వస్తాను అని అంటే ముఖ్యమంత్రి గారితో మాట్లాడి, వారి ఆమోదం తీసుకున్న తరువాత స్వామిని వెళ్లి నేను కలిశాను. ఆమోదించాం . అంటే పబ్లిక్, ప్రయివేట్ భాగస్వామ్యం లోకి వస్తుంది. పెట్టుబడి అంతా వారు పెడుతున్నారు. మనం ల్యాండ్ ఇచ్చాం. దానిలో భాగస్వామ్యం మనకు కూడా ఉంటుంది. మేనేజ్‌మెంట్‌లో కూడా. అక్కడ ఒక మంచి మెడికల్ కాలేజీ. అత్యంత వేగవంతంగా నిర్మాణ పనులు పూర్తవుతున్నాయి. నేను చూడలేదు గాని. లేటెస్టుగా, నాకు ఎవరో చెప్పారు. ఎల్ అండ్ టి కంపెనీ వాళ్లు, రాత్రింబవళ్లు కూడా పని చేస్తున్నారు. చాలా క్వాలిటి వర్క్ కూడా అని. నేను మనవి చేసేది వంద సంవత్సరాల కాలంలో పదకొండు మెడికల్ కాలేజీలు ఉన్నటువంటి ఈ రాష్ట్రంలో ఒక సంవత్సరమో, సంవత్సరంన్నర మధ్యకాలంలో ఐదు మెడికల్ కాలేజీలు, తిరుపతిలో మరొకటి ఆరు, చాలా మంది నాకు తెలిసిన స్నేహితులు, నన్ను కలిసినప్పుడు అడుగుతారు. ఏమయ్యా, ఈ అంకెలు ఎందుకు చెబుతున్నావు, ఇది నిజమేనా, కాదా. ఇన్ని మెడికల్ కాలేజీల ఏర్పాటు సాధ్యమవుతుందా ఏ గవర్నమెంటుకైనా. ఇన్ని యూనివర్శిటీలు ప్రపోజ్ చేశాం . ల్యాండ్ తీసుకున్నాం . అంటే చాలా మంది డవుట్ చేస్తున్నారు. ఎక్కడ సాధ్యమవుతుంది. ఒక్క ముఖ్యమంత్రికి తన పదవీ కాలం పూర్తి అయ్యేటప్పటికి 9, 10 సంవత్సరాలు ఉన్నటువంటి వారు కూడా ఉన్నారని అనుకుంటున్నాను. పదేళ్లు లేరని అనుకుంటాను. మన రాష్ట్రంలో మ్యాగ్జిమమ్ పిరియడ్ తొమ్మి ది సంవత్సరాలు అనుకుంటాను. తొమ్మిది సంవత్సరాలు.

(అంతరాయం)

గంటలు, డేట్లు అక్కర్లేదు. రఫ్‌గా, తొమ్మిది ఏళ్లు పనిచేసినటువంటి వారు మ్యాగ్జిమమ్ పిరియడ్. వారి పిరియడ్‌లో కానివ్వండి. నెక్స్టు మంచి అడ్మినిస్ట్రేటర్‌గా పేరు పడినటువంటి వారు, కేంద్రంలో మంత్రిగా పనిచేశారు. బ్రహ్మానందరెడ్డి గారు. అల్ ఇండియా కాంగ్రెసు కమిటి ప్రెసిడెంటుగా పనిచేసినటువంటి వారు, ఆయన నెక్స్టు వస్తారు. అంటే లాంగ్ పిరియడ్‌లో, వారి కాలంలో కానివ్వండి. పెద్దలు సంజీవరెడ్డి గారి కాలం . ఇట్లా ఒక్కొక్కరు, సంజీవరెడ్డి గారి లాంటి ఆయన ఒక్క యూనివర్శిటిని శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటిని తీసుకురావడానికి చాలా ఆలోచన చేయవలసి వచ్చింది. సార్, అలాగే, శ్రీ కృష్ణ దేవరాయ యూనివర్శిటి మన

రఘునాధరెడ్డి గారు వున్నటువంటి జిల్లా, అది అనంతపురంనకు రావడానికి ఎంత కాలం పట్టింది. So, 11 Government Sectorలో మెడికల్ కాలేజీలు వందేళ్లలో వస్తే, రెండు సంవత్సరాలు కాదు, ఒకటిన్నర సంవత్సరంలో ఇన్ని రావడం అసలు ఆలోచన చేసి ఒక మెడికల్ కాలేజీ పెడతానంటేనే, నాలాంటి వాడికి కొంచెం గుండె గుబేలు మంటుంది.

శ్రీ పి.యాదగిరి: కానివ్వండి. ఇంకా ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. 45 ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి కూడా చెప్పాలి.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య: చెబుతా, చె బుతాను. నీవు అప్పుడే ఇట్లా గొక్కుంటే ఎట్లాగయ్యా. (నవ్వులు). యాదగిరి,నీవు అప్పుడే దురద పెట్టి గోక్కోవద్దు. చెబుతాను. ప్రాజెక్టుల గురించి కూడా చెబుతాను. అన్ని కూడా చెబుతాను. ఏది వదలిపెట్టను. నీకు ఏది డవుట్ వున్నా ఇంకొక గంట అయినా, ఇవాళ భోజనం కూడా వాయిదా వేసుకుని నీతో కూర్చుంటాను. సార్ ఇవి, ఇన్ని మెడికల్ కాలేజీలు కాకుండా, actualగా విద్యా రకంగా ఒక్కొక్క ఐ.ఐ.టి. రూ.1200.00కోట్లు ఖర్చు అవుతుంది. అలాగే, ఇలా ఎన్నో పెట్టారు. ఇవాళ ultimateగా మా ధ్యేయం ప్రతి జిల్లాకు ఒక యూనివర్శిటి రావాలి. ఆ దిశలో ప్రయాణం చేస్తున్నాం . విజయనగరం, పులివెందుల, కొండగట్టులలో మూడు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలను ఏర్పాటు చేశాం . రాబోవు కాలంలో, ఇప్పుడు ప్రవేటు రంగంలో కానివ్వండి. ఇవన్ని కలిపితే బహుశ 350 ఎన్నో అయ్యాయి ఇంజనీరింగ్ కళాశాలలు. కరెక్టేనా వీరభద్రరావు గారు. 340, ఇంకా వస్తున్నాయి. కానీ చాలా వస్తున్నాయి కదా, మనకెందుకులే అనుకోకుండా, గవర్నమెంట్ తన బాధ్యతగా తీసుకుని మరొక మూడు ఇంజనీరింగ్ కళాశాలలను, అలాగే రాబోవు విద్యా సంవత్సరంలో మెదక్ జిల్లాలో ఏర్పాటు అవుతున్నటువంటి ఐ.ఐ.టి.లో తరగతులు ప్రారంభమవుతాయి. 21 అంశాలలో ఐదు సంవత్సరాల Integrated Graduate Courseను ప్రవేశపెడుతున్నాం.

మ.2.30

విద్యార్ధులకు ఉపాధి అవకాశాలు పెంపొందించడానికి 3 విశ్వవిద్యాలయాలలో ఫినిషింగ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాము. శ్రీకాకుళం, వరంగల్, విశాఖపట్నం, ఆదిలాబాదు గిరిజన ప్రాంతాలలో 5 కొత్త ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేస్తున్నాము. వీటిల్లో చేర్చనిది, రంగారెడ్డి జిల్లాలో ఒక డిగ్రీ కాలేజి ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి గారు అంగీకరించారు. అది కూడా ఉంది. ఎస్టాబ్లిష్మెంట్ ఆఫ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎక్సెలెన్సీ. ఇవి కాకుండా ఎలాట్మెంటు గురించి ఒక మాట చెబుతాను. Expenditure on Education. 2000-01లో ఎక్స్పెండిచర్ రూ.3,799 కోట్లు ఎడ్యుకేషన్కి. 2001-02 లో రూ.3,909 కోట్లు. 2002-03 లో రూ.3,935 కోట్లు. 2003-04 లో రూ.4,425 కోట్లు. మొత్తం 4 ఏళ్ల పీరియడ్లో రూ.16,068 కోట్లు విద్య మీద ఖర్చు పెట్టడం జరిగింది. 2004-05 లో రూ.4,300 కోట్లు, 2005-06 లో రూ.5,199 కోట్లు, రూ.2006-07 లో రూ.5,985 కోట్లు. 2007-08 రివైజ్డ్ ఎస్టిమేట్ ప్రకారం రూ.8,047 కోట్లు, 2008-09 బడ్జెటు ఎస్టిమేట్సులో రూ. 10,686 కోట్లు. See the comparision. ఎడ్యుకేషన్ అంటే దయచేసి మా శ్రద్ధ ఫిగర్సులో చూడండి, నోటితో కాదు.

అలాగే వైద్యం గురించి మాట్లాడుకోవలసిన అవసరం ఉంది. చాలా మంది మాట్లాడేరు. ఒకరిద్దరు రాజీవ్ ఆరోగ్యశ్రీ గురించి మాట్లాడేరు. నాగేశ్వర్ గారు ఒక మాట అన్నారు, ఆఫీసర్సు కంటే మెడికల్

రీయింబర్సుమెంటు ఎమ్మెల్సీలకు, ఎమ్మెల్యేలకు తక్కువ ఉంది అని. వారన్నాక, నేను డిపార్టుమెంటులో ఎంక్వయిరీ చేయించాను. తేడా లేదు. On par ఇస్తున్నారు. బిల్సు రీయింబర్సుమెంటు ఉంటుంది. ఇండివిడ్యువల్సుకి కాదు, హాస్పిటల్సుకి. వారు క్లెయిమ్ చేస్తారు. మీకు గాని, నాకు గాని ట్రీట్‌మెంటు చేస్తే, ఆ ట్రీట్‌మెంటుకి అయిన ఖర్చు ఆసుపత్రి వారు క్లెయిమ్ చేస్తారు. అలాగే గ్రేడ్ వన్ ఆఫీసర్సుకు ఆ ప్రొవిజన్ ఉంది. ఎమ్మెల్యేలకు మామూలుగా ఒక లక్ష రూ. సీలింగ్. అది కాకుండా నాగేశ్వర్ గారికి చెప్పేది, క్లాస్ వన్ ఆఫీసర్సుకి గాని, మనకు గాని ట్రీట్‌మెంటు ఏదైనా స్పెషల్‌గా చేస్తే దానిని ప్రభుత్వం స్పెషల్‌గా అప్రూవ్ చేస్తుంది. ఆ పార్టీ ఈ పార్టీ అని కాదు. అందరికీ ఇస్తున్నాము.

అలాగే 108 గురించి మిత్రులు మాట్లాడేరు. 108 అంటే ఇదేదో ప్రైవేట్ ఆర్గనైజేషను అనుకుంటు న్నారు. అది వాస్తవం కాదు. 95% of the recurring expenditure మనం చెల్లిస్తున్నాం. టెక్నాలజీ వారిది. 500 వాహనాలు అవసరమైన కంప్లీట్ ఎక్విప్‌మెంటుతో, ఇన్‌ఫ్రాస్ట్రక్చరుతో మనం కొనిస్తున్నాము. ప్రతి వెహికిల్‌కు నెలకు రూ.14 వేలు మెయింటెనెన్సుకి ఇస్తున్నాము. రిపేర్సు వస్తే రూ.4 వేలు చొప్పున వెహికి ల్‌కు ఇస్తున్నాము. ఇవన్నీ ఇచ్చి, మనమూ, వాళ్లూ కలిపి నడపడం జరుగుతోంది. ఈ రోజు 108 ద్వారా వేలాది మంది ప్రాణాలను రక్షించే అవకాశం కలిగింది. రాష్ట్రంలో ఎక్కడ ఉన్నా టోల్ ఫ్రీ కాల్‌తో, ఛార్జి లేని కాల్‌తో పిలిస్తే, అది ఫేక్ కాల్ కాకుండా, నిజమైన కాల్ అయితే 3-4 నిమిషాల్లో అక్కడకు దగ్గరగా ఉన్న పాయింట్‌లో హాస్పిటల్ నుంచి వెహికిల్ పంపించి, ఎనలైజ్ చేసి చెబుతున్నారు. ఇది భారతదేశంలో మన రాష్ట్రంలో తప్ప ఇంకెక్కడా లేదు. ఇటీవల గుజరాత్ రాష్ట్రం వారు వచ్చి చూసి, ఈ 108 మా రాష్ట్రంలో ఇంప్లి మెంటు చేయమంటున్నారు. భారతదేశం మొత్తం నడపగలుగుతారా అని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు అడుగుతున్నారు. ఇది సస్టెయిన్ చేసి, ఎస్టాబ్లిష్ చేయడానికి ఇంకా కొంత కాలం పడుతుందని అన్నారు.

ఇది కాక రాజీవ్ ఆరోగ్యశ్రీ గురించి కొందరు బాగుంది అన్నారు. ఒకరిద్దరు విమర్శ చేశారు. Please understand. దీనిని ఏ ప్రైవేటు హాస్పిటల్ వారినో ఆదుకోడానికి గాని, బాగు చేయడానికి గాని పెట్టింది కాదు. అది కానే కాదు. ఈ రాష్ట్రంలోని ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని చేసింది. నాగేశ్వర్ గారూ, మీకు, అందరికీ తెలుసు. మిడిల్ క్లాసు వారు ఉన్నతమైన హాస్పిటల్‌కు వెళ్లి రోగాలకు చికిత్స చేసు కుని, భగవంతుడి ఆశీస్సులు ఉంటే బయటకు వస్తున్నాడు. బిలో పావర్టీ లైను వారు మృతి చెందితే సంసారం కూలిపోతుంది. దీనిని చూసి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు ఇన్నోవేటివ్ మెథడ్‌తో ఆరోగ్యశ్రీ పథకం పెట్టారు. రాష్ట్రంలో అనేకసార్లు సంప్రదింపులు చేసి, నేను వైద్యశాఖా మంత్రిగా ఉన్నపుడు ప్రతిపక్షా లతో కూడా సంప్రదించాను. ఆ రోజులలో మాట్లాడి, మన గవర్నమెంటు ఆరోగ్యశ్రీ కింద చేసే దానికి, ఫ్రీ గా కాదు, మామూలుగా కవరయ్యే బీమా కంపెనీ, వారికి చెల్లిస్తుంది. On par with Private hospitals. అలాగే ప్రైవేటు హాస్పిటల్సులో ఉన్న వారికి కూడా సహాయం అందించడం జరుగుతుంది.

దీనిలో సహాయం పొందిన వారి గురించి మనవి చేస్తాను. రాజీవ్ ఆరోగ్యశ్రీ పెట్టాక, 11 నెలల్లో మొత్తం నెట్‌వర్కు హాస్పిటల్సు సంఖ్య 108. ఈ నెంబరు కూడా 108తో కాకతాళీయంగాకలిసింది. ఇది ప్రైవేటు గాని, గవర్నమెంటు గాని. ఇప్పటి వరకూ 1994 పెట్టాము, స్క్రీనింగ్ కోసం. దీనిలో సర్జరీ చేయా ల్సిన కేసులు 20,913 వచ్చాయి. వాటిలో సర్జరీ చేసి, డిశ్చార్జి అయిన కేసులు 19,236. దీనిలో ఖర్చు అయింది రూ. 93,80,15,629. క్యాంపులలో చూసిన పేషెంట్సు 4,19,256 మంది. అవుట్ పేషెంట్సు సంఖ్య 32,167. ఇన్ పేషెంట్సు సంఖ్య 23,988. ప్రీ ఆథరైజేషన్ నెట్‌వర్కు హాస్పిటల్సు వారికి ఇచ్చింది

23,988. ఇలాగ ఈ కేసులు చాలా స్క్రీనింగ్ చేసి, పంపుతున్నాము. ఇది వరంగా పని చేస్తోంది. వాళ్లు మన స్ఫూర్తిగా జీవిస్తున్నారు.

ఒక మాట. మీరందరూ అనుభవజ్ఞులు. రాష్ట్రంలో చిన్న పిల్లలకు హృద్రోగ చికిత్స ఫ్రీగా చేయాలని ఉంది. ఇటువంటి కార్యక్రమం మన రాష్ట్రంలో తప్ప భారతదేశంలో ఎక్కడా లేదు. Somehow ఒక ఉద్యమంలాగా వచ్చింది. పిల్లలకు ఎంతోకాలంగా ఈ జబ్బులు ఉన్నప్పటికీ ఎవరూ ఇంతవరకూ పట్టించుకోలేదు. గతంలో మీరు గాని, మేము గాని పరిపాలన చేసినప్పటికి పట్టించుకోలేదు. ఈ గవర్నమెంటు వచ్చేక పట్టించుకుని వారందరికీ కొన్ని వేల మందికి ఆపరేషను చేయించి, ఇంతటితో అయిపోయింది అని అనుకోవడం లేదు. ప్రతి జిల్లాలో పీరియాడికల్‌గా స్క్రీనింగ్ చేసి, లిస్టవుట్ చేసి, అది ఇమీడియెట్‌గా చేయాలా, రెండు నెలల తర్వాత చేయాలా, 6 నెలల తర్వాత చేయాలా, అసలు అక్కర్లేదా అనేది డిసైడ్ చేసి, ఒక క్రమ పద్ధతిలో చిన్న పిల్లలను ఆదుకునే అద్భుతమైన కార్యక్రమం ఈ రాష్ట్రంలో మాత్రమే జరుగుతోందని మనవి చేస్తున్నాను. అంతేకాకుండా వాళ్లకు ఆపరేషను అయినాక మెడిసిన్సు ఇస్తున్నాము.

గ్రామీణ ప్రాంతాలలో ప్రసూతి సేవలు, శిశువుల పెరుగుదల, ప్రాణాంతక వ్యాధులు వీటికి సంబంధించి గ్రామీణులకు అవగాహన కల్పించి, సరైన వైద్య సేవలు అందించడం కోసం జాతీయ ఆరోగ్య పథకం కింద సంచార వైద్య కేంద్రాల ద్వారా వైద్య సేవలు అందిస్తున్నాము. గ్రామీణ ప్రాంతాలలో హెల్తు వాలంటీర్సును పెట్టాము 70 వేల మందిని. ఒక వెయ్యి, రెండు వేల మందికి ఆ ఏరియాలో హెల్తు వాలంటీర్ ఉంటుంది. ఆమె ఇంటింటికీ వెళ్లి పరిచయాలు పెట్టుకుని, ఎవరికైనా రుగ్మత వస్తే ఎక్కడకు తీసుకువెళ్లాలో అనేది, ప్రత్యేకంగా కాన్పుల విషయంలో ప్రాపర్‌గా మెడిసిన్సు ఇప్పించడానికి, ఇనిస్టిట్యూషన్సులో సర్జరీ చేయడానికి తీసుకువెడతారు.

ఇలాగ వైద్య రంగంలో ఇది వరకు ఉన్న మామూలు కార్యక్రమాలు కాక మేము చేపట్టిన వాటికి చేసిన కేటాయింపులు కూడా మనవి చేస్తాను.

మ. 2.40

2000-01వ సంవత్సరంలో రూ.1361 కోట్లు, 2001-02వ సంవత్సరంలో రూ.1433 కోట్లు 2002-03వ సంతవ్సరంలో రూ.1336 కోట్లు, 2003-04వ సంవత్సరంలో 1452 కోట్లు.

(అంతరాయం)

ఇప్పుడు సమయం 2.40ని.లు అయింది. నా పరిస్థితి కూడా మీకు తెలుసు. ఇంకా వివరాలు చాలా చెప్పాల్సి ఉన్నా కుడా నేను మరో సమయం ఉపయోగించుకొని ఆ వివరాలు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాను. ఏ సలహా ఉన్నా, ఏ పార్టీ వారు సలహా ఇచ్చినా, మంచి సలహా ఇస్తే పరిశీలన చేస్తాను. ఆచరణయోగ్యమైన సలహా ఉంటే తీసుకొంటామని మనవి చేస్తున్నాను. చాలా మంది సభ్యులు మాట్లాడడానికి ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. సుబ్బారెడ్డి గారు, పద్మ రాజు, సుధాకర్‌రెడ్డి మొదలైన వారు సమయాభావం వల్ల వారికి మాట్లాడడానికి అవకాశం లభించలేకపోయింది. అందుకు సభాపతి తరఫున, నా తరఫున మన్నించాల్సిందిగా కోరుతున్నాను. ఈ అప్రాప్రియేషన్ బిల్‌ని ఆమోదించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మేము అడిగిన చాలా ప్రశ్నలకు సమాధానం రాలేదు. మేము అడగని విషయాలను చాలా విశదీకరించి చెప్పారు. నాకు తెలిసినంత వరకు, దేశంలో 20 రాష్ట్రాల్లో ద్రవ్యలోటు లేని పరిస్థితి ఉంది. ముఖ్యంగా సౌత్ ఇండియాలోని రాష్ట్రాల్లో ద్రవ్యలోటు లేదు. ఆర్థిక పరిస్థితులు పెరిగాయి. కాబట్టి, దాని పర్యవసానంగా మన రాష్ట్రంలోనూ, ఇతర రాష్ట్రాల్లో ద్రవ్యలోటు లేనటువంటి పరిస్థితి నెలకొని ఉంది. లోన్స్ విషయంలో కొంత కాంట్రవర్సీ ఉంది. సర్వే డిపార్ట్‌మెంట్ గురించి నేను కూడా గత బడ్జెట్‌లో చెప్పడం జరిగింది. ఆ నాడు మీరు కాంట్రడిక్ట్ చేయడానికి అవలేదు. దాని ప్రకారం రూ.90 వేల కోట్ల రూపాయల అప్పులు ఉన్నాయి. గ్యారెంటీతో కలిపి ఒక లక్షా నాలుగు వేల కోట్ల రూపాయలు అప్పులు ఉన్నాయి. బడ్జెట్ ఎంత ఉందో అప్పులు అంత వరకు పెరిగాయి. దీని విషయం రాష్ట్రం సవివరంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. దీని విషయంలో ఒక వైట్ పేపర్ పబ్లిష్ చేసి ప్రజలకుఅందిస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. గతంలో మా ప్రభుత్వంలో ఏమి ఖర్చులు చేశాము. మీ ప్రభుత్వంలో ఏమి ఖర్చులు చేశారు, సవివరంగా ఒక వైట్ పేపర్ పబ్లిష్ చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య : పుస్తకాలన్నీ అఫీషియల్‌గా పబ్లిష్ అయ్యాయి. నిన్న అసెంబ్లీలో చూశాను. ఇంతెత్తున అక్కడ పెట్టి ఉన్నాయి. ఎమ్.ఎల్.ఏ.లు వెళ్లిపోతున్నారు, ఎవరైనా తీసుకువెళ్లండంటే, ఎవరు మోసుకువెళతారండి మా వల్ల కాదు అన్నారు. మీరు చదువుతారు కాబట్టి చెపుతున్నాను. అన్ని పుస్తకాలు ఉన్నాయి. సమాచారం పూర్తిగా ఉంది. మాది ట్రాన్స్‌పరెంట్ గవర్నమెంట్. మేమే కాదు మీరు పరిపాలించినప్పుడు కూడా వీటన్నిటిని పబ్లిష్ చేశారు. ఇందులో సీక్రెట్ ఏమీ లేదు. ప్రత్యేకంగా వైట్ పేపర్ ఇవ్వాల్సిన అవసరం లేదు. నేను ఇందకన చెపుతుంటే, ఇప్పటికే విసుగు వచ్చి నువ్వు అన్నం తిని వచ్చావా ఏమిటి అని అన్నారు.

శ్రీ దాడి వీరభద్రరావు : శ్రీకాకుళం జిల్లా వరకు పది లక్షల ఎకరాల వ్యవసాయం భూముల్ని అక్విజిషన్ చేయడానికి సంకల్పించారు. దాని వల్ల రైతాంగం బాగా దెబ్బతింటారు. మీరు ఆ ప్రపోజల్‌ని ఉపసంహరించుకొంటారా?

శ్రీ కె. రోశయ్య : వీరభద్రరావు గారు అప్రాపియేషన్ బిల్‌పై మాట్లాడేప్పుడు, అన్ని సబ్జక్టులపై మాట్లాడే అవకాశం ఉంటుంది. కారిడార్స్, సెజ్‌లు, ఇంకెన్ని పడవలు ఉన్నాయి, ఇంకోటో ఇంకోటో, వంటి వాటిపై వెంటనే జవాబు చెప్పమంటే చెప్పలేము. మీరు రెయిజ్ చేసిన అంశాలు మా వారు నోట్ చేసుకొన్నారు. Everything will be looked into. మీరు చెప్పిన సలహా కూడా, ఆ కారిడార్‌ని చాలా మంది ఎక్స్‌పర్ట్స్ స్టడీ చేశారు. దీన్ని బెస్ట్ కారిడార్‌గా డెవలప్‌చేసి ఉంటే, గుజరాత్ కంటే కూడా మంచిది అవుతుందని చెప్పారు. . గుజరాత్ కంటే మెరుగైన అవకాశాలు వస్తాయని చెప్పారు. అక్కడ Special Economic Zones ఉండడం వల్ల, వారు ఎంతో సంపదను సంపాదించుకొన్నారు, ఆ విషయంలో మనం చాలా వెనుకబడి ఉన్నామంటే, ఇప్పుడు వేగవంతమైన అడుగులు వేస్తూ, 49 SEZలకు Govt. of India నుండి అప్రూవల్ వచ్చింది. ల్యాండ్ అక్విజేషన్ ఎంత ఔతుంది, గవర్నమెంట్ ల్యాండ్ ఎంత ఉంది, వాటి వివరాలు ఇప్పుడు చెప్పడం సాధ్యం కాదు. తరువాత కావాలంటే I can provide that information.

శ్రీ దాడి వీరభద్రరావు : ప్రభుత్వ ఆసుపత్రులను స్ట్రెంథెన్ చేస్తే బాగుంటుంది..

శ్రీ కె. రోశయ్య : ప్రభుత్వ ఆసుపత్రులను డెవలప్ చేయడానికి ప్రత్యేకమైన ప్రొవిజన్ ఇచ్చాము. డెవలప్ చేయమని చెప్పాము. ఈ కేసులను కూడా అక్కడకి పంపించడానికి ప్రయత్నం చేస్తున్నాము. కానీ వచ్చేటటువంటి రోగి పర్టిక్యులర్‌గా ఫలానా ఆసుపత్రే కావాలంటే మా వల్ల కాదని చెప్పే పరిస్థితి లేదు. అతని చాయిస్ గవర్నమెంట్ హాస్పటల్ కాదు. గవర్నమెంట్ ఆసుపత్రుల్లో కూడా ఎఫీషియంట్ సర్జన్స్ యొక్క కొరత ఉంది, వాటిని భర్తీ చేయడానికి, యు.జి.సి. స్కేల్స్‌తో జీత భత్యాలు ఇచ్చి తీసుకొంటున్నాము. మేము తీసుకొంటున్న చర్యల గురించి చెప్పాలంటే ఒక రోజంతా సరిపోతుందని తెలియజేస్తున్నాను.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం ఐఐటి, ఐఐఎం, ఐఐఐటి లను పెట్టింది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్‌ని పెడుతోంది. నా రిక్వెస్ట్ ఏమంటే, ముఖ్యమంత్రి గారు జర్నలిజంలోని ప్రమాణాల గురించి ఆందోళన వ్యక్తం చేశారు. ఇక్కడ Indian Institute of Journalism పెడితే దేశంలోనే మొట్ట మొదటగా మన రాష్ట్రం ఉంటుంది. మన రాష్ట్రంలో మీడియా బాగా డెవలప్ అవుతోంది. పత్రికలు, టి.వి. ఛానల్స్ పెరిగాయి. మన రాష్ట్రం ముందుండాలి. Indian Institute of Journalism పెట్టండి. లేదంటే, ఉస్మానియా యూనివర్శిటీలో జర్నలిజం డిపార్ట్‌మెంట్ చాలా ప్రాచీనమైంది. దాన్ని అప్ గ్రేడ్ చేసి National Institute స్టేటస్ తెచ్చి చేసే విధంగా ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : మీరు ఇచ్చిన సజెషన్ బెస్ట్ సజెషన్. మా అందరికి ఆమోదయోగ్యమే. కానీ నేను Yes అని చెప్పడానికి లేదు. ముఖ్యమంత్రి గారు లేరు. వారితో మాట్లాడి, I hope we can come to you with a positive answer.

శ్రీ దాడి వీరభద్రరావు : ఈ Special Economic Zone ల గురించి మంత్రి గారు స్పష్టమైన హామీ ఇవ్వలేకపోయారు. సుమారు పది లక్షల ఎకరాల రైతుల భూములను అక్విజిషన్ చేయవద్దని చెప్పినా దానికి స్పష్టమైన సమాచారం చెప్పలేదు. ఆరోగ్య శ్రీ పథకానికి ఖర్చు చేసే దానికి బదులుగా ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయండి అంటే కూడా వారి నుండి స్పష్టమైన హామీ లేకుండా పోయింది. పంచాయితీరాజ్ సంస్థలను బలోపేతం గురించి మాట్లాడాను. దాని పైన వారు స్పష్టమైన ఆదేశాలు హామీ ఇవ్వడంలో విఫలమయ్యారు. అదే విధంగా భూముల అమ్మకాన్ని ఆపమని చెప్పడం జరిగింది, కొండల అమ్మకాన్ని ఆపమని చెప్పడం జరిగింది. వీరు దేనికి స్పష్టమైన హామీలు ఇవ్వలేదు. కాబట్టి ఈ బిల్‌ని మేము వ్యతిరేకిస్తూ, మంత్రి గారి సమాధానం పట్ల మా అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, మేము మా పార్టీ తరఫున వాకౌట్ చేస్తున్నాము.

(తెలుగుదేశం పార్టీ ఎమ్.ఎల్.సి.లు సభ నుండి వెళ్లిపోయారు)

శ్రీ కె. రోశయ్య : మీరు వాకౌట్ చేసి వెళ్లిపోతున్నారు. మీరు యాదగిరి గారు ఉంటే భూముల అమ్మకాల గురించి మరోమారు చెపుతాను వినండి.

( సభలో కొంత మంది సభ్యులు వారికి వినాలని లేదు అంటూ అన్నారు)

భూముల అమ్మకానికి సంబంధించిన జి.ఓ. మేము తెచ్చింది కాదు. 2002 వ సంవత్సరంలో ఆనాటి ప్రభుత్వం భూములు అమ్మవచ్చని, అమ్మడమే కాదు, ఐ.ఎమ్.జి. సంస్థకు మామిడి పల్లిలో 500

ఎకరాలు, గచ్చిబౌలీలో 400 ఎకరాలు, ఎకరం ఏభై వేల చొప్పున ఎప్పుడు ఈ శాసనసభ రద్దైపోయిన తరువాత కేర్ టేకర్ గవర్నమెంట్‌లో ఉండి, ఉదయం ఆలోచన మొదలు పెట్టి సాయంత్రానికి క్యాబినెట్ రిజొల్యూషన్ ల్యాండ్ హ్యాండోవర్ చేయడం జరిగింది.

మ. 2.50

అలాగే మరొక 500 ఎకరాలు మామిళ్లపల్లి రూ. 25 వేలు అసలు, సొంత ఇళ్లకు ఏమీ లేదు. అడ్వాన్సు పొసెషన్ ఇవ్వమని చెప్పారు. ఇలా మహానుభావులు .

శ్రీ పోచిం రెడ్డి సుబ్బా రెడ్డి : అధ్యక్షా, నేను ఎక్కువ చెప్పను. ఎందుకంటే మా మిత్రులు అందరూ చాలా ఆక్రోశంగా ఉన్నారు. నేను ఏమీ ఉపన్యాస ధోరణిలోకి పోవలసిన అవసరం లేదు. పెద్దలు చెప్పినవి విన్న తర్వాత ప్రతిపక్షనేతలు వాకౌట్ చేయడం అన్నది బాధాకరంగానే ఉంది. మరి ఎందుకో వారు అన్నీ విని రోశయ్య గారు బాగా చెప్పారని అన్నారు. మరలా ఇలా చేశారు. నేను ఒకటే అడుగుతు న్నాను, ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో ఇన్‌కం టాక్సు ఎగురగొట్టి , బ్లాక్ మనీ గోడల్లో దాచుకునే వారి గురించి మన ప్రభుత్వం ఏమి ఆలోచన చేస్తున్నదనే విషయం నాకు దయచేసి తెలియాల్సిన అవసరం ఉంది. అలాగే, ఎసిబికి దొరికిన వారి గురించి, కోట్ల రూపాయలు దిగమింగిన వారిని గురించి , అంటే ప్రజల సొమ్మును ఆ విధంగా కొందరి చేతుల్లో భద్ర పరచుకున్న వారి మీద ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటోంది అన్నది తెలియ జేయాలి.

( అంతరాయం )

అవునండీ, టీచర్సు అంటే వారు మానవులు కాదా? సమాజంలో వారు సభ్యులు కారా? ఈ రాష్ట్రాన్ని, దేశాన్ని అవినీతితో బ్లాక్‌మనీతో, ఇన్‌కం టాక్సు కట్టకుండా, కమర్షియల్ టాక్సు కట్టకుండా ఈ రోజు గుత్త పెట్టుబడిదారీగా వ్యవహరిస్తున్న వారి గురించి ఈ నాడు ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి అవ కాశం లేదా అని నేను అడుగుతున్నాను.

రెండవది భూ పంపిణీ విషయంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటోంది. దానిని ఇంకా స్పీడప్ చేసి, ఈ 4 సంవత్సరాలలో 7 లక్షలు చేశారు. ఇంకా పంపిణీ చేయాలి. ఈ ప్రభుత్వం స్పీడుగా ఈ పంపిణీ విష యంలో ముందుకు పోవాలని కూడా నేను మనవి చేస్తున్నాను.

3 వ విషయం రాజకీయ నిర్ణయం గాని, ఇంకోటి గాని, ఎన్నికల మ్యానిఫెస్టో అనుకోండి. రెండు రూపాయలు కిలో బియ్యాన్ని ఇంప్లిమెంటు చేయాలని ఈ ప్రభుత్వం అనుకుంటోంది. చాలా సంతోషం . కాని, దీనిని అమలు చేయడం ద్వారా , మనుషులకు పనులు దొరకకుండా సోమరిపోతులుగా అవుతారేమో చూడాలి. ఆ నాడు ఉన్నటువంటి పరిస్థితిని, ఆనాడు ఉన్న ధరల పరిస్థితిని , ఆ నాడు రెండు రూపాయలు కిలో బియ్యాన్ని ఇచ్చిన నేపథ్యాన్ని , ఇప్పుడున్న ఆదాయాల వనరులను బట్టి రెండు రూపాయల కిలో బియ్యం ఇవ్వడం సమర్థనీయమా కాదా అన్నది ఒక సారి ప్రభుత్వం ఆలోచించుకోవాలని కోరుతున్నాను.

సరే, సబ్సిడీ రూపంలో ప్రభుత్వం ఇస్తుంది కాని, ........ (అంతరాయం ) నేను వ్యతిరేకించడం కాదండీ. దానిని ఆహ్వానిస్తూనే ఉన్నాం .

మిస్టర్ ఛైర్మన్: మీరు సూచన ఇచ్చారు. సరిపోయింది.

శ్రీ జి. వెంకట రమణా రెడ్డి : అధ్యక్షా, నాకు 311లో అవకాశం ఇచ్చారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి డా. రాజశేఖర రెడ్డి గారు, ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణమే, ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి శాంతి భద్రతలలో ప్రధానమైనటువంటి సమస్య నక్సలైట్ల సమస్య. దానిని గుర్తించి , వారితో నేరుగా చర్చలు చేసి ,ఈ నక్సలైట్ల సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని కనుగొనేంత వరకూ వారితో చర్చలు చేయడం జరిగింది. ఆ చర్చల పర్యవసానం , ఈ రోజు ఈ రాష్ట్రంలో ఆంధ్ర ప్రదేశ్ అంతటా, గ్రామాలు వదలిపెట్టి పోయినటువంటి వారు చాలా మంది తిరిగి గ్రామాలకు వస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్ అన్ని రకాలుగా అభివృ ద్ధి చెందుతున్నది అంటే, అందుకు కారణం రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి చాలా బాగుందని, అందులో ఏ మాత్రం సందేహం, అనుమానం లేదని మనవి చేస్తున్నాను. కాబట్టి, ఈ ప్రభుత్వం మాటలను నమ్మి, ఈ ప్రభుత్వం మీద, ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారి మీద నమ్మకంతో చాలా మంది కరడుగట్టిన నక్సలైట్లు జనజీవన స్రవంతిలో కలసి పోయారని తెలియజేస్తున్నాను. అలాంటి నక్సలైట్లు పట్ల ప్రభుత్వం చాలా సాను కూలంగా స్పందిస్తూ ఉండటం మూలంగా చాలా మంది నక్సలైట్లు జన జీవన స్రవంతిలోకి వచ్చారు. ఇంకా కొంత మంది మిగిలిపోయి ఉన్నారు. వారు కూడా జన జీవన స్రవంతి లోకి రావాలని ప్రభుత్వం ఆహ్వానిస్తు న్నది. ఆ ఆహ్వానాన్ని మన్నించి వివిధ స్థాయిలలో ఉన్న నక్సలైట్లు ఇప్పటికే జన జీవన స్రవంతిలోకి రావడం జరిగింది. వారి కోసం, వారి సంక్షేమానికి ప్రభుత్వం ఇప్పటికే చాలా చర్యలు తీసుకున్నట్లుగా మేం వింటున్నాం . కానీ ఇంకా చాలా గ్రామాలలో ఉన్న నక్సలైట్లుకు ప్రభుత్వ పోలీసు అధికారుల నుంచి కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇదివరలో ప్రభుత్వం చెప్పడం జరిగింది, వారు జన జీవన స్రవంతిలో కలసి నట్లైతే వారి మీద ఉన్న కేసులను ఎత్తివేస్తామని. అయినా, ఇంకా పోలీసు అధికారులు , కొత్తగా ఒక సిఐ వస్తే అక్కడున్నటువంటి మాజీ నక్సలైట్లును పిలిపించి వారిని ఇబ్బంది పెడుతున్నారు. దయాపరుడు, కరుణా మయుడు అయిన రాజశేఖర రెడ్డి గారు, మంచి హృదయంతో ఉన్న వారు వారు ఆ చట్టాన్ని ఏ విధంగా మార్పు చేస్తారో గాని, వారికి ఇబ్బంది లేకుండా చేయాలని కోరుతున్నాను. ఈ రాష్ట్రం శాంతికి కామ ధేను వుగా మారాలని, దోహదపడాలని కోరుతున్నాను.

SRI B.KAMALAKER RAO: I wish to raise the issue related to demolition on regularization of the unauthorized buildings as well as regularization of the approved buildings Government after Government allowed so many disturbances. Sir in 1998 Government has come with the regularization, there are some applications. Some applications are still pending. Meanwhile our government to felicitate the needs of people have come with the new plan recently. But there are somany impediments. I request the government to explain the cases in due course and explain them to the people at the earliest for future care at large.

శ్రీ దాచూరి రామి రెడ్డి : అధ్యక్షా, ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్‌లో వేల కోర్టు కేసులు పెండింగులో ఉన్నాయి. దానికి ప్రధానమైన కారణం, పాలసీగా కోర్టులో తీర్పు వచ్చినప్పుడు , దానిని జనరలైజ్ చేసి అమలు జరిపి వుంటే ఇంత శ్రమ వుండేది కాదు. డిపార్టుమెంటు వారు ప్రతి ఒక్కరినీ కోర్టుకు పోవల సిందిగా చెబుతున్నారు. పాలసీ ఒకరికి వచ్చిన తీర్పే మరొకరికి కూడా వస్తుంది. కాబట్టి డిపార్టుమెంటుకు చెప్పి, పాలసీలో ఏ విషయం వచ్చినా కావాలంటే మీరు రెఫ్యూజ్ చేయండి. కాని చివరకు ఒక్క తీర్పుగా కన్ఫర్మ్

చేస్తే, జనరలైజ్ చేస్తే ప్రభుత్వానికి శ్రమ ఉండదు, డబ్బు మిగులుతుంది. కంటెంప్ట్ కేసులు తగ్గుతాయి. దీనికి మీరు క్లారిఫికేషను ఇవ్వాలండీ.

రెండవది డిఫక్ట్సు విషయంలో సెంట్రల్ గవర్నమెంటు వారు వేరే వేరే మంత్రిత్వ శాఖలు పెట్టడం, ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుకు సంబంధం లేదనడం . మీకు డబ్బు అటూ ఇటూ ఎందుకు చేయకూడదని ఇటీవల ఒక సర్క్యులర్ మన డిపార్టుమెంటుకు వచ్చినట్లు తెలుస్తున్నది.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఇంతకు ముందు రామిరెడ్డి గారు ఇప్పుడు ఫ్రెష్‌గా మాట్లాడారు కాబట్టి గుర్తున్నాయి. అలాంటి లెటర్ సంగతి నాకు తెలియదు. కనుక్కొని చెప్పవలసిందే. రెండవ మాట ఒక జడ్జిమెంటు వస్తే , అది ప్రిన్సిపుల్డ్‌గా అందరికీ వాడితే కేసులు తగ్గుతాయి అన్నారు. ప్రభుత్వానికి లిటిగేషన్సు పెరగాలని గాని, ఖర్చు పెరగాలని గాని ఉండదు. కాని ఒక జడ్జిమెంటు ఇచ్చేప్పుడు .It applies to all these people who come under this category. అంటే ఫర్వాలేదు. కాని ఇండివిడ్యువల్‌గా వున్న వారికి ఇందులో అనుమతిస్తే , దానిని జనరలైజ్ చేయడం కష్టం . ఎనీ వే మీరు చెప్పిన సలహాకు ఆస్కారం ఎక్కడైనా వున్నదేమో ఎడ్యుకేషన్ డిపార్లమెంట్, లా డిపార్టుమెంట్‌ని మరొకసారి చూడమని చెబుతాను.

తర్వాత , అధ్యక్షా, రమణా రెడ్డి ఒక మంచి సలహా ఇచ్చారు. దాని గురించి డీవియేషన్ లేదు. దాని గురించి నేను ఇక్కడ రెండు మాటలలో జవాబు చెప్పడం సాధ్యం కాదు. అది హోం మినిష్టరు గారు, ముఖ్యమంత్రి గారు కూర్చుని మీ సలహాను ఆలోచించి జవాబు చెప్పవలసిన అవసరం వుంది.

సార్ అలాగే అనేక రకాలైన భావాలున్నాయి. ఒక ప్లాన్ అప్రూవ్ చేస్తే డీవియేషన్ ఒక రకంగా ఉంటుంది. అది కార్పొరేషన్స్‌లో ఒక రకంగా, మునిసిపల్ కౌన్సిల్‌లో ఒకరకంగా, పంచాయతీ లలో ఒక రకంగా ఉంటుంది. అలగే అసలు అప్రూవ్డ్ ప్లాన్ కాదు గాని, అసలు అప్రూవ్ కాకుండా కట్టిన వాటిలో, అనాథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్సు, వీటిని డిమాలిష్ చేయాలంటే పెద్ద అప్రూవల్ వస్తుంది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని చాలా స్టడీ చేసి దీనిలో ఒక సిస్టం అప్రూవ్ చేశారు. ఏదీ, అనాథరైస్డ్ కన్‌స్ట్రక్షన్సును రెగ్యులరైజ్ చేయడం కాని, లేకపోతే డీవియేషన్సు వున్న వాటిని పెనాల్టీ వేసి చేయడం గాని ఒక సిస్టం పెట్టారు.

మ. 3.00

ఆ సిస్టము మొదటిసారిగా ఇదివరలో కూడా ఒకసారి వచ్చింది. కాని ఈసారి పెట్టినటువంటి సిస్టం కొంచెం ఇంప్రూవ్డ్‌గానే పెట్టారు. దానిలో ఇండివిడ్యువల్‌గా ఏమైనా ఇంబందులు ఉంటే, those people can approach the concerned authorities.

MR.CHAIRMAN : The question is :

"That the Andhra Pradesh Appropriation Bill, 2008 (as passed by the A.P.. Legislative Assembly) be taken into consideration"

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 AND 3, SCHEDULE, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE**

MR. CHAIRMAN : The question is :

"That Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long title do stand part of the Bill"

( Pause )

The motion was adopted and Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K. ROSAIAH : Sir, I beg to move :

"That the Andhra Pradesh Appropriation Bill, 2008 (as passed by the A.P .Legislative Assembly) be passed"

MR.CHAIRMAN : Motion moved. The question is :

"That the Andhra Pradesh Appropriation Bill, 2008 (as passed by the A.P. Legislative Assembly) be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

SRI K.ROSAIAH :- Sir, I beg to move :

"That the Andhra Pradesh Appropriation (No2) Bill, 2008 ( as passed by A.P.Legislative Assembly) be taken into consideration."

MR.CHAIRMAN : Motion moved. The question is :

"That the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2008 (as passed by A.P.Legislative Assembly ) be taken into consideration."

( Pause )

The motion was adopted and the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2008 ( as passed by the A.P.Legislative Assembly ) was considered.

**Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title**..

MR. CHAIRMAN : The question is :

"That Clauses 2 and 3, Schedule, Clause 1,Enacting Formula and Long Title do stand part of the Bill."

( Pause)

The motion was adopted and clauses 2 and 3, Schedule, Clause 1 Enacting Formula and Long Title were added to the Bill.

MR. K. ROSAIAH : Sir, I beg to move :

" That the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2008 ( as passed by the A.P. Legislative Assembly) be passed."

MR. CHAIRMAN : Motion moved. The question is :

" That the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 2008 ( as passed by the A.P .Legislative Assembly ) be passed.

(Pause)

The motion was adopted and the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2008 ( as passed by the A.P.Legislative Assembly) was passed.

### సభా సమక్షములో ఉంచిన పత్రములు

A copy of the Annual Report of Andhra Pradesh Public Service Commission for the year 2004-2005 together with Memorandum as required under Clause (2) Article 323 of the Constitution of India.

2. A copy of the statement of Fiscal Policy as required under Section 5 of Andhra Pradesh Fiscal Responsibility and Budget Management Act, 2005.

**<u>Statistics for the fourth session .from 12-02-2998 to 29-03-2008.</u>**

| | |
|---|---|
| 1. No. of days for which the Council sat. | 24 |
| 2. No .of hours for which the Council worked. | 99 hrs.19mts |
| 3. No. of Starred Questions answered orally. | 182 |
| 4. No. of answers to Un-starred Questions included in the lists And circulated to the Members (printed list) | 15 |
| 5. No. of Short Notice Questions answered | 17. |
| 6. No. of answers to Starred Questions placed on the Table of the House on 29-03-08 | 158 |
| 7. No. of answers to Un-Starred Questions placed on the Table Of the House on 29-3-08 | 02 |

| | |
|---|---|
| 8. No. of Notices under Rule 311 and statement made by the Ministers.. | 17 |
| 9. No .of Supplementaries. | 587 |
| 10. No. of answers to Short Notice Questions placed on the Table of The House on 29-03-08 | 85 |
| 11. No. of Notices under Rule 70 admitted and Statements made By the Ministers. | 05 |
| 12, No. of speeches made by the Members. | 295 |
| 13. No. of statements made by the Ministers. | 62 |
| 14. No. of Bills passed. | 22. |
| 15. No. of Discussions on Policy Notes. | 04. |

**PARTY POSITION IN THE COUNCIL LAS ON 29-03-08**.

| | |
|---|---|
| 1. Indian National Congress. | 38 |
| 2. Telugu Desam Party. | 13 |
| 3. Communist Party of India (Marxists) | 01 |
| 4. Communist Party of India. | 02. |
| 5. All India Majlis Ittehad-Ul-Muslimeen. | 01 |
| 6. Progressive Democratic Front. | 07 |
| 7. Democratic Peoples Front. | 04. |
| 8. Independents. | 06 |
| 9. Nominated | 12 |
| 10. Vacant. | 06 |
| TOTAL | 90 |

With the consent of the House, I adjourn the House sine die.

( The House then adjourned **sine die** at 3-03 P.M)

********